www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్  సంపుటి : 16  సంచిక : 169  శనివారం, మార్చి 14, 2026, పేజీలు - 12  వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## అసెంబ్లీ ప్రశ్నలకు సమాధానాలు సిద్ధం చేయండి

**- అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు**


2లో

## ఎపి హైకోర్టు జడ్జిగా జస్టిస్ లిసా గిల్ ప్రమాణం

**- ప్రమాణ స్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్**


2లో



## దేశంలో గ్యాస్ కొరత లేదు

**- ప్యానిక్ బుకింగ్స్ అవసరం లేదు: కేంద్రప్రభుత్వం స్పష్టీకరణ**

**న్యూఢిల్లీ,మార్చి 13 :** పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఎల్‌పీజీ కొరత ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఎలాంటి భయాందోళనలు వద్దని, 'ప్యానిక్ బుకింగ్' అవసరం లేదని తెలిపింది. సంక్షోభం లేదని వివరించింది. గృహావసరాల కోసం ఎలాంటి అంతరాయం లేకుండా పైపుల ద్వారా సహజ వాయివు , కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ సరఫరాకు భరోసా ఇచ్చింది. పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ శుక్రవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ, ఆసుపత్రులు, హాస్టల్స్‌కు ఎల్‌పీజీ సరఫరాకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్టు

మిగతా2లో...

# మూసీ అభివృద్ధిని బాధ్యతగా తీసుకున్నాం

- 20 టిఎంసిల గోదావరి జలాలు తరలిస్తాం
- అద్భుత నగరాన్ని కాపాడుకునే బాధ్యత మనది
- ఎవరు సూచనలు ఇచ్చినా తీసుకునేందుకు సిద్ధం
- వరదలు వస్తే ప్రజలు నిరాశ్రయులు అవుతున్నారు
- నదులను ఆక్రమించుకోవడం వల్లనే వరదలు
- మూసీ ప్రాజెక్టును విమర్శిస్తున్న వారు అక్కడ ఉండగలరా?




**హైదరాబాద్,మార్చి 13 :** మూసీ అభివృద్ధి బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విదేశాల్లో పలు నదులను సందర్శించి అధ్యయనం చేశారని, ఇప్పటికీ బృహత్కార్యాచరణ చేపట్టకపోతే భవిష్యత్ తరాలు క్షమించవన్నారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'మూసీ ఇన్వైట్స్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రెండేళ్లుగా నిపుణులు, అధికారులతో క్షుణ్ణంగా ప్రతి అంశం పరిశీలించామని చెప్పారు. నిజాంలు, బ్రిటీషర్లు సికిం ద్రాబాద్ నగరాన్ని నిర్మించారు. ఈసీ, మూసీ వరదల నియంత్రణకు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తి తీరుస్తున్నాయి. ప్రపంచ పరిణామాలు, పర్యావరణ మార్పులను పరిగణనలోకి తీసుకోవాలి. అపార మేధో సంపత్తి

మిగతా2లో...



## నేటినుంచి తెలంగాణ పదో తరగతి పరీక్షలు

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- హాల్ టిక్కెట్ చూపిస్తే ఉచిత బస్సు ప్రయాణం
- సకాలంలో సెంటర్‌కు చేరుకోవాలన్న అధికారులు

**హైదరాబాద్,మార్చి 13** తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ భారీగా ఏర్పాట్లు చేసింది. పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. హాల్ టిక్కెట్ చూపిస్తే దిగాల్సిన చోటు వరకు ఉచితంగా ప్రయాణం కల్పిస్తారు. ఇకపోతే పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అధికారులు సూచించారు. ఐదు నిముషాల ఆలస్యాన్ని పరి గణనలోకి తీసుకుంటారు. రాష్ట్ర వ్యాప్తంగా

మిగతా2లో...

## అసోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు

**శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మోడీ**

**కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం**



**గువాహటి,మార్చి 13 :** అస్సాం అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ఆ రాష్ట్రంలో పర్యటించారు. రూ.4,500 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభిం చడంతో పాటు శంకుస్థాపనలు చేశారు. షెడ్యూల్ ప్రకారం కోకరార్ఝూర్‌లోని బహిరంగ సభలో మోదీ ప్రసంగించాల్సి ఉన్నప్పటికీ వాతావరణ ప్రతికూలత కారణంగా వేదిక

మిగతా2లో...

# మూసీ ప్రక్షాళలను ఎప్పుడూ వ్యతిరేకించలే...

● ఇళ్లను కూలగొట్టడంపైనే మా అభ్యంతరం ● మూసీ నీటితో రైతులకు మేలు జరిగితే స్వాగతిస్తాం ● మూసీకి ముందు సబర్మతిపై అధ్యయనం చేయండి ● పదేపదే బిజెపిని విమర్శించడం అపండి ● తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు



**హైదరాబాద్,మార్చి 13 :** మూసీ ప్రాజెక్ట్‌పై బీజేపీకి వ్యతిరేకత లేదని.. కాని పేదల ఇళ్లు కూల్చుడాన్ని మాత్రం వ్యతిరేకిస్తామని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా రాంచందర్ రావు శుక్రవారం హైదరాబాద్‌లో మాట్లాడారు. మూసీపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ పట్ల బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. మూసీ నది పునరుజ్జీవనానికి కానీ.. మూసీ ప్రాజెక్ట్‌ను కానీ బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకించలేదని తెలిపారు. మూసీ నది హైదరాబాద్ నగరం నుంచి కృష్ణానదిలో కలిసే వరకు పరిశుభ్రంగా ఉండా లని.., అందులో స్వచ్ఛమైన నీరు ప్రవహి ంచాలని.. ఆ నీరు రైతులకు

మిగతా2లో...

## శ్రీశైలం వెళ్లిన గవర్నర్ శుక్లా

**- మన్ననూరులో స్వాగతం పలికిన కలెక్టర్**



**నాగర్ కర్నూల్,మార్చి 13** రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శు క్లాకు నాగర్‌కర్నూల్ జిల్లా యంత్రా ంగం ఘన స్వాగతం పలికింది. గవర్నర్ కుటుంబ సమేతం గా కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మ వార్లను దర్శించు కునేందుకు హైదరాబాద్ నుంచి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్

మిగతా2లో...

# ఇంధన, గ్యాస్ కొరతపై ప్రభుత్వం సమీక్ష

- కేంద్రం మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు
- అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చిన మంత్రి ఉత్తమ్
- మార్కెటింగ్ కంపెనీలతో సమన్వయం కోసం కమిటీలు



**హైదరాబాద్,మార్చి 13 :** దేశవ్యాప్తంగా నెలకొన్న ఇంధన, గ్యాస్ సరఫరా పరిణామాలపై తెలంగాణ ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టింది. అత్యవసర సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరా అనేది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని గుర్తు చేస్తూ.. ప్రస్తుత పరిస్థితులపై మంత్రి ఉత్తమ్ పలు కీలక వివరాలను వెల్లడించారు. మార్కెట్‌లో కొంత మేర గ్యాస్ కొరత ఉందని కేంద్ర ప్రభుత్వమే స్వయంగా ప్రకటించిందని, దానికి అనుగుణంగా రాష్ట్రాలకు కొన్ని మార్గదర్శకాలను జారీ చేసిందని మంత్రి

మిగతా2లో...

# తిరుమల లడ్డూపై పిటిషన్ కొట్టివేత



**న్యూఢిల్లీ, 13**

తిరుమల లడ్డూ వ్యవహారంలో దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు ఈ వ్యవహారంపై కామెంట్లు చేయకుండా నిలువరించాలని మానూరు శ్రీనివాస్ పిటిషన్ వేశారు. ఈ కామెంట్లపై సీబీఐ

మిగతా2లో...

# అసెంబ్లీ ప్రశ్నలకు సమాధానాలు సిద్ధం చేయండి

**హైదరాబాద్,మార్చి 13** ఈనెల 16 వ తేదీ నుండి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్నందున ఇప్పటి వరకు వచ్చిన ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలు వెంటనే సమర్పించాలని అన్ని విభాగాల ఉన్నతాధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ రావు ఆదేశించారు. సెంబ్లీ సమావేశాల ప్రారంభం నేప ధ్యంలో పెండింగులో ఉన్న ప్రశ్నలకు రావాల్సిన సమాధానాలు, సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులతో సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, శాసన మండలి, శాసనసభ సమావేశాల నేపథ్యంలో గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికీ రేపటిలోగా సమాధానాలు పంపించాలని అన్నారు. ప్రధానంగా, నీటిపారుదల, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ పరిపాలన, ఇంధనశాఖ, రెవిన్యూ తదితర శాఖలకు సంబంధించి అధికంగా ప్రశ్నలున్నాయని, వీటన్నింటికీ వెంటనే సమాధానాలు పంపాలని అన్నారు. బ్జడెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం తో ప్రారంభమవుతాయన్నారు. బ్జడెట్ సమావేశాల నిర్వహణపై ఉప ముఖ్యమంత్రి ఆదివారం నాడు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మూసీ అభివృద్ధిని బాధ్యతగా తీసుకున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఉందని చెప్పేవారు ప్రాజెక్టులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏమైనా తప్పులు చేస్తే సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాం అని బిఆర్ఎస్‌ను ఉద్దేశించి అన్నారు. మూసీ, ఈసీ సంగమ స్థానం లంగర్ హౌస్ వద్ద బాపూ ఘాట్‌ను పర్యాటక కేంద్రం చేస్తాం అన్నారు. కృష్ణా, గోదావరి జలాలతో ప్రజల దాహార్తి తీర్చాలని ప్రయత్నించాం. గోదావరి జలాలు 20 టీఎంసీలను మూసీకి తరలించే పనులు చేపట్టామని అన్నారు. మూసీలో నిరంతరం 2.5 టీఎంసీల గోదావరి జలాలు ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నాం. మిగతా 17.5 టీఎంసీల గోదావరి జలాలతో హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చేయత్నం చేస్తున్నాం. ఎంతో ఘనమైన మూసీ చరిత్ర కాలగర్భంలో కలిసిపోతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను కాలగర్భంలో కలిపేద్దామా అని ప్రశ్నించారు. మేం చేపడుతున్న ప్రాజెక్టు ఎవరికీ వ్యతిరేకం కాదు. పాతబస్తీలో మెట్రో, రోడ్ల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అభివృద్ధి పనుల కోసం రూ. వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం అని వివరించారు. హైదరాబాద్ నగరంలోని చెరువులను పునరుద్ధరిస్తున్నాం. అందుకు ప్రజలు మాకు ఘన స్వాగతం పలుకుతున్నారు. మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నవాళ్లు.. మూసీ పక్కన నివసిస్తారా? అలాంటి వాళ్లకు కంటెయినర్ హౌస్‌లు ఇస్తా.. అక్కడ నివసిస్తారా? మూసీకి వరదలొస్తే వేలాదిమంది నిరాశ్రయులవుతున్నారు. నీళ్లు ప్రవహించే ప్రాంతాలను మనం ఆక్రమించుకోవడం వల్లే వరదలొస్తున్నాయి. మూసీ ప్రక్షాళన చేయకపోతే నల్గొండ ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. భవిష్యత్ తరాలకు కోలుకోలేని దెబ్బ తగులుతుంది. వారి బాధల్ని కూడా పరిగణలోకి తీసుకొని ప్రాజెక్టుపై ముందుకు వెళ్తున్నాం. దీనికి అందరి సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. మూసీ ప్రాజెక్టుపై కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రజల్ని ఆందోళనకు గురి చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మరికొందరు అసంపూర్తి సమాచారంతో తప్పుడు ప్రచారం చేశారన్నారు. ప్రజలకు నిజాలు చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఇతర దేశాలు వేగంగా అభివృద్ధి వైపు పయనిస్తున్నాయని తెలిపారు. మనం కూడా అభివృద్ధి వైపు పయనించాలనే మూసీ పునరుజ్జీవం చేస్తున్నట్లు సీఎం రేవంత్ వివరించారు. ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం ఇచ్చారన్నారు. వారికి తాము కాపాలదారులుగా ఉంటామని స్పష్టం చేశారు. సింగపూర్, దుబాయ్, లండన్, సియోల్ నగరాలలో తాను పర్యటించానని చెప్పారు. మనకు ఏం అవసరమో అక్కడ స్టడీ చేసి వచ్చామన్నారు. నదీ పరీవాహక ప్రాంతాల్లోనే ఆర్థిక వ్యవస్థ విరాజిల్లిందన్నారు. గొప్ప నగరం హైదరాబాద్‌ను నిజాం రాజులు మనకు అందించారని తెలిపారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని చెప్పారు. మూసీ అభివృద్ధి బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. తమకు పొలిటికల్ డిఫరెన్స్ ఉండొచ్చు.. కానీ పొలిటికల్ పెరాలసిస్ లేదని కుండబద్దలు కొట్టారు. మూసీ పునరుజ్జీవనాన్ని బీఆర్ఎస్, బీజేపీలు ఎందుకు వ్యతిరేకిస్తున్నాయని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వ్యతిరేకించడం కాదు.. ఎలా చేద్దామో సలహా ఇవ్వండంటూ ఆయా పార్టీల అధినేతలు, అగ్రనేతలకు సీఎం రేవంత్ సూచించారు. మీ సలహాలు స్వీకరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూ అభివృద్ధి జరగొద్దా? అని ఆయా పార్టీల నేతలకు సీఎం రేవంత్ ఈ సందర్భంగా చురకలంటించారు. అపార మేధో సంపత్తి ఉందని చెప్పేవారు ప్రాజెక్టుల్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు. పాలసీలు, వర్కింగ్ స్టైల్ మార్చుకున్నామని చెప్పారు. కొద్దిమంది ముఖ్యమంత్రులే ప్రజలకు గుర్తున్నారని పేర్కొన్నారు. వారు వేసిన పునాదులే అలా గుర్తుంచుకునేలా చేశాయని చెప్పారు. ఎంతసేపు రంగారెడ్డి జిల్లా గురించే ఆలోచిస్తున్నారన్నారు. నల్గొండ జిల్లా గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించారు.

# నేటినుంచి తెలంగాణ పదో తరగతి పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

5,28,239 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నాయి. హాల్ టికెట్లు ఇప్పటికే అన్ని పాఠశాలకు పంపించామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే విద్యార్థులు పరీక్షకు రావాలని కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటుచేశామన్నారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30వరకు ఉంటాయి. పదవ తరగతి పరీక్షల సమయం సమీపిస్తున్న కొద్ది విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. ఒత్తిడిని జయించడానికి విద్యార్థులు ఏకాగ్రతతో ప్రణాళికబద్దంగా చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణులవుతారని నిపుణులు సూచిస్తున్నారు. ఇతర ఆలోచనలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పరీక్షల సమయంలో సెల్‌ఫోన్, టీవీ వైపు మనస్సు మరలకుండా చూసుకోవాలి. ప్రతిరోజూ విద్యార్థి ఏర్పాటు చేసుకున్న టైం టేబుల్ ప్రకారం చదువుకోవాల్సి ఉంటుంది. సందేహాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలి. అందుకోసం తరగతి ఉపాధ్యాయులు లేదా, మంచి స్నేహితులు, సీనియర్ల ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవాలి. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఇంట్లో చక్కటి వాతావరణం కల్పించాలి. విద్యార్థిలో ఆత్మ విశ్వాసం పెంపొందించేందుకు ప్రతిక్షణం కృషి చేయాలి. అవసరమైన ధైర్యం అందివ్వాలి. పిల్లలు ఎక్కువ సమయం చదువుకే కేటాయిస్తారు కనుక వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. సమయానుకూలంగా విద్యార్థికి తగిన పౌష్టికాహారం అందించే ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. సమయానికి తగినంత నిద్రపోయేలా కూడా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేశాం. ఇప్పటికే రెండు ప్రీఫైనల్ పరీక్షలను నిర్వహించి విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పించాం. గణితం, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్ట్‌లలో మంచి మార్కులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. మార్చి 14 వ తేదీ నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలను నిర్వహిస్తున్నాం అని అధికారులు వివరించారు.

# మూసీ ప్రక్షాళలను ఎప్పుడూ వ్యతిరేకించలే...

(మొదటి పేజీ తరువాయి)

సాగునీటి కోసం ఉపయోగపడాలని తమ పార్టీ కోరుకుంటోందని తెలిపారు. అయితే ఈ అంశంపై కాంగ్రెస్ నేతలు పదేపదే తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి కానీ, మంత్రి పొన్నం ప్రభాకర్ కానీ.. బీజేపీపై రకరకాల వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కానీ మూసీ విషయంలో బీజేపీ వైఖరి మొదటి నుంచీ ఒకటేనని గుర్తు చేశారు. మూసీ నది తప్పకుండా పునరుజ్జీవనం కావాలని తమ పార్టీ ఇప్పటికీ చెబుతుందన్నారు. కానీ 'గాంధీ సరోవర్' పేరుతో అక్కడ నివసిస్తున్న పేద, మధ్య తరగతి కుటుంబాల ఇళ్లను కూల్చడం అంగీకారయోగ్యం కాదన్నారన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ వంటి ప్రాంతాల్లో చట్టబద్ధంగా నిర్మించిన ఇళ్లను కూల్చాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆ ఇళ్లను కూల్చకుండానే మూసీని శుద్ధి చేయవచ్చునన్నారు. సబర్మతి నదిని ఉదాహరణగా తీసుకునే వారు. ముందుగా అసలు అక్కడ ప్రాజెక్టు ఎలా ఏర్పాటు చేశారో తెలుసుకోవాలంటూ కీలక సూచన చేశారు. ఒకప్పుడు సబర్మతి సైతం మూసీలా కాలుష్యంతో, దుర్వాసనతో ఉండేదని గుర్తుచేశారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. నర్మదా నది నుంచి నీటిని సబర్మతికి మళ్లించి, నదుల అనుసంధానం చేయడం ద్వారా ఆ నదిని శుభ్రపరిచారని చెప్పారు. అక్కడ నివసిస్తున్న పేద కుటుంబాలను ముందుగా పునరావాసం కల్పించి.. ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టు చేపట్టారని గుర్తు చేశారు. సుమారు 4 వేల కుటుంబాలకు ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రజల జీవితం దెబ్బతినకుండా జరిగేదే నిజమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలను నిరాశ్రయులను చేయడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అభివృద్ధి పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లు కూల్చడం అన్యాయమన్నారు. గాంధీ సరోవర్ కోసం భూమి అవసరమైతే ప్రాజెక్టును రియలైన్ చేసుకోవచ్చని సూచించారు. ఒక్క ఇల్లు కూడా దెబ్బతినకుండా ప్రణాళిక రూపొందించాలన్నారు. గాంధీ విగ్రహం నిర్మించాలనుకుంటే వెయ్యి అడుగులైనా, రెండువేల అడుగులైనా ఆకాశాన్ని తాకేలా నిర్మించొచ్చని, దానికి బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. కానీ పేదల ఇళ్లు కూల్చి వారి జీవనాధారాన్ని దెబ్బతీస్తే మాత్రం బీజేపీ తప్పకుండా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. ముందుగా మూసీని శుద్ధిచేసి, ఆ తర్వాత అభివృద్ధి పనులు చేపట్టాలని, దానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. దేశంలో గ్యాస్, ఆయిల్, డీజిల్, పెట్రోల్ దొరకవని ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం పూర్తిగా బాధ్యతారాహిత్యమని అన్నారు. రాహుల్ గాంధీ వంటి కాంగ్రెస్ నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ప్రపంచంలో యుద్ధాలు, ఉద్రిక్తతలు ఉన్నప్పుడు వాటి ప్రభావం ప్రపంచవ్యాప్తంగా, భారతదేశంపైనా కనిపించవచ్చని, కానీ అదే పేరుతో దేశంలో కొరత వస్తుందని భయాందోళనలు సృష్టించడం సరికాదన్నారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్, ప్రధాని నరేంద్ర మోదీ.. సంబంధిత దేశాల నాయకులతో మాట్లాడి, భారతదేశానికి రావాల్సిన చమురు, గ్యాస్ సరఫరా హోర్ముజ్ జలసంధి ద్వారా అంతరాయం లేకుండా దేశానికి చేరేలా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. భారతదేశం ఒకే ప్రాంతంపై ఆధారపడదని, దాదాపు 40 శాతం ముడి చమురు ఇతర దేశాల నుంచీ వస్తోందని చెప్పారు. అందువల్ల దేశంలో గ్యాస్ సిలిండర్లు, పెట్రోల్, డీజిల్ కొరత ఉండదన్నారు. యుద్ధ పరిస్థితుల వల్ల రవాణాలో స్వల్ప ఆలస్యాలు ఉండొచ్చని.. కానీ ఇంధన కొరత మాత్రం ఉండదని స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎలాంటి పరిస్థితులు వచ్చినా భారత ప్రజలు వాటిని ఎదుర్కొనే శక్తి కలిగిన వారని చెప్పారు. అలాంటి సమయంలో నాయకులు.. ప్రజల్లో ధైర్యం నింపాల్సిందే తప్ప, భయాందోళనలు కలిగించడం పెద్ద తప్పు అని పేర్కొన్నారు. దేశంలో గృహ వినియోగ ఎల్‌పీజీ, గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరత ఉండదని ప్రధాని ఇప్పటికే స్పష్టం చేశారని గుర్తు చేశారు. సాధారణ ప్రజలకు ఇంధన సరఫరా నిరంతరం కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వం సైతం హామీ ఇచ్చిందన్నారు. అందువల్ల వాస్తవాలు తెలుసుకోకుండా ప్రజల్లో భయాందోళనలు కలిగించే వ్యాఖ్యలు చేయడం సరికాదని బీజేపీ రాంచందర్ రావు తెలిపారు.

# ఎపి హైకోర్టు జడ్జిగా జస్టిస్ లిసా గిల్ ప్రమాణం

**అమరావతి,మార్చి 13 :**ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లిసా గిల్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టు ఆవరణలో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆమెతో ప్రమాణం చేయించారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు పంజాబ్, హరియాణ రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు నుంచి జస్టిస్ లిసా గిల్ ఏపీ హైకోర్టుకు బదిలీపై వచ్చారు. కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వుల మేరకు ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఏపీ హైకోర్టులో జస్టిస్ లిసా గిల్ సీనియారిటీలో రెండో స్థానంలో కొనసాగుతారు. హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ఏప్రిల్ 24న పదవీ విరమణ చేయనున్నారు. ఆ వెంటనే జస్టిస్ లిసా గిల్ సీజేగా నియమితులు కానున్నారు. ఏపీ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయ మూర్తిగా ఆమె చరిత్ర పుటలకెక్కనున్నారు. హైకోర్టు న్యాయమూర్తులు, రిజిస్ట్రార్ జనరల్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు సీనియర్ న్యాయవాదులు తదితరులు హాజరయ్యారు. ఏపీ హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తుల నియామకానికి ఆమోదం ఉండగా.. ప్రస్తుతం 33 మంది ఉన్నారు. జస్టిస్ లిసా గిల్ రాకతో ఈ సంఖ్య 34కు పెరిగింది. ప్రస్తుత సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఈ ఏడాది ఏప్రిల్ 24న పదవీ విరమణ చేయనున్నారు. ఆ తర్వాత ఆమె సీజేగా నియమితులు కానున్నారు. ఏపీ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా రికార్డ్ సృష్టించనున్నారు.

# దేశంలో గ్యాస్ కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. మార్చి 2026తో పోల్చుకుంటే దేశంలో ఎల్‌పీజీ ఉత్పత్తి 40 శాతం పెరిగిందని, అదనంగా రాష్ట్రాలకు 48,000 కిలోలీటర్ల (సుమారు 48 మిలియన్ లీటర్లు) కిరోసిన్ పంపిణీ చేశామని తెలిపారు. హోటళ్లు, రెస్టారెంట్లకు బొగ్గు సరఫరా చేయాలని కోల్ ఇండియాను ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు. మధ్యప్రాచ్యంలో యుద్ధానికి ముందు యావరేజ్‌గా 55.7 లక్షల బుకింగ్‌లు ఉంటే మార్చి 12 నాటికి అది 75.7 లక్షలకు పెరిగిందని, భయాల కారణంగానే బుకింగ్‌లు అనూహ్యంగా పెరిగాయని సుజాతా శర్మ తెలిపారు. ఎల్పీజీపై ఒత్తిడి తగ్గేందుకు పీఎన్‌జీ కనెక్షన్లకు మళ్లాలని ప్రజలను కోరారు. క్రూడాయిల్‌కు సంబంధించి 258 మిలియన్ మెట్రిక్ టన్నుల కెపాసిటీ మనకు ఉందని, పెట్రోల్, డీజిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని కలిగి ఉన్నామని వివరించారు. ప్రధానమైన అర్బన్ సిటీలు, కేంద్రాల్లో కమర్షియల్ వినియోగదారుల ఆందోళన, సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని చెప్పారు. కమర్షియల్ వినియోగదారులు స్థానిక సీజీడీ (సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్) నెట్‌వర్క్ ప్రొవైడర్‌ను కానీ, సంబంధిత డీలర్‌ను కానీ సంప్రదించి పీఎన్‌జీ కనెక్షన్ పొందవచ్చని సూచించారు. దేశంలోని అన్ని పెట్రోల్ పంపుల్లో తగినన్ని పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని, బంక్‌లు ఖాళీ అయినట్టు 25,000 డిస్ట్రిబ్యూటర్లలో ఏ ఒక్కరి నుంచీ తమకు సమాచారం లేదని సుజాతా శర్మ తెలిపారు. వదంతులను విశ్వసించవద్దని, ప్యానిక్ బైయింగ్‌కు దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అసోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

వద్దకు చేరుకోలేకపోయారు. దీంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. అస్సాం అభివృద్ధికి రూ.4,500 కోట్లతో పలు పనులు ప్రారంభించామని, ఇందులో రూ.1,100 కోట్లు బోడోలాండ్ ప్రాంతంలోని రోడ్ల కోసం ఖర్చు చేయనున్నామని చెప్పారు. అస్సాం మేళా ఇనీషియేటివ్ మూడో దశలో అస్సాంలో రోడ్ల అనుసంధానం మరింత పటిష్టమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, గౌహతి-న్యూ జల్‌పాయ్‌గురి ఎక్స్‌ప్రెస్‌లను మోదీ జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ బోడోలాండ్‌ను తప్పుడు హామీలతో దశాబ్దాలుగా వంచించిందని, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే బోడోలాండ్ ప్రాంత ప్రజల కలలు సాకారమయ్యాయని అన్నారు. అటు కేంద్రంలో, ఇటు అస్సాంలో కాంగ్రెస్‌కు ప్రజలు ఉద్వాసన చెప్పి బీజేపీ-ఎన్డీయేకు అవకాశం ఇవ్వడంతో చిత్తశుద్ధితో తాము అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. కాంగ్రెస్ వివిధ గ్రూపుల మధ్య అసంతృప్తిని పెంచితే, శాంతి కోసం బీజేపీ పాటుపడిందని, బోడో పీస్ ఒప్పందంపై సంతకం చేసి అన్ని ప్రధాన సంస్థలు, గ్రూపులను ఏకతాటిపైకి తెచ్చిందని చెప్పారు. అస్సాంలో చొరబాటుదారులను కాంగ్రెస్ ప్రోత్సహించిందని, గిరిజనుల భూములను అక్రమంగా చొరబాటుదారులకు కట్టబెట్టిందని మోదీ విమర్శించారు. అయితే గిరిజనుల భూములు వారికే తిరిగి ఇప్పించేందుకు ముఖ్యమంత్రి శర్మ అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు. దీనికి ముందు, అస్సాంలో రెండ్రోజుల పర్యటన కోసం గౌహతి వచ్చిన మోదీకి రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, ముఖ్యమంత్రి హిమంత బిశ్వా శర్మ, పలువురు రాష్ట్ర మంత్రులు, సీనియర్ అధికారులు సాదర స్వాగతం పలికారు.

# శ్రీశైలం వెళ్లిన గవర్నర్ శుక్లా

(మొదటి పేజీ తరువాయి)

గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్‌కు శుక్రవారం సాయంత్రం చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాసేపు విరామం అనంతరం శ్రీశైలం దర్శనానికి బయలు దేరి వెళ్లారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డూపై పిటిషన్ కొట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి దర్యాప్తు జరపలేదని పేర్కొన్నారు. అయితే.. దర్యాప్తు పెండింగ్‌లో ఉన్నప్పుడు జోక్యం చేసుకోలేమని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేస్తూ పిటిషన్ కొట్టివేసింది. అన్ని అంశాలు పరిశీలించాకే సీబీఐతో సిట్ వేయించామని పేర్కొంది. ఏదైనా ఉంటే సీబీఐ ముందే చెప్పుకోవాలని సూచించింది.

# ఇంధన, గ్యాస్ కొరతపై ప్రభుత్వం సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్యాస్ ప్రొడక్షన్‌ను పెంచామని కేంద్రం తెలిపిందని, ఈ నేపథ్యంలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో సమన్వయం కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్రానికి 1740 కిలో లీటర్ల కిరోసిన్ సరఫరా చేస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో సివిల్ సప్లై కమిషనర్, పోలీస్ అధికారులు, ఇతర ఉన్నతాధికారులతో రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. ప్రతి జిల్లాలో కలెక్టర్, ఎస్పీ, వైద్య అధికారులు ఒఖఉ కంపెనీ ప్రతినిధులతో కూడిన కమిటీలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తాయి. కమాండ్ కంట్రోల్ రూమ్: హైదరాబాద్‌లోని సివిల్ సప్లై కార్యాలయంలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి, సరఫరాలో అంతరాయాలను నివారిస్తున్నారు. తమను కూడా అత్యవసర సేవల కింద గుర్తించి సిలిండర్లు సరఫరా చేయాలని హోటల్, రెస్టారెంట్ యజమానులు చేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అత్యవసర సేవలకు గ్యాస్ కొరత లేకుండా చూసే పూర్తి బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని ఉత్తమ్ చెప్పారు.

# కోటగుళ్లలో గణపురం ఎస్ఐ అశోక్ పూజలు





**గణపురం ప్రతినిధి మార్చి 13(పీపుల్స్ న్యూస్):**గణపురం: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఇటీవల గణపురం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన బొరగల అశోక్ శుక్రవారం పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారిని కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు

# కట్టుకున్న భర్తే కాలయముడయ్యాడు

**-గొడ్డలితో దాడి చేసి భార్యను హతమార్చిన భర్త**








కట్టుకున్న భర్తే కాలయముడై..గొడ్డలితో దాడి చేసి భార్యను హతమార్చిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలంలోని పెద్దాపురం గ్రామంలో చోటు చేసుకుంది. ములుగు జిల్లా వెంకటాపురం ఎస్ఐ చల్లా రాజు తెలిపిన వివరాల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన గోదారి రాజసమయ్యకు భూపాలపల్లి మండలంలోని ఆముదాలపల్లి గ్రామానికి చెందిన సంధ్యను ఇచ్చి13 సంవత్సరాల క్రితం వివాహం చేయడం జరిగిందన్నారు. వీరి దాంపత్య జీవితంలో వీరికి ఇద్దరు సంతానం సాత్విక (12), సాయి చరణ్ (10) కలరు. గోదారి రాజసమ్మయ్యకు అతని భార్య సంధ్యపై అనుమానం కలిగి చాలాసార్లు ఇరువురి మధ్య గొడవలు జరిగేవని, దీంతో సంధ్య తన తల్లిగారింటికి ఆముదాలపల్లికి వెళ్లడంతో బుధవారం రోజున పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీని నిర్వహించుకొని, కలిసిమెలిసి ఉంటామనే ఒక ఒప్పందంతో తన భార్య సంధ్యను రాజ సమ్మయ్య ఇంటికి తీసుకుపోవడం జరిగిందన్నారు. ఇంటికి తీసుకుపోయిన తర్వాత కూడా రాజసమ్మయ్య తన భార్యపై అనుమానంతో ఉండడం వలన తిరిగి ఇద్దరి మధ్యన గొడవ జరిగిందని, ఈ గొడవలో భాగంగా రాజ్యసమ్మయ్య గొడ్డలితో తన భార్యపై దాడి చేయగా..ఆమె తలపై బలమైన గాయాలు తగలడం వల్ల ఆమె అక్కడికక్కడే మృతి చెందిందన్నారు. మృతురాలి అన్న అయినటువంటి సుధాకర్ ఇచ్చినటువంటి ఫిర్యాదు మేరకు ములుగు డీఎస్పీ కిషోర్ కుమార్, ములుగు సీఐ దారం సురేష్, వెంకటాపురం ఎస్ఐ చల్లా రాజులు సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చల్లా రాజు వెల్లడించారు.

# భరత్ నగర్‌లో సిరిధాన్యాల చద్దన్నం షాప్ ప్రారంభం


**-- ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని ప్రజలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపు**




**బాలానగర్ : మార్చి 13 ( పీపుల్స్ న్యూస్)** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కూకట్‌పల్లి నియోజకవర్గంలోని భరత్ నగర్‌లో సిరిధాన్యాలతో తయారు చేసే చద్దన్నం షాప్‌ను శుక్రవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తల సమక్షంలో షాప్‌ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ సిరిధాన్యాలు (మిల్లెట్స్) మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న డయాబెటిస్, బీపీ వంటి జీవన శైలి వ్యాధులను నివారించడానికి సిరిధాన్యాలు ఉపయోగకరమని చెప్పారు. ప్రజలు రోజువారీ ఆహారంలో మిల్లెట్స్‌ను చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చుని సూచించారు. సమాజంలో ఆరోగ్యకరమైన ఆహారం పట్ల అవగాహన పెంపొందించడం చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, బాబురావు, పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్, హరినాథ్ మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# బీసీ నేతలపై కొనసాగుతున్న అగ్రవర్ణాల దాడులు

**-అధికార కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడిపైనే దాడి**
**-చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఆకుతోట కుమారస్వామి**
**-భూపాలపల్లి నియోజకవర్గంలో వెలమ దొరల అరాచకాలు**





**చిట్యాల ప్రతినిధి మార్చి 13 (పీపుల్స్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు..కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని తన భుజస్కందాలపై ఎత్తుకొని పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి, ముఖ్యంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గెలుపులో మొగుళ్ళపల్లి మండలంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఆకుతోట కుమారస్వామిపై ఆధిపత్య అగ్రవర్ణ కులానికి చెందిన వెలమ దొర చిట్యాల మండలం చింతకుంట రామయ్యపల్లి గ్రామానికి చెందిన ముకిరాల మధువంశీకృష్ణ దాడి చేయడాన్ని బీసీ సమాజమంతా తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామిపై దాడి చేసిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చలోకి వచ్చింది. ఆకుతోట కుమారస్వామిపై దాడి చేసిన ఆధిపత్య అగ్రకులస్తుడు, వెలమ దొర అయినటువంటి ముకిరాల మధు వంశీకృష్ణపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని, కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసి, తనకు న్యాయం చేయాలని కోరుతూ..భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు తన ఫోన్ ద్వారా విన్నవించగా..చిట్యాల సీఐ వద్ద ఫిర్యాదు చేయమని చెప్పడంతో..ఆకుతోట కుమారస్వామి సీఐ వద్ద ఫిర్యాదు చేసినట్లు విలేకరులకు తెలిపాడు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో తన ఆవేదనను వెలిబుచ్చారు. గత రెండు సంవత్సరాల క్రితం ఆకుతోట కుమారస్వామి మరియు మధు వంశీకృష్ణ చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన పెద్ద చెరువు కట్ట నిర్మాణం నిమిత్తం కాంట్రాక్టు పని చేశామని, అట్టి కట్ట మరమ్మత్తు బిల్లులు డ్రా కావడం జరిగిందన్నారు. కాగా కట్ట మరమత్తు కోసం ఎవరు ఎంత డబ్బు పెట్టారో లెక్కలు చూసుకొని..బిల్లులోని డబ్బులను పంచుకోవాల్సి ఉండగా..మధువంశీ తనకు పలుమార్లు ఫోన్ చేసి చిట్యాల మండల కేంద్రం సమీపంలో గల తన సొంత బ్రీక్స్ షాప్ వద్దకు రావాలని కోరగా..నేను నాతో పాటు నా స్నేహితుడితో కలిసి నేను మధు వంశీకృష్ణ బ్రీక్స్ షాప్ లో గల తన రూమ్ కి వెళ్ళానని, వెంటనే మధు వంశీకృష్ణ నానా బూతులు తిడుతూ..నాపై కర్రలతో దాడి చేయడంతో పాటు..నేను కట్ట మరమ్మత్తు కోసం పెట్టిన లెక్కల డైరీని గుంజుకొని, నీకు దమ్మున్న చోట చెప్పుకో..నన్ను ఎవ్వరు ఏమి చేయలేరురా అంటూ నానా బూతులు తిట్టినట్లు చిట్యాల సీఐ దగ్గు మల్లేష్ యాదవ్ కు ఇచ్చిన ఫిర్యాదులో ఆకుతోట కుమారస్వామి విన్నవించుకున్నట్లు తెలిపారు. ఒకపక్క బీసీ డిక్లరేషన్ ప్రకటించి..బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా, విద్యా, ఉద్యోగ, వాణిజ్య రంగాల్లో రాణించేందుకు కృషి చేస్తుంటే..అందులోని కొంతమంది అగ్రవర్ణ ఆధిపత్య కులానికి చెందిన వెలమ దొర ఏకంగా మండల అధ్యక్షుడి పైనే దాడి చేయడంతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఏ విధంగా స్పందిస్తారోనని బీసీ సమాజమంతా ఎదురుచూస్తుంది. దాడి చేసిన మధువంశీ కృష్ణ పై చట్టపరమైన చర్యలు తీసుకొని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని బీసీలు డిమాండ్ చేస్తున్నారు.

# తల్లికి వందనం..


**-తల్లి కష్టపడి చదివించింది..తండ్రి మరో పెళ్లి చేసుకొని వదిలేశాడు**
**-అంగన్వాడీ సూపర్వైజర్ కోడెపాక రజిత**



**రేగొండ ప్రతినిధి మార్చి 13(పీపుల్స్ న్యూస్):**తన చిన్నతనంలోనే తన తండ్రి తల్లిని వదిలేసి రెండవ పెళ్లి చేసుకున్నాడు. తల్లి అమ్మమ్మ ఇంటికి తీసుకెళ్లి నలుగురు చిన్న పిల్లలను కష్టపడి ఉన్నతమైన చదువులను చదివించి ప్రయోజకులను చేసిన తీరు వర్ణనాతీతం. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన కోడెపాక సాంబయ్య తన భార్య సమ్మక్కతో పాటు తన నలుగురు సంతానం ఇద్దరు ఆడ, ఇద్దరు మగ చిన్న పిల్లలను వదిలేసి మరో పెళ్లి చేసుకోవడంతో కోడెపాక సమ్మక్క భర్తతో ఎలాంటి గొడవలు పడకుండా..తన పిల్లల భవిష్యత్ పై దృష్టి సారించింది. తన నలుగురు చిన్నపిల్లలను తన తల్లి గారి గ్రామానికి తీసుకెళ్లి కూలీ పనులు చేసుకుంటూ తన సంతానాన్ని పెంచసాగింది.తన పిల్లలకు ఎలాంటి లోటు పాటు లు రాకుండా ఉండాలంటే..వారిని ఉన్నతమైన చదువులను చదివించాలనే దృఢమైన సంకల్పానికి వచ్చింది. అప్పటి నుండి ఎవరి మీద ఆధార పడకుండా కష్టపడి చదివించిన తల్లి తన లైఫ్ లో రియల్ హీరోనని మొగుళ్ళపల్లి అంగన్వాడీ సూపర్వైజర్ కోడెపాక రజిత అన్నారు. నాన్న కోడెపాక సాంబయ్య తన అతి చిన్న వయసులోనే అమ్మను వదిలేసి రెండవ పెళ్లి చేసుకున్న సంఘటన తనను తీవ్ర మనోవేదనకు గురి చేసిందన్నారు. అయినప్పటికీ తన తల్లి నలుగురు చిన్నపిల్లలమైన ఇద్దరు తమ్ముళ్లను, చెల్లిని నన్ను అమ్మమ్మ ఇంటికి తీసుకెళ్లి..కూలీ పనులు చేసుకుంటూ కష్టపడి చదివించిందన్నారు. తన చిన్న వయసులోనే తల్లి కష్టపడుతున్న తీరును గ్రహించిన కోడెపాక రజిత తల్లి కోరుకున్న విధంగా..తన ఆశయ సాధన కోసం ఉన్నత చదువులను చదివి పేరు ప్రఖ్యాతులు గడిచింది. మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించింది. కోడెపాక రజిత విద్యాభ్యాసం 1 నుంచి 3వ తరగతి వరకు పోచంపల్లి ప్రైమరీ పాఠశాలలో, 4 నుంచి 5వ తరగతి వరకు ఎంపీపీఎస్ రేగొండలో, 6 నుంచి 10వ తరగతి వరకు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల రేగొండలో, ఇంటర్ సాహితీ జూనియర్ కళాశాల పరకాలలో విద్యనభ్యసించి సీఈసీ గ్రూపు లో 865 మార్కులతో కాలేజీ సెకండ్ టాపర్ గా నిలిచింది. బ్యాచ్ లర్ డిగ్రీ గాయత్రీ డిగ్రీ కళాశాలలో బీకాం కంప్యూటర్స్ పూర్తి చేసింది. మాస్టర్ ఆఫ్ కామర్స్, మాస్టర్ ఆఫ్ వర్క్స్ కాకతీయ యూనివర్సిటీలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విద్యనభ్యసించి..డిగ్రీ మరియు పీజీ పూర్తి చేసింది. 2008 నుంచి కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పార్ట్ టైం జాబ్ చేసు కుంటూ..2015 నుంచి 2019 వరకు గ్రూప్-2 పరీక్షలకు ప్రిపేర్ అయింది.2017లో ఓదెల గ్రామస్తుడైన బండారు కుమారస్వామితో ఆమె వివాహం జరిగింది. 2018లో రాత పరీక్షలో మెరిట్ సాధించి..ఇంటర్వ్యూలో ఒక మార్కుతో జాబ్ కోల్పోయింది.2019 ఫిబ్రవరి 22న టీఎస్పీఎస్సీ ద్వారా నిర్వహించిన ఐసీడీఎస్ లో సూపర్వైజర్ గ్రేడ్ వన్ డైరెక్టర్ రిక్రూట్మెంట్ ద్వారా జాబ్ సాధించింది. ఈ జాబ్ తో పాటు పంచాయతీ సెక్రెటరీగా భూపాలపల్లి జిల్లాలో టాప్-2 లో సెలెక్ట్ అయింది. ఐసిడిఎస్ లో సూపర్వైజర్ గా 2019లో ఉద్యోగంలో చేరి 2022 వరకు అసిఫాబాద్ జిల్లా జైనూర్ ప్రాజెక్టులో వర్క్ చేస్తుండగా..తన తల్లి పక్షవాతంతో మంచానికే పరిమితమైనందు వలన 2022 నుండి ప్రస్తుతం భూపాలపల్లి ప్రాజెక్ట్ అయిన మొగుళ్లపల్లి మండలంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ గా వర్క్ చేస్తుంది. ప్రస్తుతం చిన్నతనంలోనే వదిలీ పెట్టిన నాన్న..కష్టపడి చదివించిన అమ్మ..తన తోబుట్టువు చెల్లి చనిపోగా..ప్రస్తుతం పెద్ద తమ్ముడు హైద్రాబాదులో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. చిన్న తమ్ముడు డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. తన కుటుంబ పరిస్థితులను అర్థం చేసుకున్న భర్త తనకు అన్ని విధాల సహాయ, సహకారాలు అందిస్తూ..తాను జేఏపీఏఎల్ అనే ఎన్జీవో సంస్థలో పనిచేస్తున్నాడు. అమ్మ త్యాగాల ముందు సాటిరారు మరెవ్వరూ.. తల్లికి వందనం అంటూ కోడెపాక రజిత తన అమ్మ చిన్నప్పటి నుండి పడిన కష్టాలను వెల్లడించింది.

# రాజు కాలనీ కమ్యూనిటీ హాల్‌పై నిర్ణయానికి వ్యతిరేకంగా ఎమ్మెల్యే వినతిపత్రం

**-- పేదల కోసం నిర్మించిన హాల్‌ను ఈఎస్ఐ డిస్పెన్సరీకి కేటాయించవద్దని డిమాండ్**
**-- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**



**బాలానగర్ :మార్చి 13 ( పీపుల్స్ న్యూస్)** :సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ మండల పరిధిలో ఉన్న రాజు కాలనీ కమ్యూనిటీ హాల్‌ను ఈఎస్ఐ డిస్పెన్సరీకి కేటాయిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పందించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆయన బాలానగర్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి. శ్రీజనను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా రాజు కాలనీ పరిసర ప్రాంతాల పేద ప్రజలకు ఎంతో ఉపయోగప డుతున్న కమ్యూనిటీ హాల్‌ను ఈఎస్ఐ డిస్పెన్సరీకి కేటాయించే నిర్ణయం సరైనది కాదని తెలిపారు. స్థానిక ప్రజలు పెళ్లిళ్లకు శుభకార్యాలకు, స్థానిక బస్తీ సమస్యలు, ఇతరత్రా అవసరాల కోసం నిర్మించిన సామాజిక భవనాన్ని ఇతర ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మించబడినవే. ప్రజలకు ఉపయోగపడే విధంగా వివిధ సామాజిక, సాంస్కృతిక, మరియు ఇతర కార్యక్రమాలను నిర్వహించేందుకు ఇవి వినియోగించ బడాలని, డిస్పెన్సరీ అప్పగించడం వల్ల పేదల సంక్షేమానికి తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని పేర్కొన్నారు. అనంతరం మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే కృష్ణారావు ఆధ్వర్యంలో ప్రజల అవసరాల కోసం నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఎట్టి పరిస్థితుల్లో నూ ఇతర శాఖలకు ఇవ్వడం సహించబోమని ఆయన స్పష్టం చేశారు. రాజు కాలనీ ప్రజలకు ఉపయోగపడుతున్న ఈ కమ్యూనిటీ హాల్‌ను యథావిధిగా కొనసాగించాలని అధికారుల ను కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు

# బాలానగర్‌లో ఘనంగా మహిళా అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు

**-- ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలకు సత్కారం -- ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**



**బాలానగర్ : మార్చి 13 ( పీపుల్స్ న్యూస్)** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకుని బాలానగర్ డివిజన్ పరిధిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహిళల పట్ల సమాజంలో గౌరవం, సమాన హక్కులు కల్పించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. మహిళల అభివృద్ధి మరియు సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మహిళలను శాలువాలతో ఘనంగా సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ముత్యం ప్రభాకర్, పడకండి శ్రీనివాస్, కందుల రమేష్, ఎర్రం చంద్రశేఖర్ పాల్గొన్నారు. అలాగే బాలానగర్ ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు రెడికంటి రణమ్మ, ప్రధాన కార్యదర్శి దారం విజయలక్ష్మి, కోశాధికారి కటకం మాధవి తో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చందానగర్ లో ఘనంగా ఇఫ్తార్ విందు







**శేర్లింగంపల్లి, మార్చి 13 (పీపుల్స్ న్యూస్) :** చందానగర్ డివిజన్ భావనిపురం వీకర్ సెక్షన్ బస్తి లో ఉన్న మజీద్ ఏ గౌసియా మజీద్ , వేముకుంట బస్తీలో లో ఉన్న మోహమ్మదీయా మజీద్ లో బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్,మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ సోదరులకు , సోదరీమణులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొయినుద్దీన్,అల్తాఫ్,అఖిల్,శభనా,బాబా, ప్రకాష్, గౌస్,ప్రమోద్, ,అంజి,శేఖర్, మల్లేష్ యాదవ్,ఉపేందర్,బాల కృష్ణ యాదవ్,అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్‌లో ట్రాఫిక్ పోలీసుల వినూత్న కార్యక్రమం

**డ్రైవ్‌యూ డ్రైవర్లకు ఉచిత హెల్మెట్లు -- వై-జంక్షన్ వద్ద రోడ్డు భద్రతపై అవగాహన**
**-- బాలానగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు**




**బాలానగర్ : మార్చి 13 ( పీపుల్స్ న్యూస్)** :సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వినూత్న కార్యక్రమాలు నిర్వహించారు. ప్రమాదాలను తగ్గించడం, ట్రాఫిక్ నియమాలను పాటించేలా ప్రజలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లుగా ఎలాంటి ప్రమాదాల్లో పాల్గొనని డ్రైవ్‌యూ యాప్ డ్రైవర్లను గుర్తించి వారికి ఉచిత హెల్మెట్లు పంపిణీ చేశారు. బాధ్యతాయుతంగా వాహనాలు నడిపిన డ్రైవర్లను అభినందిస్తూ ట్రాఫిక్ పోలీసులు వారికి సత్కారం కూడా నిర్వహించారు. అదేవిధంగా బాలానగర్ వై-జంక్షన్ వద్ద ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం చేపట్టారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ రోడ్డు భద్రతా నియమాలు, హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత, ట్రాఫిక్ సంకేతాలను పాటించాల్సిన అవసరం వంటి అంశాలపై వాహనదారులు మరియు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించి, హెల్మెట్ ధరించడం ద్వారా తన ప్రాణాలను రక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, వాహనదారులు, ట్రాఫిక్ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.

# మహిళ సర్పంచ్ ఆత్మహత్యాయత్నం

**ఉప సర్పంచ్ వేధింపులు తాళలేక ఆవేదన**



**ములుగు ప్రతినిధి మార్చి 13 (పీపుల్స్ న్యూస్)**ములుగు జిల్లాలోని జాకారం గ్రామపంచాయతీలో ఉప సర్పంచ్‌తో నెలకొన్న విభేదాలు తీవ్ర రూపం దాల్చి, మహిళా సర్పంచ్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించడంతో గ్రామంలో ఆందోళన నెలకొంది.

ఉప సర్పంచ్ వేధింపులే కారణమా....?

గ్రామంలో ఉప సర్పంచ్‌గా ఉన్న తనకు గ్రామపంచాయతీలో ప్రత్యేక గుర్తింపు కల్పించాలని, తన కోసం ప్రత్యేకంగా గది ఏర్పాటు చేసి చాంబర్ ఏర్పాటు చేయాలని సర్పంచ్‌పై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో తాను సొంతంగా కొనుగోలు చేసిన కుర్చీలు, టేబుళ్లు పెట్టుకునేందుకు ప్రత్యేక గది ఇవ్వాలని పలుమార్లు డిమాండ్ చేసినట్లు వార్డు నెంబర్లు చెబుతున్నారు. ఈ విషయంపై సర్పంచ్‌తో తరచూ వాగ్వాదాలు జరుగుతుండగా, గ్రామ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులపై సంతకాలు చేయడం విషయంలో కూడా ఉప సర్పంచ్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది.

మహిళా సర్పంచ్‌పై ఒత్తిడి.....

గ్రామ అవసరాల కోసం చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులపై సంతకాలు చేయడాన్ని ప్రశ్నిస్తూ, ప్రతి చిన్న విషయాన్ని సమస్యగా మారుస్తూ ఉప సర్పంచ్ మరియు అతని తమ్ముడు కలిసి తనపై ఒత్తిడి తీసుకొస్తున్నారని, మహిళా సర్పంచ్ కావడంతో తనను అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తూ మానసిక వేధింపులకు గురిచేస్తున్నారని జాకారం సర్పంచ్ సమత ఆరోపిస్తుంది. ఈ వేధింపులను తట్టుకోలేక తీవ్ర మనస్థాపానికి గురైన సర్పంచ్ గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు వెంటనే గమనించి ఆమెను ములుగు జిలా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో వెంటనే వైద్యులు తెలిపారు

గ్రామంలో ఉధృత పరిస్థితులు

ఈ ఘటన బయటకు రావడంతో సహకారం గ్రామంలో ఉద్రిత పరిస్థితులు నెలకొన్నాయి మహిళా ప్రజాప్రతినిధులపై ఇలాంటి వేధింపులు జరిగాయని గ్రామస్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు సంఘటనపై అధికారులు విచారణ చేపట్టి బాధితులు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

# పోలీసు శాఖలో హెచ్ . జె దొర ప్రవేశపెట్టిన విప్లవాత్మక మార్పులు, సంక్షేమ పథకాలు చిరస్మరణీయం

**తెలంగాణ రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి**













**హైదరాబాద్:క్రైమ్ బ్యూరో, మార్చి 13, (పీపుల్స్ న్యూస్) :** పోలీసు శాఖలో హెచ్ . జె దొర ప్రవేశపెట్టిన విప్లవాత్మక మార్పులు, సంక్షేమ పథకాలు చిరస్మరణీయమని తెలంగాణ రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డిజిపిగా విశేష సేవలందించిన ప్రతిభావంతుడైన ఐపిఎస్ అధికారి హెచ్.జె. దొర మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1943లో శ్రీకాకుళం జిల్లాలో జన్మించిన హెచ్. జె దొర 1965 బ్యాచ్‌కు చెందిన ఐపిఎస్ అధికారిగా పోలీసు శాఖలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారని గుర్తు చేశారు. ఆయన మరణంతో ఒక నిబద్ధత కలిగిన మార్గదర్శిని కోల్పోయామని శివధర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. హెచ్.జె. దొర డిజిపిగా ఉన్న సమయంలో పోలీసు శాఖలో చేపట్టాల్సిన సంస్కరణలపై సమీక్షించేందుకు 'రీట్రీట్' పేరుతో ఒక వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించేవారని ఆ స్ఫూర్తితోనే దాదాపు రెండున్నర దశాబ్దాల విరామం తర్వాత, ఈ నెల 8, 9 తేదీల్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పోలీసు శాఖలో ఈ 'రీట్రీట్' కార్యక్రమాన్ని మళ్లీ ప్రారంభించినట్లు శివధర్ రెడ్డి తెలిపారు. ఈ నెల 8వ తేదీన జరిగిన ఆ ప్రారంభ వేడుకలో హెచ్.జె. దొర స్వయంగా పాల్గొని పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేస్తూ తన సందేశాన్ని అందించారని, ఇంతలోనే ఆయన మరణ వార్త వినాల్సి రావడం అత్యంత విచారకరమని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖలో ప్రజా సంబంధాల వ్యవస్థను ప్రారంభించడం వంటి వినూత్న కార్యక్రమాలను ఆయన చేపట్టారని డిజిపి కొనియాడారు. గతంలో తాను నల్గొండ జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న సమయంలో, హెచ్.జె. దొర తనను ఒక పరిణితి చెందిన ఐపిఎస్ అధికారిగా అభివర్ణించారని, ఆ ప్రశంస తన జ్ఞాపకమని తన పాత అనుభవాలను గుర్తు చేసుకున్నారు. దివంగత డిజిపి హెచ్.జె. దొర తో తనకు ఉన్న అనుబంధం ఎంతో గొప్పదని, ఆయనకు వ్యక్తిగతంగా తనపై ఎంతో అభిమానం ఉండేదని డిజిపి బి. శివధర్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. విధి నిర్వహణలో తనను ఎల్లప్పుడూ ప్రోత్సహించేవారని, ఆ చొరవతోనే ఆయన సొంత జిల్లా అయిన శ్రీకాకుళం ఎస్పీగా తనకు పోస్టింగ్ ఇచ్చారని గుర్తు చేసుకున్నారు .. సిబ్బంది సంక్షేమం కోసం ఆయన భద్రత, ఆరోగ్య భద్రత వంటి వినూత్న పథకాలను ప్రారంభించారని తెలిపారు. నాటి సీపీఐ (ఎంఎల్) పీపుల్స్ వార్ నక్సలైట్ల జననాట్య మండలికి దీటుగా పోలీసు కళాబృందాలను ఏర్పాటు చేసి, సాంస్కృతిక చైతన్యాన్ని తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. నక్సలిజంపై పోరు అత్యంత కీలక దశలో ఉన్న సమయంలో పోలీసు బలగాల సామర్థ్యాన్ని పెంచడంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారని డిజిపి శివధర్ రెడ్డి వివరించారు. నక్సలైట్లతో అంతిమయుద్ధానికి ఆంధ్రప్రదేశ్ పోలీసులను సన్నద్ధం చేశారని, అందువల్లనే నక్సలైట్లు భారీగా నష్టపోయి 2009-10 సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని విడిచి వెళ్ళి దండకారణ్యం లో తలదాచుకున్నారని శివధర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని సన్నద్ధం చేయడంలో ఆయన కృషి అమోఘమని, అందులో భాగంగానే జిల్లా శిక్షణా కేంద్రాలు (డిటిసిలు), కమిషనరేట్ శిక్షణా కేంద్రాలు (సిటిసిలు), బెటాలియన్ శిక్షణా కేంద్రాలు (బిటిసిలు) నెలకొల్పి శిక్షణ వ్యవస్థను పటిష్టం చేశారని గుర్తుచేశారు. కింది స్థాయి సిబ్బంది క్షేమం పట్ల ఎంతో తపన పడేవారని, యువ అధికారులకు మార్గదర్శిగా నిలుస్తూ వారిని ఎప్పుడూ వెన్నుతట్టి ప్రోత్సహించే వారని కొనియాడారు. పోలీసు విభాగంపై ఆయన వేసిన ముద్ర చెరగనిదని, ఒక గొప్ప దార్శనికుడిగా ఆయన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని డిజిపి అభిప్రాయపడ్డారు. సుదీర్ఘకాలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డిజిపిగా సేవలందించిన హెచ్ జె దొర మృతితో మార్గదర్శిని కోల్పోయామని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని డిజిపి బి. శివధర్ రెడ్డి తెలియజేశారు.

# బీసీ ల రాజకీయ అవకాశాలు, సామాజిక స్థితిగతులపై చర్చించిన ఖర్గే..

**ప్రజల్లోకి పార్టీ కార్యక్రమాలు మరింత బలంగా తీసుకెళ్లండి..**





**పటాన్ చెరు, మార్చి 13 (పీపుల్స్ న్యూస్) :** మధుజీ జన్మదిన ముబారక్ అంటూ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 14న తన జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం నీలం మధు ముదిరాజ్ ఢిల్లీ రాజాజీ మార్గ్ లోని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నివాసంలో ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే నీలం మధును ఆప్యాయంగా పలకరించి ఆశీర్వదించారు. బీసీల సంక్షేమం, రాజకీయ అవకాశాలు, సామాజిక స్థితిగతులు, రానున్న రోజుల్లో పార్టీ, ప్రభుత్వ అవకాశాలపై చాలా సేపు ఆయన మాట్లాడారు నీలం మధుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గె. తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతంగా ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుందని కొనియాడారు. ఎప్పటికప్పుడు ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్తూ ప్రజలతో మమేకం కావాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి నాయకుడికి పార్టీ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం నీలం మధు ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే ఆశీస్సులు తీసుకొని ధన్యవాదాలు తెలిపారు.

# ఏపీ పదో తరగతి విద్యార్థులకు ఊరట.. 'నిమిషం' టెన్షన్ లేదు, కాకపోతే కండిషన్స్ అప్లై



**అమరావతి, మార్చి 13** ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పరీక్షలు ఈ నెల 16 నుంచి ప్రారంభంకానున్నాయి. మొత్తం 6,40,916మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. మొత్తం 3,415 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది టెన్త్ విద్యార్థుల కోసం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులు ఎగ్జామ్ సెంటర్లకు వెళ్లేందుకు ఇబ్బందిపడకుండా.. హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించారు. మొబైల్‌తో స్కాన్ చేసి పరీక్ష కేంద్రం ఎక్కడుందో ఈజీగా తెలుసుకోవచ్చు. ముఖ్యంగా పట్టణాలు, నగరాల్లో విద్యార్థులకు ఎగ్జామ్ సెంటర్ల విషయంలో ఇబ్బందులు ఉన్నాయి. ఈ విషయాన్ని గమనించి క్యూఆర్ కోడ్ తీసుకొచ్చారు.అంతేకాదు పదో తరగతి హాల్‌టికెట్‌పై పరీక్షలకు సంబంధించిన వివరాలు కూడా ముద్రించారు. అలాగే రెండు పరీక్షల మధ్య సెలవులు వచ్చేలా టైం టేబుల్ ఉంది. అంతేకాదు టెన్త్ విద్యార్థులు హాల్‌టికెట్ చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. కూడా పక్కన పెట్టింది. పరీక్ష ఉదయం 9.30గంటలకు ప్రారంభం అవుతంది.. మధ్యాహ్నం 12.45 వరకు కొనసాగుతుంది. అయితే ఎగ్జామ్ సెంటర్‌లలోకి విద్యార్థులను ఉదయం 8.30 గంటల నుంచే పరీక్షా కేంద్రం ఉన్న ప్రాంగణంలోకి అనుమతిస్తారని అధికారులు తెలిపారు. అయితే ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే పరీక్ష ప్రారంభమైన అరగంట తర్వాత కూడా అనుమతిస్తామన్నారు.

# నల్లమల అడవిలో కార్చిచ్చు ఎగిసిపడుతున్న మంటలు

**నంద్యాల, మార్చి 13 :** నంద్యాల జిల్లాలోని నల్లమల అటవీ ప్రాంతంలో కార్చిచ్చు చెలరేగింది. మహానంది క్షేత్రం వెనుక ఉన్న అటవీ ప్రాంతంలో భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. ఈ ఘటన స్థానిక ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా ఈ మంటల వల్ల అడవిలో నివసించే వన్యప్రాణుల మనుగడకు ముప్పు ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు.మహానంది వెనుక అటవీ ప్రాంతంలో మంటలు..నంద్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మహానంది ఆలయం వెనుక భాగంలో విస్తరించిన నల్లమల అటవీ ప్రాంతంలో మంటలు చెలరేగాయి. ఎండాకాలం కావడంతో ఎండిపోయిన చెట్లు, ఆకులు ఎక్కువగా ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. స్థానికులు ఈ మంటలను గమనించి వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు రంగంలోకి దిగి మంటలను ఆర్పివేశారు.వన్యప్రాణులకు పెరుగుతున్న ముప్పు..నల్లమల అడవులు అనేక రకాల వన్యప్రాణులకు ఆశ్రయంగా ఉన్నాయి. పులులు, ఏనుగులు, చిరుతలు, జింకలు, అడవి పందులు, కుందేళ్లు వంటి జంతువులు ఈ ప్రాంతంలో నివసిస్తుంటాయి. ప్రస్తుతం చెలరేగిన కార్చిచ్చు కారణంగా ఈ జంతువుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని అటవీ



ప్రేమికులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎండాకాలంతో పెరుగుతున్న కార్చిచ్చు..వేసవికాలం కావడంతో అడవుల్లో కార్చిచ్చు ఘటనలు ఎక్కువగా జరుగుతుంటాయని స్థానికులు తెలిపారు. పొడి ఆకులు, గడ్డి, పొదలు ఉండటం వల్ల చిన్న మంట కూడా పెద్దగా వ్యాపించే అవకాశం ఉంటుంది. కొన్నిసార్లు మానవ నిర్లక్ష్యం కూడా కార్చిచ్చుకు కారణమవుతుందని అధికారులు చెబుతున్నారు. సిగరెట్ ముక్కలు, అడవిలో వేసిన చెత్త కూడా మంటలకు కారణమయ్యే అవకాశముంది. అందుకే అడవుల్లో జాగ్రత్తగా ఉండాలని అధికారులు తరచూ సూచిస్తున్నారు.అటవీ శాఖ చర్యలు అవసరం.మహానంది వెనుక అటవీ ప్రాంతంలో చెలరేగిన ఈ మంటలను వెంటనే అదుపులోకి తీసుకురావాలని స్థానికులు అటవీ శాఖను కోరుతున్నారు. మంటలు మరింత విస్తరించే ముందు చర్యలు తీసుకోకపోతే పెద్దఎత్తున అటవీ సంపద నష్టపోయే ప్రమాదం ఉందని చెబుతున్నారు. అటవీ శాఖ అధికారులు ప్రత్యేక బృందాలను పంపించి మంటలను అదుపు చేయాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకో వాలని సూచిస్తున్నారు.పర్యావరణానికి పెద్ద నష్టం..అడవుల్లో కార్చిచ్చు వల్ల పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం జరుగుతుంది. చెట్లు, మొక్కలు, ఔషధ గుణాలు కలిగిన వనసంపదకు ప్రమాదం ఉంటుంది. అలాగే అడవిలో ఉండే జంతువులు కూడా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది.

# రూ.50 విలువైన సిమ్ రూ.1500 కోనుగోలు చేసి ఒకసారి వాడిన నంబర్ మరోసారి వాడడు, మనోడి తెలివికి

**ఏలూరు జిల్లా :** ఏపీలో సంచలనం రేపిన ఓఎల్ఎక్స్ మోసాల కేసులో కీలక విషయాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఈ కేసులో అరెస్టైన నిందితుడు ఏలూరు జిల్లాకు చెందిన అజిత్‌కుమార్ రూ.50 విలువ చేసే ఒక్కో సిమ్‌ను ఏకంగా రూ.1500 కొను గోలు చేసి నేరాలకు పాల్పడేవాడు. ఏకంగా నాలుగు రాష్ట్రాల్లో ఓఎల్ఎక్స్, గ్రానైట్ వ్యాపారం పేరుతో మోసాలకు పాల్పడ్డాడు. భారీగా సిమ్‌లను కొనుగోలు చేసిన అజిత్ కుమార్.. ఒక్కో సిమ్ ను ఒక్కో నేరానికి ఉపయోగించేవాడు.. ఆ తర్వాత పక్కన పడేసా_డు. ఒకసారి సిమ్‌ను వాడాడంటే.. మరోసారి ఆ సిమ్ ఉప యోగించేవాడు కాదు.అజిత్ కుమార్‌పై ఆంధ్ర, తెలంగాణతో పాటుగా తమిళనాడు, కర్ణాటకలో మోసాలకు పాల్పడ్డాడు. అతడిపై ఏకంగా 32 కేసులు ఉన్నాయి.. మోసం చేసిన ప్రతిసారి కొత్త సిమ్ ఉపయోగించేవాడు. అజిత్‌కుమార్ క్యాబ్‌లో ప్రయా ణిస్తూ.. డ్రైవర్‌తో మాటలు కలిపేవాడు. డబ్బులు ఇస్తానని ఆశపె ట్టి సిమ్, బ్యాంకు అకౌంట్ తీసుకునేవాడు. హర్యానాకు చెందిన ఓ వ్యక్తి నుంచి కూడా కొనుగోలు చేశాడు. అజిత్‌కుమార్ ఒక్కో విడతలో 30 నుంచి 40 చొప్పున సిమ్‌లు తీసుకునేవాడు. రూ.50 విలువైన సిమ్‌ను..



రూ.1,500 ఇచ్చి మరీ కొనుగోలు చేసేవాడు.. ఇలా మోసాలకు పాల్పడ్డాడు.అజిత్‌కుమార్‌పై ఒక్క ఓఎల్ఎక్స్‌కు సంబంధించి 12 కేసులు నమోదయ్యాయి. మిగిలినవి గ్రానైట్ వ్యాపారం పేరుతో చేసిన మోసాలకు సంబంధించినవి. అజిత్‌కుమార్ ప్రకాశం జిల్లా ఒంగోలులో శ్రీసాయి గ్రానైట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ పేరుతో వ్యాపారం ప్రారంభిచానని చెప్పాడు. గ్రానైట్ వ్యాపారం చేస్తున్నట్లు చెప్పి సరుకు తీసుకునేవాడు.. కానీ ఆ తర్వాత డబ్బులు చెల్లించకుండా ఎగ్గొట్టేవాడు. కొంతమంది దగ్గర గ్రానైట్ పంపిస్తానని చెప్పి అడ్వాన్సులు తీసుకుని మోసం చేసేవాడు. అక్కడ చాలామందిని మోసం చేసి తిరిగి ఏలూరు జిల్లాలోని సొంత ఊరికి వెళ్లాడు. అతడిపై ప్రకాశం జిల్లాలో కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత ఓఎల్ఎక్స్ మోసాలకు పాల్పడ్డాడు. ఇలా మోసాలు చేసి సంపాదించిన డబ్బులతో లగ్జరీ లైఫ్ గడిపేవాడు. ఈ డబ్బుల్ని ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్, క్యాసినోలకు ఖర్చు చేశాడు.అజిత్‌కుమార్ కార్ల డీలర్‌గా నటిస్తూ ాాాశ ప్లాట్‌ఫారమ్‌లో కార్ల కొనుగోలు--అమ్మకాల పేరుతో మోసం చేశాడు. అతడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు మ్యూల్ బ్యాంక్ ఖాతాల ద్వారా డబ్బు తీసుకుని బంగారం కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాల్లో నగదుగా మార్చుకునేవాడు. పోలీసులు నిందితుడి దగ్గర నుంచి సుమారు రూ.50 లక్షల విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. ప్రజలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో కొనుగోలు/అమ్మకాలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులతో డబ్బు లావాదేవీలు చేయకూడదని పోలీసులు సూచించారు.

# ఉద్దానం కిడ్నీ బాధితులకు ప్రభుత్వం చారిత్రాత్మక పరిష్కారం.. తొలి కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స



**శ్రీకాకుళం, మార్చి 13 :** శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవెరబోతోంది. కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు అండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలాసలో చారిత్రాత్మక అడుగు వేసింది. పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌లో రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా, తొలి కిడ్నీ మార్పిడి () శస్త్రచికిత్సకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.హేమశ్రీకి పునర్జన్మ.. తొలి శస్త్రచికిత్స వివరాలివే..ఈ చారిత్రక శస్త్రచికిత్సకు హేమశ్రీ అనే యువతి ఎంపికయ్యారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఈ ఆపరేషన్‌ని ఈరోజు(శుక్రవారం) నిర్వహించనున్నారు. దేశంలోని ప్రముఖ కిడ్నీ మార్పిడి నిపుణులు ప్రత్యేకంగా పలాసకు విచ్చేసి స్థానిక వైద్యులతో కలిసి ఈ క్లిష్టమైన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయనున్నారు.ప్రభుత్వం నిధుల మంజూరు.. బాధ్యతగా నిర్వహిస్తోందిద్దానం ప్రాంతానికి చేకూరనున్న ప్రయోజనాలుగతంలో కిడ్నీ సమస్యల చికిత్స కోసం ఉద్దానం వాసులు విశాఖపట్నం, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లేవారు. ఇప్పుడు పలాసలోనే ఈ సదుపాయం రావడం వల్ల ప్రయాణ భారం తగ్గుతోండటంతో పాటు అత్యవసర సందర్భాల్లో ప్రాణాలు కాపాడే అవకాశాలు మెరుగుపడతాయి. కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ద్వారా నిరంతరం స్క్రీనింగ్ పరీక్షలు, మందుల పంపిణీ జరుగుతుంది. పేద రోగులకు ప్రైవేట్ ఆస్పత్రులలో లక్షల రూపాయలు ఖర్చయ్యే చికిత్స ఇక్కడ ఉచితంగా లేదా రాయితీపై అందుబాటులో ప్రభుత్వం తీసుకువచ్చింది.

# విద్యార్థులకు నాణ్యతలేని భోజనం.. మంత్రి లోకేశ్ ఆగ్రహం



**ఎన్టీఆర్ జిల్లా, మార్చి 13 :** ఎన్టీఆర్ జిల్లాలోని మైలవరం మండలం దేవునిచెరువు ప్రభుత్వ పాఠశాలలో గత మూడు నెలలుగా నాణ్యతలేని మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు. భోజనం నాణ్యతగా లేదని విద్యార్థులు డస్ట్‌బిన్‌లో పారబోశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చకు దారి తీసింది.ఈ ఘటనపై మంత్రి నారా లోకేశ్ ఆగ్రహంఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత తక్కువగా ఉందనే సమాచారం వచ్చిందని.. ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విచారణకు త్రిసభ్య కమిటీ..ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకోవడానికి త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసినట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. ఈ కమిటీ సమగ్రంగా విచారణ జరిపి నివేదిక సమర్పించనుందని వివరించారు. ఆ నివేదిక ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారుచర్యలు ప్రారంభం..ఈ ఘటనపై ఇప్పటికే కొన్ని ప్రాథమిక చర్యలు తీసుకున్నామని అన్నారు. భోజనం సరఫరా చేస్తున్న ఏజెన్సీని మార్చడంతో పాటు పాఠశాల హెడ్‌మాస్టర్‌పై కూడా చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# ప్రకృతి సాగుతో అద్భుతాలు సృష్టిస్తున్నారు.. ఆ రైతుకు సీఎం చంద్రబాబు ప్రశంసలు

**అమరావతి, మార్చి 13 :** ప్రకృతి వ్యవసాయంతో ఆదర్శంగా నిలుస్తున్న గుంటూరు జిల్లా రైతు రోశయ్యను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. రైతు రోశయ్య చేస్తున్న ప్రకృతి సాగును కొనియాడుతూ అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్(ట్విట్టర్) వేదికగా ట్వీట్ పెట్టారు.75 సెంట్లలో 52 రకాల పంటలు.. గుంటూరు జిల్లా కొల్లిపర మండలం అత్తోట గ్రామానికి చెందిన రైతు రోశయ్య కేవలం 75 సెంట్ల భూమిలోనే 52 రకాల పంటలను సాగు చేస్తున్నారు. ప్రకృతి సేద్య పద్ధతులను అనుసరిస్తూ విభిన్న పంటలను పండించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. చిన్న స్థలంలోనే విభిన్న పంటలను సాగు చేసి మంచి ఆదాయం పొందడం ఆయన ప్రత్యేకతగా మారిందని తెలిపారు.80 ఏళ్ల వయసులో స్ఫూర్తిదాయక ప్రయాణం..రోశయ్య ప్రస్తుతం 80 ఏళ్ల వయసులో కూడా వ్యవసాయంలో చురుకుగా పనిచేస్తూ ప్రతి నెలా రూ.20 వేలకు పైగా ఆదాయం పొందుతున్నారని



చెప్పుకొచ్చారు. చిన్న స్థలాన్ని సమర్థవంతంగా వినియోగించి, ప్రకృతి వ్యవసాయంతో విజయాన్ని సాధించడం యువ రైతులకు స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు.అద్భుతాలు సృష్టిస్తున్నారు. .'భూమిని తల్లిలా భావించి ప్రకృతి సేద్యంతో అద్భుతాలు సృష్టిస్తున్న గుంటూరు జిల్లా అత్తోట గ్రామ రైతు రోశయ్యకి నా ప్రణామాలు. ఎనభై ఏళ్ల వయసులో కేవలం 75 సెంట్ల భూమిలో 52 రకాల పంటలు పండిస్తూ నెలకు రూ.20 వేలకుపైగా ఆర్జిస్తున్న ఆయన విజయగాథ నిజంగా స్ఫూర్తిదాయకం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ప్రకృతి వ్యవసాయానికి ప్రేరణ..2016లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు తీసుకున్న చర్యలతో ప్రేరణ పొందిన రోశయ్య, అప్పటినుంచి ప్రకృతి సాగును ప్రారంభించారని సీఎం తెలిపారు. అప్పటి నుంచి ఆయన సాధిస్తున్న విజయాలు ఇతర రైతులకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని చెప్పుకొచ్చారు. రైతులకు ఆదర్శం..రోశయ్య వంటి రైతులు ప్రకృతి వ్యవసాయంతో తక్కువ భూమిలో కూడా ఎక్కువ లాభం పొందవచ్చని నిరూపిస్తున్నారని సీఎం తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేయడంతో మంచి ఆదాయం పొందవచ్చని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఏపీ కేబినెట్ భేటీ ఆరుగురు మంత్రుల గైర్హాజరు

**అమరావతి, మార్చి 13 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ భేటీకి ఆరుగురు మంత్రులు గైర్హాజరైనట్లు తెలిసింది. వివిధ కారణాలతో మంత్రివర్గ సమావేశానికి ఆరుగురు మంత్రులు దూరంగా ఉన్నట్లు సమాచారం. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహా ఆరుగురు మంత్రులు కేబినెట్ సమావేశానికి దూరంగా ఉన్నారు. జనసేన ఆవిర్భావ వేడుకల నేపథ్యంలో బిజీగా ఉన్న కారణంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కేబినెట్ భేటీకి రాలేకపోయారు. మరోవైపు అనారోగ్యం కారణంగా మంత్రివర్గ సమావేశానికి హాజరుకాలేకపోతున్నట్లు మంత్రులు గొట్టిపాటి రవికుమార్, వంగలపూడి అనిత, టీజీ భరత్ సమాచారం అందించారు. భార్య సంవత్సీకం కారణంగా మంత్రి ఎన్.ఎం.డీ ఫరూక్ హాజరుకాలేకపోయారు.జనసేన ఆవిర్భావ దినోత్సవంమరోవైపు మార్చి14వ తేదీన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరగనుంది. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ ఆ ఏర్పాట్లలో బిజీగా



ఉన్నట్లు తెలిసింది. అన్ని జిల్లా కేంద్రాలు, మండలాలు, నగరాలు, పంచాయతీలలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరగనుంది. వాస్తవానికి జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పిఠాపురంలో ఘనంగా నిర్వహించాలని తొలుత జనసేన పార్టీ అధిష్టానం నిర్ణయించింది.అయితే ఎండలు. వేడిగాలుల నేపథ్యంలో రాష్ట్రస్థాయిలో కాకుండా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని.. జిల్లాలు, మండలాలు, పంచాయతీల వారీగా జరుపుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఎగరవేయనున్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాన్ని పార్టీ శ్రేణులకు, ప్రజలకు వివరించనున్నారు. అలాగే రక్తదాన శిబిరాలు, ఆహార వితరణ, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులకు సూచించారు.సభ్యత్వ నమోదు పొడిగింపుమరోవైపు జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే సభ్యత్వ నమోదు కార్యక్రమం గడువు మార్చి పదో తేదీతో ముగియగా.. మార్చి 17 వరకూ పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఫిబ్రవరి 26న ప్రారంభమైంది. ఈ కార్యక్రమం మార్చి 10 వరకు చేపట్టాలని తొలుత నిర్ణయించారు. అయితే సభ్యత్వ నమోదు గడువు పెంచాలని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వినతులు, విజ్ఞప్తులు, పార్టీ ఎమ్మెల్యేల కోరిక మేరకు మార్చి 17 వరకూ పొడిగిస్తూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారు.

# కాకినాడ జిల్లాలో పెద్దపులి కలకలం.. శంఖవరం మండలంలో హై అలర్ట్!



**కాకినాడ, మార్చి 13:** ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి పెద్దపులి సంచారం ప్రజల్లో భయాందోళన రేపుతోంది. ముఖ్యంగా గోదావరి జిల్లాల పరిసర ప్రాంతాల్లో పెద్దపులి కదలికలు ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. కాకినాడ జిల్లా శంఖవరం మండలంలో పెద్దపులి సంచరిస్తున్న విషయం తెలుసుకొని ప్రజలు భయంతో వణికిపోతున్నారు. మండల పరిధిలోని గౌరవంపేట పంచాయతీ, రాజవరం – మాసంపల్లి గ్రామాల మధ్య ఉన్న సరుగుడు తోటల్లో పెద్దపులి కదలికలను గుర్తించడంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు.ప్రస్తుతం ఈ పెద్దపులి మెడలో జీపీఎస్ రెడియో కాలర్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీని సాయంతో పులి కదలికలను అటవీశాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తున్నారు. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్న అధికారులు, పులిని సురక్షితంగా బంధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. పెద్దపులి ఎటువైపు వెళ్తోంది? ఎక్కడ ఆగుతోంది? అనే అంశాలను గమనించడానికి డ్రోన్లను, అత్యాధునిక కెమెరా ట్రాప్‌లను రంగంలోకి దించారు. పెద్దపులి సంచరిస్తున్న మార్గాల్లో ఇప్పటికే ఇనుప ట్రాక్ కేజ్‌లను(బోన్లను) అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేశారు. పలిని పట్టుకునేందుకు భారీ ఆపరేషన్ నిర్వహించే అవకాం ఉంది. రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి.నాగార్జునసాగర్–శ్రీశైలం టైగర్ రిజర్వ్ నుంచి నిపుణులైన బృందాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన అవకాశం ఉంది. అవసరమైతే పశు వైద్యుల పర్యవేక్షణలో ట్రాంక్విలైజర్ గన్‌తో మత్తుమందు ఇచ్చి పులిని అదుపులోకి తీసుకోవాలని అధికారులు భావిస్తున్నారు. శంఖవరం మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, ముఖ్యంగా తోటల్లో పనులు చేసేవారు, పశువుల కాపరులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు, ఒంటరిగా అటవీ ప్రాంతాలకు, తోటల్లోకి వెళ్లవద్దని హెచ్చరించారు.

# తిరుమల శ్రీవారి భక్తుల కోసం టీటీడీ పంచగవ్య ఉత్పత్తులు

**తిరుమల :** టీటీడీ పంచగవ్య ఉత్పత్తుల గురించి తెలుసా.. టీటీడీ ఆధ్వర్యంలో దేశీయ ఆవుల మూత్రం, పేడ, పాలు, నెయ్యి, పెరుగుతో సహా దాదాపు 15 రకాల పంచగవ్య ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. ఈ ఉత్పత్తుల్ని సహజమైన విధానంలో, భక్తులకు ఉపయోగకరంగా ఉండేలా మరింత నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేయడానికి చర్యలు చేపట్టారు. అలిపిరి సమీపంలోని నమామి గోవింద పంచగవ్య ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని టీటీడీ జేఈవో (వైద్యం, విద్య) డాక్టర్ ఏ శరత్ పరిశీలించారు. ఈ సందర్భంగా పంచగవ్య ఉత్పత్తుల తయారీ యూనిట్‌ను పరిశీలించి కొన్ని సూచనలు చేశారు.టీటీడీ



పంచగవ్య ఉత్పత్తులను మరింతగా పెంచి, భక్తులకు సకాలంలో అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.పంచగవ్య ఉత్పత్తుల తయారీతో పాటు, ఇండెంట్ ప్రకారం సరఫరా చేయడం, ఉత్పత్తి విస్తరణపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు శరత్. ఈ పంచగవ్య ఉత్పత్తుల అమ్మకాలను టీటీడీ సమాచార కేంద్రాల ద్వారా మరింత పద్ధతిగా నిర్వహించేందుకు కార్యాచరణ చేపడుతున్నామన్నారు. హెర్బల్ టూత్ పౌడర్, హెర్బల్ ఫేస్ ప్యాక్, హెర్బల్ సోప్, హెర్బల్ షాం, పూనందిని గౌ ఆర్క్, లాగ్స్, చూర్ణం, నాసల్ డ్రాప్స్, హెర్బల్ ఫ్లోర్ క్లీనర్, ధూప్ స్టిక్స్, ధూప్ కోన్స్, విభూది వంటి ఉత్పత్తులు తయారు చేస్తున్నామన్నారు.

# గ్యాస్ కొరత పై ఆందోళన వద్దు : మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి







**మేడ్చల్, మార్చి 13 (పీపుల్స్ న్యూస్) :** రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్నదృష్ట్యా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు, విద్యాసంస్థలకు, వృద్ధాశ్రమలకు ,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజాగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి, గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు.అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ యాసంగి ధాన్యం సేకరణ కు గన్నీలు,ధాన్యం నిల్వలకు స్పేస్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాలలో వరి సాగు పెరిగిందని, పంటల స్థితి గతులు ననుసరించి సాగు నీరు అందిస్తూ వైవిధ్యత పంటలను ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి కలిసి డిస్ట్రిక్ట్ ఎనర్జీ సప్లయ్ మానిటరింగ్ కమిటీ అధికారులతో సమీక్షిస్తూ బాట్లింగ్ ప్లాంట్ల వద్ద, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద, ఎల్పిజి సరఫరా వాహనాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలిని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎవరైనా వినియోగదారులు ఎల్పిజి సిలిండర్స్ ను బ్లాక్ మార్కెట్ లకు తరలించిన యెడల కట్టినమైన చర్యలు ఉంటాయని అన్నారు. జిల్లా లో 52 డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు ద్వారా గ్యాస్ సిలిండర్ పంపిణీ జరుగుతుందని వాటి డెలివరి లో ఏవైనా ఆటంకాలు ఎదురైనపుడు జిల్లా లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ హెల్ప్లైన్ నం: 040-29700820 ను సంప్రదించగలరు. గృహ సంబందిత అవసరాలకు సరఫరా చేసే ఎల్పిజి సిలిండర్లను ప్రతిరోజు ఆర్డిఒలు, తహశీలాదార్లు, అసిస్టెంట్ సివిల్ సప్లయ్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. అసత్య ప్రచారాలు నమ్మొద్దని, వదంతులను నమ్మి ఆందోళన చెందవద్దని గృహ వినియోగానికి, ఆసుపత్రిలకు, విద్యాసంస్థలకు, వృద్దాశ్రమలకు, ప్రభుత్వ సంస్థలకు సరఫరా చేసేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డియమ్ సివిల్ సప్లయ్ సుగుణ బాయి , జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, జిల్లా హర్టీకల్చర్ అధికారి శ్రీధర్, ఎల్పిజి జిల్లా కొ- ఆర్డినేటర్, ఎల్పిజి సేల్స్ ఆఫీసర్ సంబందిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అబ్రహం లింకన్ యుద్ధ నౌకకు ఏమైంది



**వాషింగ్టన్:** ఇరాన్‌పై యుద్ధంలో భాగంగా అమెరికా దళాలు ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ కొనసాగిస్తున్నాయి. అయితే అగ్ర రాజ్యానికి చెందిన యుద్ధ నౌక అబ్రహం లింకన్‌పై దాడి చేసినట్లు ఇస్లామిక్ రెవల్యూషన్ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) పేర్కొన్నది. ఓ బాలిస్టిక్ క్షిపణితో అబ్రహం లింకన్ యుద్ధ నౌకను దెబ్బతీసినట్లు ఐఆర్జీసీ వెల్లడించింది. దీంతో గల్ఫ్ సముద్ర జలాల నుంచి ఆ యుద్ధ నౌక విరమించుకున్నట్లు ఇరాన్ ప్రకటించింది. కానీ అమెరికా ప్రభుత్వం మాత్రం దీన్ని ఖండించింది. ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీకి తమ యుద్ధ నౌక సేవలు అందిస్తున్నట్లు అమెరికా పేర్కొన్నది. యూఎస్ సెంట్రల్ కమాండ్ తన సోషల్ మీడియా పోస్టులో ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేసింది.అబ్రహం లింకన్ యుద్ధ నౌకకు చెందిన కొన్ని ఫోటోలను పోస్టు చేసింది. ఇరాన్‌కు చెందిన ఓ నౌక .. అబ్రహం లింకన్ యుద్ధ నౌకకు సమీపంగా వచ్చిందని, అప్పుడు అమెరికా దళాలు దాన్ని ఫైర్ చేశాయని ఓ మీడియా కథనాన్ని రాసింది. కానీ షిప్‌కు ఏమైందన్న దానిపై క్లారిటీ లేదు. ఇరాన్ సముద్ర జలాల సరిహద్దులకు సుమారు 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న సీ ఆఫ్ ఒమన్‌లో యూఎస్ఎస్ అబ్రహం లింకన్ యుద్ధనౌకను తమ క్షిపణులు, డ్రోన్లు అటాక్ చేశాయని ఇరాన్ సెంట్రల్ హెడ్ క్వార్టర్స్ ఓ ప్రకటనలో పేర్కొన్నది. తమ ఎదురుదాడి వల్ల అమెరికా నౌక వేగంగా పారిపోయినట్లు ఇరాన్ ప్రభుత్వ టీవీ వెల్లడించింది.

# 'పశ్చిమాసియాలోని భారతీయుల భద్రత, క్షేమమే మా ప్రథమ ప్రాధాన్యం'- ఇరాన్ అధ్యక్షుడికి మోదీ ఫోన్

**న్యూ ఢిల్లీ :**పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం రాత్రి ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో మోదీ ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రాంతీయ భద్రత, శాంతి స్థాపనపై ఇరు దేశాల నేతలు సుదీర్ఘంగా చర్చించారు. పెజెష్కియాన్‌తో ఫోన్లో మాట్లాడిన అంశాలను ఎక్స్ మాధ్యమంలో ప్రధాని పోస్ట్ చేశారు. పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, పౌరుల మరణాలు, మౌలిక సదుపాయాల విధ్వంసంపై ప్రధాని మోదీ విచారం వ్యక్తం చేశారు.పశ్చిమాసియాలో భారతీయ పౌరుల భద్రత, క్షేమమే తమ ప్రథమ ప్రాధాన్యత అని ప్రధాని స్పష్టం చేశారు. సరకు రవాణా, ఇంధన సరఫరాకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాల్సిన అవసరం ఉందని మోదీ పేర్కొన్నారు. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి వంటి కీలక మార్గాల ద్వారా రవాణా నిరంతరాయంగా సాగాలని కోరారు. హింసకు స్వస్తి పలికి, చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే సంక్షోభాన్ని పరిష్కరించుకోవాలని ప్రధాని హితవు పలికారు. పశ్చిమాసియా దేశాల్లో దాదాపు కోటి మంది భారతీయులు నివసిస్తున్నారు. వీరిలో ఇరాన్‌లో 9 వేల మంది, ఇజ్రాయెల్‌లో 40 వేల మందికి పైగా భారతీయులు ఉన్నారు.దేశంలో న్గా+ కొరత ఉందంటూ కొందరు భయాందోళనలు సృష్టిస్తున్నారుఅంతకుముందు దిల్లీలోని చీశు సమ్మిట్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ, దేశంలో న్గా+ కొరత ఉందంటూ కొందరు భయాందోళనలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. న్గా+ విషయంలో ఇలాంటి



చర్యలు దేశానికి నష్టం కలిగిస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులను అడ్డం పెట్టుకుని కొన్ని వస్తువులను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని, అలాంటి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పశ్చిమాసియాలో నెలకొన్న ప్రస్తుత సంక్షోభం ఏ దేశాన్నీ వదల్లేదని, అయితే భారత ఇంధన భద్రతను కాపాడటానికి ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోందని ప్రధాని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. మనమంతా కలిసికట్టుగా దేశాన్ని కొవిడ్ సంక్షోభం నుంచి ఎలాగైతే బయటపడేశామో, అలాగే ఈ అంతర్జాతీయ సంక్షోభాన్ని కూడా అధిగమిస్తామని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు."2014కి ముందు, భారతదేశంలో దాదాపు వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు లేవు. సంక్షోభ సమయాల్లో ముడి చమురును నిల్వ చేసే సామర్థ్యం అప్పుడు లేదు. నేడు, దేశానికి 50 లక్షల టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వ ఉంది. మరింత సామర్థ్యాన్ని పెంచే పని జరుగుతోంది. గత దశాబ్దంలో, మేం శుద్ధి సామర్థ్యాన్ని ఏటా 40 మిలియన్ టన్నులకు పైగా పెంచాం. అందుకే భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద శుద్ధి కేంద్రాలలో ఒకటిగా మారింది. భారత్‌ను స్వావలంబన చేయడానికి మేం చేస్తున్న పని స్థాయి, విస్తృతిని మీరు ఊహించవచ్చు. యుద్ధం వల్ల ఏర్పడిన ఈ సంక్షోభాన్ని మేం కచ్చితంగా అధిగమిస్తాం." అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.భారతీయుల భద్రత కోసం కేంద్రం కృషిఅటు పశ్చిమాసియాలో ఉద్రిక్తలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ఇరాన్‌లో ఉన్న సుమారు 9వేల మంది భారతీయుల భద్రత కోసం కేంద్రం కృషి చేస్తోంది. ఇప్పటికే పలువురు విద్యార్థులు ఎంబసీ సహాయంతో స్వదేశానికి చేరుకున్నారు. మిగతా వారిని సైతం సురక్షితంగా రప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇరాన్‌లో ఉన్న భారతీయుల్లో విద్యార్థులు, నావికులు, యాత్రికులు ఉన్నట్టు విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం పౌరులకు 24 గంటలు అందుబాటులో ఉందని తెలిపారు. భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీతో మూడుసార్లు ఫోన్లో మాట్లాడారని చెప్పారు. వాణిజ్య నౌకల భద్రత, భారత ఇంధన భద్రతపై చర్చించినట్టు తెలిపారు. భారత చమురు ట్యాంకర్లు హోర్ముజ్ జలసంధి నుంచి సురక్షితంగా ప్రయాణించేలా చర్యలు తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు.

# "నెలసరి సెలవులు ఇస్తే మహిళలకు ఉద్యోగాలు ఎవరిస్తారు' సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు



**న్యూ ఢిల్లీ :** దేశవ్యాప్తంగా మహిళా ఉద్యోగులకు, విద్యార్థినులకు నెలసరి సెలవులు తప్పనిసరి చేయాలన్న డిమాండ్‌పై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి సెలవులను చట్టబద్ధం చేయడం వల్ల మహిళా సాధికారతకు మేలు కంటే కీడే ఎక్కువ జరుగుతుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయ పడింది. "పీరియడ్స్ లీవ్ ఇవ్వాలని మేము చట్టం చేస్తే.. రేపు మహిళలకు ఉద్యోగాలు ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రారు" అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు.న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి పీరియడ్స్ లీవ్‌ను చట్టబద్ధం చేయాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. అయితే దీన్ని శుక్రవారం రోజు విచారించిన సుప్రీం కోర్టు. యజమానుల మనస్తత్వాన్ని అర్థం చేసుకోవాలని పిటిషనర్‌కు సూచించింది. "చైతన్యం కల్పించడం వేరు. చట్టం చేయడం వేరు. సెలవులను తప్పనిసరి చేస్తే.. మహిళలను నియమించుకోవడానికి కంపెనీలు భయపడతాయి. ఇది వారిని పురుషుల కంటే తక్కువగా చూసేలా చేస్తుంది. మీరు ఇంట్లోనే కూర్చోండి అని చెప్పే పరిస్థితి వస్తుంది" అని సీజేఐ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది మహిళల కెరియర్‌ను ప్రమాదంలో పడేస్తుందని.. ఫలితంగా జ్యుడీషియరీ లేదా ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ వారి ప్రాతినిధ్యం తగ్గే అవకాశం ఉందని హెచ్చరించారు.స్వచ్ఛంద నిర్ణయాలు వేరు.. చట్టం వేరు!విచారణ సందర్భంగా సీనియర్ అడ్వకేట్ ఎం.ఆర్. శంషాద్ మాట్లాడుతూ.. కేరళ ప్రభుత్వం 2013లోనే అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో విద్యార్థినులకు పీరియడ్స్ లీవ్ మంజూరు చేసిందని, లింగ సమానత్వం దిశగా అదొక గొప్ప అడుగు అని గుర్తు చేశారు. కొన్ని ప్రైవేట్ సంస్థలు కూడా ఇప్పటికే ఇలాంటి సెలవులను ఇస్తున్నాయని కోర్టు దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన సీజేఐ.. అవి స్వచ్ఛందంగా తీసుకున్న నిర్ణయాలని, వాటిని చట్టబద్ధంగా అందరికీ వర్తింపజేయడం వల్ల ప్రతికూల గౌరవప్రదమైన జీవన హక్కులో భాగంగా గుర్తించింది. జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్ ధర్మాసనం.. ఆర్టికల్ 21 ప్రకారం మహిళల ఆరోగ్య హక్కును రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పేర్కొంది. పాఠశాలల్లో ఉచిత శానిటరీ నాప్కిన్లు, ప్రత్యేక మరుగుదొడ్లు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అప్పట్లో ఆదేశాలు జారీ చేసింది.

# సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని 193 మంది ఎంపీల డిమాండ్.. చరిత్రలో ఇదే తొలిసారి!



సుప్రీం కోర్టు నెలసరి పరిశుభ్రతను బాలికల విద్యా హక్కు భారతదేశ రాజకీయ చరిత్రలో మునుపెన్నడూ చోటు చేసుకోని ఓ ఘటన చోటు చేసుకుంది. ముఖ్యంగా కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని కోరుతూ ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకం అయ్యాయి. నిష్పాక్షికతను విస్మరించారనే ఆరోపణలతో ఆయనపై అభిశంసన నోటీసు ఇచ్చేందుకు విపక్ష ఇండియా కూటమి రంగం సిద్ధం చేసింది. లోక్‌సభకు చెందిన 130 మంది, రాజ్యసభకు చెందిన 63 మంది.. మొత్తం 193 మంది ఎంపీలు ఈ నోటీసుపై సంతకాలు చేయడం దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది.అసలెందుకు తొలగించాలని గొడవ చేస్తున్నారు?సీఈసీ జ్ఞానేష్ కుమార్‌పై విపక్ష నేతలు ప్రధానంగా ఏడు అభియోగాలను మోపారు. అవేంటంటే.. విధుల్లో వివక్షా పూరితంగా వ్యవహరిస్తూ అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని చెబుతున్నారు. అలాగే 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ఎస్ఐఆర్) పేరుతో లక్షలాది మంది ఓట్లను అక్రమంగా తొలగించారని, ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లోని అధికారిక ఓటర్లను జాబితా నుంచి తొలగించారని మమతా బెనర్జీ వంటి నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. ఇవి మాత్రమే కాకుండా ఎన్నికల అక్రమాలపై జరుగుతున్న విచారణలను ఉద్దేశ పూర్వకంగా అడ్డుకుంటున్నారని నోటీసులో పేర్కొన్నారు. అసలు సీఈసీ తొలగింపు ప్రక్రియ ఎలా ఉంటుంది రాజ్యాంగంలోని ఆర్టికల్ 324(5) ప్రకారం.. సీఈసీని తొలగించాలంటే సుప్రీం కోర్టు న్యాయమూర్తిని తొలగించే పద్ధతినే అనుసరించాలి. ముఖ్యంగా లోక్‌సభలో కనీసం 100 మంది, రాజ్య సభలో 50 మంది ఎంపీల మద్దతు ఉంటేనే నోటీసులు ఇవ్వొచ్చు. ప్రస్తుతం విపక్షాల వద్ద అంతకంటే ఎక్కువే సంఖ్యాబలం ఉంది. అయితే నోటీసును స్పీకర్ లేదా ఛైర్మన్ అనుమతించిన తర్వాత.. సుప్రీం కోర్టు న్యాయమూర్తి, ఒక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఒక ప్రముఖ న్యాయకోవిదుడితో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేస్తారు. విచారణ పార్లమెంట్ చర్చ సందర్భంగా సభ గడప వద్ద నిలబడి తనను తాను సమర్థించుకునే హక్కు ఆయనకు ఉంటుంది. సభలోని మొత్తం సభ్యుల్లో సగానికి పైగా హాజరై ఓటు వేసిన వారిలో 2/3 వంతు సభ్యుల మద్దతు లభిస్తేనే ఈ తీర్మానం నెగ్గుతుంది.శుక్రవారమే ఏదో ఒక సభలో సమర్పించే అవకాశం..ఈ నోటీసును శుక్రవారం ఉభయ సభల్లో ఏదో ఒక సభలో సమర్పించే అవకాశం ఉందని సమాచారం. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సహా ఇండియా కూటమిలోని అన్ని పార్టీలు దీనికి మద్దతు ప్రకటించాయి. చూడాలి మరి ఏం జరగనుంది అనేది.

## రాజకీయాల్లో తారాజువ్వలా

# దూసుకొచ్చిన నీలం మధు

## సర్పంచ్ TO ఎంపీ



**పటాన్ చెరు : మార్చి 13 (పీపుల్స్ న్యూస్)**

రాజకీయాల్లో తనదైన శైలితో ప్రజల మనసులు గెలుచుకుంటూ ముందుకు సాగుతున్న నాయకుడు నీలం మధు ముదిరాజ్. సామాన్య కుటుంబం నుంచి ప్రజా నాయకుడిగా ఎదిగి, కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసే స్థాయికి చేరుకోవడం ఆయన రాజకీయ ప్రయాణంలో ప్రత్యేకతగా నిలిచింది.ప్రజా సమస్యలపై ఎప్పుడూ గళమెత్తే నాయకుడిగా నీలం మధు గుర్తింపు పొందారు. గ్రామాలు, పట్టణాలు తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం అధికారులను ప్రశ్నించే ధైర్యం ఆయనలో కనిపిస్తుంది.



ప్రజల కోసం పోరాడే నాయకుడిగా ఆయనకు ప్రత్యేకమైన పేరు వచ్చింది. ఆయన జన్మస్థలం చిట్కూరు గ్రామంతో ఆయనకు ప్రత్యేకమైన అనుబంధాన్ని కలిగి ఉంటుంది. రాజకీయ జీవితం ఆరంభం అక్కడ నుండే. ప్రజల విశ్వాసంతో తొలిసారిగా బెస్ట్ గ్రామ సర్పంచ్ గా విజయం. ఆయన చేసిన అభివృద్ధి, ప్రజలకు అండగా నిలిచిన తీరు ఆయనకు అండగా నిలిచారు. ఆ ప్రాంత ప్రజలు ఆయనను తమ కుటుంబ సభ్యుడిగా భావిస్తూ అక్కున చేర్చుకున్నారు. అక్కడి ప్రజల ప్రేమ, ఆదరణతో నీలం మధు అందరి బిడ్డగా ఎదిగారు. సాధారణ స్వభావం, ఎవరికైనా అవసరం ఉంటే ముందుండి సహాయం చేసే మనసు ఆయనది. డబ్బు లేదా అధికారమే లక్ష్యం కాకుండా, పేద ప్రజల అభివృద్ధే తన లక్ష్యమని ఆయన పలుమార్లు చెబుతూ ఉంటారు.ప్రజల నమ్మకాన్ని బలంగా నమ్ముకుని, ప్రజా సేవే లక్ష్యంగా రాజకీయాల్లో తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్న నీలం మధు ముదిరాజ్, భవిష్యత్తులో మరింత పెద్ద బాధ్యతలు చేపట్టే నాయకుడిగా ఎదుగుతారని ఆయన అనుచరులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**సర్పంచ్ టు ఎంపీ..**

అంత పెద్ద విశాలమైన కాంగ్రెస్ పార్టీలో మెదక్ పార్లమెంట్ టికెట్ పొందడం సాధారణ విషయం కాదు. అండబలం, ఆర్థిక బలం కలిగిన పలువురు సీనియర్ నాయకులు ఈ టికెట్ కోసం పోటీ పడినా... చివరకు ఒక సాధారణ సర్పంచ్‌గా రాజకీయ ప్రయాణం ప్రారంభించిన నీలం మధు ముదిరాజ్‌కు పార్టీ అవకాశం కల్పించడం ఆయన రాజకీయ జీవితంలో ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచింది.గ్రామస్థాయి నుంచి ప్రజల సమస్యలపై పోరాడుతూ ముందుకు వచ్చిన మధు ముదిరాజ్, సాధారణ ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యమయ్యారు. ప్రజా సమస్యలపై అడుగడుగునా ప్రశ్నిస్తూ, ప్రజల కోసం నిలబడే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. ప్రజలపై ఉన్న నిబద్ధత, సేవాభావం, మంచి వ్యక్తిగా సంపాదించిన పేరు ఇవన్నీ కలిసి ఆయనను మెదక్ పార్లమెంట్ టికెట్ సాధించే స్థాయికి తీసుకువచ్చాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.శనివారం ఆయన పుట్టినరోజు సందర్భంగా అనుచరులు, అభిమానులు, స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రజల మధ్య నుంచి ఎదిగి ప్రజల కోసం పనిచేసే నాయకుడిగా నీలం మధు ముదిరాజ్ మరింత ముందుకు సాగాలని వారు ఆకాంక్షిస్తున్నారు.

# రాహుల్..అపరిపక్వ విపక్షనేత !



భారత ప్రజాస్వామ్యంలో విపక్ష నేత అంటే బురదజల్లే నేత అని అర్థం రూఢి అవుతోంది. అధికారంలో ఏ పార్టీ ఉన్నా విపక్షంలో ఉన్నవారు నాలుగు రాళ్లు వేయడం, ఇంత బురద జల్లడం, ప్రభుత్వం ఏం చెబుతుందో తెలుసుకోకుండానే సభనుంచి నిష్క్రమించడం పరిపాటిగా మారింది. సరిగ్గా లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ ఇప్పుడు అదే పాత్రలో ఒదిగి పోయారు. పశ్చిమాసియా యుద్ధంతో ప్రపంచమంతా వణుకుతోంది. అమెరికా, ఇజ్రాయిల్ ఆయుధ బలంతో ఇరాన్‌ను ధ్వంసం చేయడం ద్వారా ప్రపంచంలోని మారుమూల పల్లె కూడా ప్రభావితం అవుతోంది. మనవద్ద గ్యాస్, ఇంధన కొరతలను ఎదుర్కొంటున్నాం. ఇదేమీ మోడీ తెచ్చుకున్న విపత్తు కాదు. లేదా కావాలని కోరుకున్నదీ కాదు. అధికారంలో కాంగ్రెస్ ఉండివుంటే ఇంతకన్నా దారుణంగా ఉండేది. ఎందుకంటే బిజెపి అధికారంలోకి వచ్చిన తరవాతనే క్రూడాయిల్ దిగుమతి పెరిగింది. ఇంధన సామర్థ్యం పెరిగింది. దేశంలో రిఫనరీల సామర్థ్యం పెంచి వ్యాపారం చేసుకునే స్థాయికి ఎదగింది. గ్యాస్ అందరికీ అందుబాటులోకి వచ్చింది. మారుమూల పల్లెలకు సైతం గ్యాస్ చేరుతోంది. ఇతర దేశాలకు కూడా ఇంధనం సరఫరా చేసే స్థాయికి భారత్ ఎదిగింది. వివిధ దేశాలతో సత్సంబంధాలే ఇందుకు నిదర్శనం. ఇంత సంక్షోభంలోనూ ఇరాన్ మనపట్ల సానుకూలంగా ఉందంటే, మనం అనుసరిస్తున్న విదేశాంగ విధానమే కారణం. రాహుల్ చెప్పటినట్లు నడుచుకుంటే దేశం ఏనాడో భ్రష్టు పట్టిపోయేది. ఇకపోతే ఈ సంక్షోభంలోనూ మనం బంగ్లాదేశ్‌కు ఇంధనం సరఫరా చేయగలి గాం. అయితే ఇవేవీ గమనించకుండా పార్లమెంటులో రాహుల్ చేసిన ప్రసంగం చిన్నపిల్లవాడికన్నా అధ్వాన్నంగా ఉంది. విపక్షనేతకు సమస్యలు, పరిస్థితులు తెలిసి ఉండాలి. కానీ దేశంలో ప్రస్తుతం నెలకొన్న వంట గ్యాస్ కొరతకు, ఎప్‌స్టిన్ ఫైల్స్‌లో పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి పేరు ఉండడానికి సంబంధం ఉందంటూ విపక్షనేత రాహుల్ గాంధీ లోక్‌సభలో గురువారం చేసిన ఆరోపణలు ఆయన అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. రాజకీయ పరిపక్వత లేని నేత విపక్ష నేతగా ఉన్నందుకు సిగ్గుపడాలి.

పశ్చిమాసియా లో జరుగుతున్న యుద్ధం కారణంగా వంట గ్యాస్ కొరత ఏర్పడింది. అయినా కేంద్రం దానిని మానిటర్ చేస్తోంది. ఇంధన భద్రతపై ప్రభుత్వం రాజీ పడినందువల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని రాహుల్ చేసిన విమర్శలు దేశం పట్ల ఆయనకున్న అవగాహన ఇదేనని అర్థం చేసుకోవాలి. దేశ ఇంధన అవసరాలపై అమెరికా ఆంక్షలు విధించే స్థితికి తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. మనం ఆయిల్‌ను ఎవరి నుంచి కొనుగోలు చేయాలి, గ్యాస్‌ను ఎక్కడి నుంచి తీసుకురావాలి అన్న నిర్ణయాలను అమెరికాకు విడిచిపెట్టాం అనడంలో అర్థం లేదు. విదేశాల నుంచి వాణిజ్యానికి కూడా కొన్ని పరిమితులు ఉంటాయి. రష్యా నుంచి ఆయిల్ కొనాలా, వద్దా అన్నది కూడా వాణిజ్య ఒపపందాలకు ముడిపడి ఉన్న అంశం. ఈ మాత్రం తెలియని వ్యక్తి విపక్ష నేతగా ఎలా ఉంటున్నారో ప్రజలు తెలుసుకోవాలి. ఇకపోతే మాట్లాడేదంతా మాట్లాడిన అన్నా చెల్లెళ్లు రాహుల్, ప్రియాంకలు ప్రభుత్వం సమాధానం ఇచ్చే వరకు వేచి చూడకుండా సభ నుంచి నిష్క్రమించారు. ఇది చాలు..వారు ఎంత చిత్తశుద్ధిగా ఉన్నారో తెలియడానికి. బయటకు వెళ్లి ధర్నాలు చేయడం తప్ప రాహుల్‌కు తెలిసిందేమీ లేదు. ఇదంతా ఒక ఎత్తయితే ఇరాన్ మన దేశం పట్ల చాలా సానుకూలంగా ఉండడంతో తొలి చమురు నౌక భారత్ చేరుకోగలిగింది. అలాగే రష్యా నుంచి మనం ఇంధన దిగుమతులకు అమెరికా తలూపింది. ఇవన్నీ కూడా విదేశాంగ నీతిలో ఓ భాగం. ఇకపోతే ఈ యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో తెలియదు. అందువల్ల దేశంలో ఉన్న ఇంధన వనరులను జాగ్రత్తగా వాడుకోవాల్సిందే. తమ దేశంపై అమెరికా, ఇజ్రాయిల్ అక్రమంగా సాగిస్తున్న యుద్ధానికి సహకరిస్తున్న స్థావరాలను మూసివేయల్సిందిగా పొరుగున గల గల్ఫ్ అరబ్ దేశాలను ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ముజ్తబా ఖమేనీ కోరారు. లేనిపక్షంలో వాటిపై దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఇరాన్ సుప్రీంనేతగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమంపై తీవ్రంగానే స్పందించారు. పూర్తిగా సాధించేవరకు ప్రతీకారానికి ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. కీలకమైన హోర్మూజ్ జలసంధిని గురువారం కూడా మూసివేయాలని ఆదేశించారు. ఇంత జరుగుతున్న ట్రంప్ ఇంకా తన వంకర బుద్ధిని మార్చుకోవడం లేదు. ముడి చమురు ధరల కన్నా కూడా ఇస్లామిక్ రిపబ్లిక్ 'దుష్ట సామ్రాజ్యాన్ని' నిలువరించడమే తమకు మరింత ముఖ్యమని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆయన దుర్మార్గాన్ని బయటపెడుతున్నాయి. చమురు ద్వారా లాభాలు ఆర్జించడం కన్నా ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకోకుండా అడ్డుకోవాలన్నదే ప్రాధాన్యత అని చెప్పారు. ఇరాన్ అణుశక్తిని సమకూర్చుకోవడాన్ని అనుమతించేది లేదంటూ వ్యాఖ్యానించారు. 'పని పూర్తి చేయాలని' అమెరికా కృతనిశ్చయంతో ఉన్నదని ట్రంప్ తెలిపారు. యుద్ధంలో సమర్థవంతంగా విజయాన్ని సాధించామని, అయినప్పటికీ సైనిక చర్యలు కొనసాగుతాయని ఆయన అన్నారు. అయితే తాను ఎప్పుడు అనుకుంటే అప్పుడే యుద్ధం ముగుస్తుం దంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనను ఇరాన్ తిప్పికొట్టింది. యుద్ధం ముగింపుపై నిర్ణయం తీసుకోవాల్సింది తామేనని స్పష్టం చేసింది. యుద్ధాన్ని ముగించేందుకు మూడు షరతులు విధించింది. ఇరాన్ సార్వభౌమాధికారాన్ని, చట్టబద్ధమైన హక్కులను గుర్తించాలని, నష్టపరిహారం చెల్లించా లని, భవిష్యత్తులో ఎలాంటి దురాక్రమణలు జరగకుండా అంతర్జాతీయ సమాజం హామీ ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఆ మూడు షరతులు నెరవేరుస్తామని హామీ ఇస్తేనే యుద్ధాన్ని ముగిస్తామని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అందువల్ల ఇప్పట్లో అ కుంపటి చల్లారదని తేలిపోయింది. మనవరకు మనం ఇంధన అవసరాలు తీర్చుకోవడం ముఖ్యం. దేశంలో ఇంధన సంక్షోభ పెచ్చరిల్లుతున్న సమయంలో భారత్‌కు పెద్ద ఊరట లభించింది. భారత్ పతాకంతో ఉన్న నౌకలను హర్మూజ్ జలసంధిని దాటేందుకు ఇరాన్ అనుమతించింది. భారత్, ఇరాన్ విదేశాంగ మంత్రులు జైశంకర్, అబ్బాస్ అరాగ్చీ ఫోన్లో మాట్లాడిన అనంతరం మన దేశానికి ఈ ఉపశమనం దక్కింది. పుష్పక్, పరిమళ్ అనే రెండు భారతీయ నౌకలు క్షేమంగా హర్మూజ్ జలసంధిని దాటాయి. ఇంకా ఇలాంటి ప్రయత్నాలు ఉండనున్నాయి.

# ఇరాన్ వ్యూహాత్మక అడుగులు



**అమెరికాపై పట్టుకు వేగంగా కదులుతున్న పావులు**

**గల్ఫ్ దేశాలకు ప్రాణసంకటంగా ఇరాన్ దాడులు**

**న్యూఢిల్లీ,మార్చి13:** అమెరికా, ఇజ్రాయిల్ కలసి చేస్తున్న యుద్ధంతో ఇప్పుడు ప్రపంచం యావత్తూ అతలాకుతలం అవుతోంది. ప్రధానంగా ఇంధన సంక్షోభంలోకి నెట్టబడ్డాయి. ఈ యుద్ధం నుంచి వెన్నక్కి తగ్గలేక, ముందుకు వెళ్లలేక గింజుకుంటున్నాయి. ఈ యుద్ధంతో ఇజ్రాయిల్ పెద్దగా నష్టపోకున్నా, అమెరికా మాత్రం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. అలాగే ఇరాన్‌ను దెబ్బతీయాలన్న లక్ష్యం నెరవేరలేదు. అంతేగాకుండా ప్రజల మద్దతుతో ఇరాన్ మరింత బలంగా దాడులను తిప్పికొట్టడానికి సిద్ధం అవుతోంది. ఇది ఓ రకంగా అమెరికాకు పెద్ద నష్టం కానుంది. రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం చేసి కాళ్లూచేతులు కాల్చుకుంటోంది. ఇప్పుడు అమెరికాదీ అదే పరిస్థితి. ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ముజ్తబా ఖమేనీ ప్రస్తుత హెచ్చరికలు అమెరికాకు గుణపాఠం కావాలి. అమెరికా, ఇజ్రాయెల్... ఇరాన్‌ల మధ్య యుద్ధం తీవ్రస్థాయి ప్రాదేశిక రాజకీయ సంక్షోభంగా మారింది. ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకూ, సముద్ర రవాణా మార్గాలకూ, అంతర్జాతీయ ఇంధన మార్కెట్లకూ విస్తరించడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధ వద్ద ఇరాన్ పట్టుతో ప్రపంచ దేశాలకు గమ్యం లేకుండా పోయింది. ఈ పరిస్థితిని అమెరికా అర్థం చేసుకునే స్థితిలో లేదు. ఇరాన్ అధినాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీని అమెరికా, ఇజ్రాయెల్‌లు హతమార్చడం ద్వారా ప్రత్యర్థి దేశపు బలాన్ని అంచనా వేయలేక పోయారు. అధినేతను తొలగిస్తే ఆ దేశాన్ని లొంగదీసుకోవాలన్న ఎత్తుగడలు దెబ్బతిన్నాయి. తమ అధినాయకుడి మరణం లేదా బలిదానం షియా వర్గాన్ని మరింత భీకర ప్రతిఘటనకు పురిగొల్పుతుంది. తమ అధినేత మరణం ప్రజల్లో ప్రతీకారేచ్ఛను పెంచుతుంది. దేశాన్ని బలహీనపరచే బదులు ప్రభుత్వానికి ప్రజల మద్దతును మరింత విస్తృతం చేస్తుంది. సైనిక దాడుల్లో సాధారణ పౌరులు మరణించడం ద్వారా అమెరికా తలనొప్పులు తెచ్చుకుంది. పలుప్రాంతాల్లో ప్రజాగ్రహాన్ని పెంచుతోంది. బాధితుల వివరాలు సామాజిక మాధ్యమాల్లో, పత్రికలూ టీవీ ఛానళ్లలో వేగంగా ప్రసారమవుతూ అంతర్జాతీయ ప్రజాభిప్రాయాన్నీ, దౌత్య సంబంధాలనూ ప్రభావితం చేస్తున్నాయి. మరోవైపు, తనపై అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడికి సహకరించిన ఇతర గల్ఫ్ దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులు చేపట్టింది. ఖతార్, బహ్రెయిన్, కువైట్ తదితరాలపైనా... ముఖ్యంగా అక్కడి అమెరికా సైనిక స్థావరాలపైనా డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. ఇరాన్ నేరుగా అమెరికా భూభాగంపై దాడి చేయలేక పోవచ్చు కానీ, పశ్చిమాసియాలోని అమెరికా సైనిక వసతులను కకావికలం చేయగలదు. అందుకనే గల్ఫ్ దేశాలు ఇప్పుడు సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. ఇలా జరుగుతందని అమెరికా ఊహించకపోవడం కూడా యుద్ధ వైఫల్యంగానే భావించాలి. ఓ రకంగా ఇరాన్ తెలివిగా అమెరికాను దెబ్బతీస్తోంది. అనేక గల్ఫ్ దేశాలు తమ విధానాలకు అనుగుణంగా అగ్రరాజ్య స్థావరాలకు ఆతిథ్యమిస్తున్నాయి. ఈ స్థావరాలు పశ్చిమాసియా అంతటా నిఘా కార్యకలాపాలు, నౌకాదళ మోహరింపులు, యుద్ధ విమానాల ప్రయాణాలకు వీలుకల్పిస్తున్నాయి. ప్రస్తుత యుద్ధంలో ఈ స్థావరాలపై ఇరాన్ గురిపెట్టడం ద్వారా అమెరికాను దెబ్బ కొట్టడంలో కృతకృత్యమయ్యిందనే చెప్పాలి. అందుకే ఇరాన్‌పై దాడి ద్వారా అమెరికా సాధించింది సున్నాయే కాక, ఈ యుద్ధంలో విజేత ఇరాన్ అనే చెప్పాలి. ఈ క్రమంలో తటస్థంగా ఉండాలని భావించిన దేశాలు కూడా ఇప్పుడు యుద్ధంలో ఇరుక్కుపోయే పరిస్థితి ఏర్పడింది. ఇంధన సరఫరా గొలుసులకు కేంద్రమైన పశ్చిమాసియా మొదటి నుంచీ అగ్రరాజ్యాల పోటీకి వేదికగా ఉంది. రష్యా, చైనాలకు ఇరాన్‌తో వ్యూహాత్మక సంబంధాలున్నాయి. అవి నేరుగా జోక్యం చేసుకోకున్నా- దౌత్య, ఆర్థిక మద్దతుతో ప్రభావితం చేస్తున్నాయి. హర్మూజ్ జలసంధి ఇరాన్ అదుపులో ఉండటం ఆ దేశానికి వ్యూహాత్మక బలంగా చూడాలి. అదే తమ ట్రంప్ కార్డు అని ఇరాన్ నూతన అధినేత కూడా వ్యాఖ్యానించారు. ఇకపోతే గల్ఫ్ పరిణామాలు భారతదేశంపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతున్నాయి. ఇండియా ముడి చమురు కోసం పశ్చిమాసియాపైనే ఎక్కువగా ఆధారపడుతోంది. హర్మూజ్ జలసంధి ద్వారా నౌకల రాకపోకలకు అంతరాయం కలగడంతో అది భారతదేశ ఇంధన భద్రతను, ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తోంది.

# రష్యా నుంచి చమురు కొనుగోళ్లు





**భారత్‌కు అనమతించిన అమెరికా వాణిజ్య శాఖ**

**ఇందన సంక్షోభానికి తెరదించే యత్నంగా వెల్లడి**

**వాషింగ్టన్,మార్చి13:** ఇరాన్ – ఇజ్రాయెల్, అమెరికాల ఉద్రిక్తతల నేపథ్యంలో తీవ్ర ఇంధన సంక్షోభం ఎదుర్కొంటున్న వేళ ప్రపంచ దేశాలకు కాస్త ఉపశమనం లభించింది. రష్యా చమురు కొనుగోలుకు స్వల్పకాలికంగా అనుమతినిస్తూ అమెరికా ఉత్తర్వులు జారీ చేసింది. సముద్రంలో నిలిచిపోయిన చమురును కొనుగోలు చేసేందుకు ఏప్రిల్ 11 వరకు అవకాశం కల్పించింది. ఇరాన్ – ఇజ్రాయెల్ మధ్య యుద్ధం కారణంగా ప్రపంచ ఇంధన మార్కెట్లో నెలకొన్న అనిశ్చితిని తొలగించేందుకు అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యుడికి భారంగా మారుతున్న తరణంలో గ్లోబల్ ఎనర్జీ మార్కెట్‌లో స్థిరత్వాన్ని తీసుకు రావడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్టు అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 'ప్రపంచ ఇంధన మార్కెట్‌లో స్థిరత్వాన్ని పెంపొందించడం, ధరలను అదుపులో ఉంచేందుకే ట్రంప్ ఈ నిర్ణయాత్మక చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతానికి సముద్రంలో నిలిచిపోయిన చమురు రవాణాకు మాత్రమే ఈ అనుమతులు వర్తిస్తాయి' అని బెసెంట్ స్పష్టం చేశారు. రష్యాపై ఆంక్షలు అమల్లో ఉన్నప్పటి కీ అమెరికా తాత్కాలిక సడలింపులతో పుతిన్ ప్రభుత్వానికి పెద్దగా ఆర్థిక ప్రయోజనం ఉండదని బెసెంట్ అన్నారు. రష్యాకు వచ్చే ఆదాయంలో అధిక భాగం చమురు వెలికితీసే సమయంలోనే పన్నుల రూపంలో అందుతుందని, ఇప్పుడు రవాణాలో ఉన్న చమురు అమ్మకం వల్ల వారికి అదనపు ప్రయోజనమేమీ ఉండదని ఆయన వివరించారు. ఈ నిర్ణయం వల్ల స్వల్పకాలికంగా ధరలు పెరిగినా.. దీర్ఘకాలంలో అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఇది ఎంతో మేలుచేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే.. తాజా సడలింపులతో మార్చి 12 నాటికి నౌకల్లో లోడ్ అయిన రష్యా ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులను ఏప్రిల్ 11 వరకు విక్రయించుకోవచ్చు. గతంలో అమెరికా ఆంక్షలు విధించిన రష్యన్ సంస్థల నుంచి ఉత్పత్తైన చమురును కూడా ఇప్పుడు కొనుగోలు చేసుకోవచ్చు. ఇకపోతే ప్రపంచ దేశాల్లో ఇంధన సంక్షోభం తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో భారత్‌కు ఇరాన్ ఉపశమనం కలిగించింది. భారతీయ ట్యాంకర్లను హోర్ముజ్ జలసంధి గుండా వెళ్లేందుకు అనుమతించింది. భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుబ్రమణ్యం జైశంకర్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ మధ్య జరిగిన చర్చల అనంతరం.. భారత జెండాలు కలిగిన నౌకలకు టెహ్రాన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు పలు మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ పరిణామంతో అమెరికా, ఇజ్రాయెల్, ఐరోపా దేశాలకు చెందిన నౌకలు ఆంక్షలు ఎదుర్కుంటున్నప్పటికీ.. పుష్పక్, పరిమళ్ అనే రెండు భారతీయ ట్యాంకర్లు వ్యూహాత్మకంగా హోర్ముజ్ జలసంధిని దాటినట్టు పేర్కొన్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ ప్రయోజనాలకు సంబంధంలేని నౌకలకు మాత్రం ఆంక్షల నుంచి సడలింపునిచ్చింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ప్రారంభమైన తర్వాత తొలిసారిగా భారతీయ నౌకలు జలమార్గం గుండా సురక్షితంగా ప్రయాణించడం విశేషం.

# రాయికల్ పట్టణ గుడేటి రెడ్డి సంఘం లో 36 మందికి సీఎం సహాయం




**చెక్కులు పంపిణీ రాయికల్ :**రాయికల్ పట్టణ గుడేటి రెడ్డి సంఘం లో 36 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 14 లక్షల 36 వేల రూపాయల విలువగల చెక్కులను,15 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 15 లక్షల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్ లబ్ధిదారులకు చెక్కులను మరియుగల్ఫ్ లో మరణించిన రాయికల్ కి చెందిన తోట ధర్మయ్య ,, అల్లీపూర్ గ్రామానికి చెందిన దాసరి రమేష్ కుటుంబ సభ్యులకు 5 లక్షల చొప్పున మంజూరు పత్రాలు అందజేశారు పట్టణంలో ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్ లో దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన భవిత సెంటర్ ను ప్రారంభించారుఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ

దివ్యాంగులకు మంచి విద్య బోధన కోసం భవిత కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తం గా దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేస్తున్నాయి . దివ్యాంగులు విద్యతో ఏదైనా సాధించవచ్చు. విద్యతో ఆత్మస్థైర్యం పెంపొందుతుంది. దివ్యాంగులకు అన్ని విధాలుగా మరియు ప్రభుత్వ పరంగా అండగా ఉంటాం. గౌరవ జిల్లా మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు సైతం దివ్యాంగులకు అవసరమైన అన్ని పరికరాలు అందించే విధంగా కృషి చేస్తానన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతున్నాయి.గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు 5 లక్షల చొప్పున అందజేయడం గొప్ప కార్యక్రమం. గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది .ఆరోగ్యశ్రీ లో వైద్య సేవలు 10 లక్షల వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెంచడం జరిగింది.

రాయికల్ పట్టణంలో తాగునీటి కల్పనకు నిధులు మంజూరు చేయడం జరిగింది అని స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా చొరవ తీసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని, అర్హులను గుర్తించాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులదేనని అన్నారు.

ఈ కార్యక్రమంలో చైర్మెన్ కట్కం రవీందర్, కమిషనర్ నాగరాజు, ఎంపీడీవో చిరంజీవి,ఎంపిడిఓ సుష్మా,వైస్ చైర్మన్ సౌజన్య శ్రీదర్ రెడ్డి,మాజీ చైర్మెన్ మోర హనుమండ్లు,సీనియర్ నాయకులు రాజి రెడ్డి,ఏనుగు మల్లారెడ్డి,కోల శ్రీనివాస్,రవీందర్ రావు, పడిగేల రవీందర్ రెడ్డి,సురేందర్ నాయక్,బెజ్జంకి మోహన్,శేఖర్ రెడ్డి, అనూపురం శ్రీనివాస్ గౌడ్,మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్,యం ఏ ముఖీద్,తిరుపతి గౌడ్,సర్పంచులు,కౌన్సిలర్ లు,నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# రాయికల్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**ఎమ్మెల్యే కు వినతి రాయికల్ :**రాయికల్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు తెలంగాణ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ ఎన్ ఎఫ్ ఈ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుడుకల రవీందర్ వినతి పత్రం అందజేయడం అందజేశారు.ఇట్టి ఆయన మాట్లాడుతు సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 2011, 2012 వ సంవత్సరాలలో సమగ్ర శిక్ష ప్రాజెక్టు నందు స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ల నియామకాలను రూల్ ఆఫ్ రిజర్వేషన్ మెరిట్ ప్రాతిపాదికన టిటిసి,బిఈడి అర్హతలు ఉన్న అభ్యర్థులను జిల్లా కలెక్టర్ చైర్మన్గా గల ఎంపిక కమిటీ ద్వారా నియామకం చేసినారు. నాటి నుండి నేటి వరకు నా యొక్క విధులను సమర్థవంతంగా నిర్వహి స్తున్నా ము. 13 సెప్టెంబర్ 2023న హనుమకొం డలోని ఏకశి లా పా ర్కు వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు నెల రోజులపాటు చేసిన నిరసన దీక్షలకు మద్దతు తెలుపుతూ అప్పటి టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు మా సమస్యలు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే పరిష్కరిస్తానని ఇచ్చిన హామీ ప్రకారం, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లకు పేస్కేల్ అమలు చేస్తూ, రెగ్యులరైజేషన్ చేయాలని మనవి.

పరిష్కరించవలసిన సమస్యలు :-

1. క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లకు పే స్కేలు (42000 రూపాయలు) అమలు చేయాలి.
2. క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లకు రావణ భత్యం(రూ), ఫోన్ బిల్లులు చెల్లించాలి.
3. ప్రతి క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లకు ఆన్లైన్ డాటా ఎంట్రీ చేయడానికి ట్యాబులు ఇవ్వాలి.
4. నగదు రహిత వైద్య సదుపాయం, హెల్త్ కార్డుల సౌకర్యం కల్పించాలి.
5. విధి నిర్వహణలో మరణించిన క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లకు ఎక్స్ గ్రేషియా 20 లక్షల రూపాయలు, ఫునెరల్ చార్జీలు చెల్లించాలి.
6. ఖాళీగా ఉన్న మరియు పరస్పర అంగీకారంతో జిల్లా, అంతర్ జిల్లాల బదిలీలకు అవకాశం కల్పించాలి.
7. డీఎస్సీ, గురుకుల టీచర్ నియామకాలలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లకు 30% వెయిటేజీ ఇవ్వాలి.
8. అర్హత, ఆసక్తిగల , కేజీబీవీ,లలో లోగా ద్వారా సర్దుబాటు చేయగలరు.
9. భవిష్య నిధి గ్రూప్ ఇన్సూరెన్స్సౌకర్యం కల్పించాలి.
10. మహిళా సి ఆర్ పి

లకు 6 నెలల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలి.విజ్ఞప్తి చేశారు

# పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 దీచీూూ బి ఎన్ ఎస్ ఎస్ అమలు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**పరిగి డివిజన్ :**
జిల్లాలో మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించబడనున్న పదో తరగతి ( ఎస్ ఎస్ సి) పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరఫున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, తెలిపారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జిల్లాలోని మొత్తం 69 పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (పాత సెక్షన్ 144 సిఆర్పిసి ) అమలులో ఉంటుందని ఎస్పీ గారు వెల్లడించారు.ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా చేరడం నిషేధం. అలాగే పరీక్షా కేంద్రాల సమీపంలో ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు లేదా మైకులు, డిజేలతో ఊరేగింపులు నిర్వహించరాదని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు కేంద్రాల సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు మరియు స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు.పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయబడుతుందని, కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని ఎస్పీ గారు తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, బ్లూటూత్ పరికరాలు, నిషేధిత వస్తువులు తీసుకురావడానికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పరీక్షలు రాసే విద్యార్థులందరూ ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఝూూ గారు విద్యార్థులకు "ఆల్ ది బెస్ట్" తెలిపారు.

# ప్రసిద్ధ తెలుగు కవయిత్రి అటటూకూరి మొల్లమాంబ జయంతి వేడుకలు

**-ఘన నివాళులు అర్పించిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు**



**(సిద్దిపేట జిల్లా)మార్చి 13 :**సిద్దిపేట జిల్లా కోహెడ మండలం ఆటూకూరి మొల్ల (మొల్లమాంబ) జయంతి వేడుకలు భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...16వ శతాబ్దపు ప్రసిద్ధ తెలుగు కవయిత్రి,ఈమె సరళమైన, రమణీయమైన శైలిలో 'మొల్ల రామాయణం' రచించారు.కుమ్మరి కులానికి చెందిన ఈమె,కడప జిల్లా గోపవరంలో జన్మించారు.మరియు శ్రీ కృష్ణదేవరాయల కాలానికి చెందిన వారు.మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచిన మొల్ల,తొలి తెలుగు కవయిత్రిగా గుర్తింపు పొందారు.మొల్ల రామాయణం రామాయణాన్ని అతి సరళమైన తెలుగులో రచించారు.పండితుల చేత సైతం ప్రశంసించబడిన 'మొల్ల రామాయణం' చాలా ప్రసిద్ధి చెందింది.నిరుపేద కుమ్మరి (కుమ్మర) కుటుంబంలో జన్మించినా, తన కవితా శక్తితో గొప్ప స్థానాన్ని పొందారు.ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో ఈమె జయంతిని ఘనంగా నిర్వహిస్తారు.తెలుగు సాహిత్య చరిత్రలో మహిళా కవులలో మొల్లమాంబకు అత్యున్నత స్థానం ఉంది.ఈ కార్యక్రమంలో కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు గంగాధర్ రమేష్,జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు వేమ ుల విరస్వామీ,శ్రీనివాస్ నేత,భజన మండలి అధ్యక్షులు శ్రీని వాస్ గుప్తా,తంగళ్లపల్లి రచూరి మల్లేశం,పి. చంద్రయ్య, భూమ య్య,జీ .తిరుపతి ఎస్ రమేష్ శంకర్,సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్ ల సేవలు అభినందనీయం



**రాయికల్ :**రాయికల్ పట్టణంలోని ప్రపంచ టెక్నీషియన్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ విధులు నిర్వహిస్తున్న సంతోష్ గౌడ్ ను సామాజిక సేవకులు బత్తిని నాగరాజు చేతుల మీదుగా ఘనంగా శాలువ తో సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్ ల సేవలు అభినందనీయం అని
రోగా నిర్ధారణ లో ల్యాబ్ టెక్నీషియన్ ల కీలకంగా మారాయి అని అన్నారు
ఈ కార్యక్రమంలో నాయకులు బోద్దులశివ కుమార్, సంజీవ్ రాచకొండ వెంకటేష్, బాపురపు రాజీవ్ తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**- మండల విద్యాధికారి శేఖరర్**



**నారాయణఖేడ్యూస్ :** అండ్ రిపోర్టర్ పెద్ద శంకరంపేట. పెద్ద శంకరంపేట మండలంలో పదవ తరగతి పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేట మండల విద్యాధికారి వెన్ను శేఖర్ శుక్రవారం తెలిపారు. పెద్ద శంకరంపేటలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు.. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 207 మంది విద్యార్థులు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో 220 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కారునట్లు ఆయన వివరించారు. మండలంలో మొత్తం 427 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షకు హాజరుకానున్నారని ఆయన వివరించారు. పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు అరగంట కన్నా ముందే చేరుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

## పరీక్ష కేంద్రాల వద్ద నిబంధనలు పాటించాలి పేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి




**నారాయణఖేడ్ :**
రీజన్ రిపోర్టర్ పెద్ద శంకరంపేట.నేటి నుండి పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ప్రభుత్వనిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం పేట పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధిలో ఎవరు గుంపులుగా భూమి కూడా వద్దని నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షలు రోజులలో మండల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు తప్పనిసరిగా మూసి వేయవలసిందిగా ఆదేశించారు. పోలీస్ శాఖకు సహకరించి అన్ని జిరాక్స్ కేంద్రాల యజమానులు సహకరించాలని పేర్కొన్నారు.

## పోచమ్మ దేవి ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభం





**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్ :** పెద్ద శంకరంపేట పెద్ద శంకరంపేట పట్టణ శివారులోని తిరుమలాపూర్ లో నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవి అమ్మవారి ప్రతిష్ట మహోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు ఆలయ ప్రాంగణంలో గణపతి పూజ. పుణ్యాహవాచనం. పంచగవ్య నిధి రక్షాబంధనం రుత్విక్ వరణం యాగశాల ప్రవేశం తదితర ప్రత్యేక పూజలు వేద బ్రాహ్మణ పండితుల మంత్రచారులతో నిర్వహించారు. ప్రత్యేకంగా హోమం ఆవాహిత దేవత హవనములు జలాధివాసం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈనెల 14వ తేదీన గణపతి పూజ తదితర కార్యక్రమాలు. ఈనెల 15వ తేదీన అమ్మవారి యంత్ర ప్రతిష్ట మహా పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ధర్మకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్తలు విగ్రా శీ సుజాత. విగ్రా శీ. రాజన్ గౌడ్ అధిక సంఖ్యలో భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

- సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన
- అవగాహన కార్యక్రమంలో షీ టీం ఇన్చార్జ్ నర్సింలు




**పరిగి మార్చి 14 :** సైబర్ నేరగాళ్ల పట్ల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన షీటీం కళ బృందం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, వికారాబాద్ జిల్లా బొంరేస్ పేట్, మండలం బొట్లోని తాండ, గిరిజన ఆశ్రమ, పాఠశాలలో విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల, గంజాయి, డ్రగ్స్, వంటి మాదకద్రవ్యాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, డ్రంక్ అండ్ డ్రైవ్, వంటి అంశాలపై షీ టీం కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి షీటీం ఇన్చార్జి నర్సింలు, మాట్లాడుతూ... విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణే ధ్యేయంగా సర్కారు వేర్వేరుగా షీటీం, భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ రెండింటి విధానాలు వేరైనా ఆడపడుచులకు భద్రత, న్యాయం, వైద్యంతో పాటు మానసిక ధైర్యాన్ని అందిస్తున్నాయి. ఆకతాయిల ఆగడాలు, వారి వికృత చేష్టలతో బాధపడుతున్నామని విద్యార్థినులు, యువతులు, మహిళలు ఫిర్యాదు చేస్తే షీటీం బృందాలు మఫ్టీలో రంగంలోకి దిగుతాయి. నిఘా పెట్టి ఆకతాయిలను వలపన్ని పట్టుకుంటారన్నారు. ప్రాంతం,టైమ్? ఇవన్నీ ఫిర్యాదులో తెలియజేస్తే పోలీసులే అన్నీ చూసుకుంటారు. ఆకతాయిల నుంచి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తెలెత్తకుండా చర్యలు చేపడతమని ఆయన తెలిపారు.

**- బాల్య వివాహాలు నేరం**

చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారు. లైంగిక సంపర్కంతో బాటు, గర్భవతులు కావడం, హెచ్.ఐ.వి, రక్త హీనత సోకడానికీ, భగంధరమనే వ్యాధిరావడానికి అవకాశం ఎక్కువ ఉంది. ఈ బాలికలకు హోదా శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, లైంగిక వేధింపులకు గురవుతారు. బాల్య వివాహాలతో చదువు ఆగిపోవడం, వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుంది. లేత వయస్సులో ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయి

**- మత్తు పదార్థాలు హానికరం**

మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేస్తుంది. జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. క్షణికవేశంలో చేసిన పొరపాట్లకు జీవితాంతం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గంజాయికి అలవాటుపడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, సాగు, విక్రయాలను చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృం దం, షీ టీం కళాబృందం, సభ్యులు సావిత్రి, శోభా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.బి.ఐ బ్యాంక్, లో భారీ మోసం

- మహిళా సంఘాల సొమ్ముకు గండి




**పరిగి మార్చి 14 :** ఎస్.బి.ఐ బ్యాంక్, లో భారీ కుంభకోణం, మహిళా సంఘాల సొమ్ముకు గండి, కోటి రూపాయలకు పైగా గోల్మాల్ అయినట్టు మహిళా సంఘాల ఆరోపణలు, ఈ ఘటన వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలంలో చోటుచేసుకుంది. చౌడపూర్ మండలం మరికల్ భారతీయ స్టేట్ బ్యాంక్ ( ఎస్బిఐ) లో వివో, గా పనిచేస్తున్న శ్రీనివాస్, చేతిలో సుమారు 1.50 కోట్లు (ఒక కోటి యాభై లక్షల రూపాయలు ) పైనే గోల్‌మాల్ జరిగినట్లు మహిళా సంఘాలు ఆరోపించారు. చౌడాపూర్ మండలంలో దాదాపు 80 మహిళా సంఘాల గ్రూపుల్లో ఈ మోసం వెలుగుచూసింది. మహిళా సంఘాల సభ్యులకు తెలియకుండానే, వారి సంఘాల పేరు మీద సీసీ, లోన్ల పేరిట వివో శ్రీనివాస్, ఈ భారీ అక్రమాలకు పాల్పడ్డట్టు మహిళా సంఘాలు చెప్పారు. తమకు తెలియకుండానే తమ పేరు మీద లక్షల రూపాయల లావాదేవీలు జరగడంతో మహిళా సంఘాల సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోని, తమకు న్యాయం చేయాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# జనగణన లో ఓబీసీ కాలమ్, ను చేర్చాలి

- కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన
- భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్



**వికారాబాద్ మార్చి 14 :** కేంద్ర ప్రభుత్వం కుల ఆధారిత ఓబీసీ జనాభా గణన కోసం క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నప్పటికీ, జనాభా గణన నోటిఫికేషన్‌లో ఓబీసీ కులాల కోసం కాలమ్ ఇవ్వలేదు. ప్రకటన చేసిన తర్వాత కూడా, ఓబీసీ కులాల కోసం కాలమ్ ఇవ్వకపోవడం ఓబీసీ కి ద్రోహం చేయడమే కాబట్టి, ఈ సంవత్సరం నుండి నిర్వహించబడుతున్న జనాభా గణనలో, ఓబీసీ కులాల కోసం కాలమ్‌ను ప్రవేశపెట్టాలి, వారికీ జనాభా ప్రతిపదికన ప్రాతినిధ్యం ఇవ్వాలని భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పత్లావత్ గోవింద్ నాయక్, డిమాండ్ చేశారు. శుక్రవారం 2011 కి ముందు నియమించబడిన ఉపాధ్యాయులను ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుండి మినహాయించాలని జిల్లా కలెక్టర్, కార్యాలయంలో ని ఇన్వార్డ్ లో వినతిపత్రం సమర్పించారు. అనంతరం గోవింద్ నాయక్, మాట్లాడుతూ.. ఎస్సి, ఎస్టి, ఓబీసీ లకు రక్షణ గా ఉన్న యూజీసీ చట్టం ను దేశ వ్యాప్తంగా అమలు చెయ్యాలి, యూజీసీ ని నియంత్రించడానికి అగ్రవర్ణ బ్రాహ్మణులూ సుప్రీం కోర్టులో అసమర్థమైన రక్షణ కారణంగా దానిపై స్టే ఇవ్వాలని ఆదేశించడం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, లకు ద్రోహం చేయడమే. కాబట్టి, వారికి అనుకూలంగా కఠినమైన యూజీసీ, బిల్, ను అమలు చేయాలని ఆయన అన్నారు. రాజ్యాంగం ఆర్టికల్ 19 ప్రకారం దేశ వ్యాప్తంగా 725 జిల్లాలలో నిరసనలు, ధర్నా నిర్వహించడం జరుగుతున్నది. అందులో భాగంగా వికారాబాద్ జిల్లాలో కలెక్టర్ కార్యాలయంలో మేమరాండం అందించారు. ఈ కార్యక్రమంలో గోర్ బంజారా హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేరేందర్ నాయక్, భారత్ ముక్తి మోర్చా నాయకులు భీమ్లా నాయక్, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఎక్కువ మంది వాడని యూపీఐ ఫీచర్లు ఇవే




ఫోన్ పే, గూగుల్ పే లాంటి యూపీఐ యాప్స్ గురించి తెలియని భారతీయుడు ఉండటంటే అతిశయోక్తి కాదు. చెల్లింపుల రంగంలో ఇది ఒక విప్లవమని ఆర్థిక రంగ నిపుణులు చెబుతారు. అయితే, ఎక్కువ మంది తమ యూపీఐ యాప్స్‌తో క్యూఆర్ కోడ్స్‌ను స్కాన్ చేసి చెల్లింపులు చేస్తారు. యూపీఐలో అందుబాటులో ఉన్న ఇతర ఫీచర్స్‌ను పట్టించుకోరు. జనాలు పెద్దగా వాడని ఈ ఫీచర్స్ ఏమిటో వివరంగా తెలుసుకుందాం.

చిన్న మొత్తాల చెల్లింపుల కోసం యూపీఐ లైట్ ఫీచర్ అందుబాటులో ఉంది. దీని సాయంతో పిన్ లేకుండానే డబ్బులు చెల్లించొచ్చు. ఇది డివైజ్‌లోని వాలెట్‌లా పనిచేస్తుంది. ఇందులో డబ్బును రూ. 5000 వేల వరకూ లోడ్ చేసుకుని మరింత ఈజీగా చెల్లింపులు జరపవచ్చు. నియర్ ఫీల్డ్ కమ్యూనికేషన్ సామర్థ్యం ఉన్న ఫోన్‌లలో టాప్ అండ్ పే ఫీచర్‌ను వినియోగించుకోవచ్చు. దీని ద్వారా మర్చెంట్ డివైజ్ లేదా ఎన్ఎఫ్‌సీ ఉన్న క్యూఆర్ ట్యాగ్‌ను టాప్ చేస్తే స్కానింగ్ లేకుండానే చెల్లింపులు జరిగిపోతాయి. అయితే, ఒక పరిమితి దాటాక మాత్రం పిన్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది.

ఓటీటీ సబ్‌స్క్రిప్షన్‌లు, పెట్టుబడులు, విద్యుత్, నీటి బిల్లుల వంటివి నెలనెలా క్రమం తప్పకుండా చెల్లించేందుకు యూపీఐ ఆటో పే ఫీచర్‌ను వాడుకోవచ్చు. దీనితో ఆటోమేటిక్‌గా బిల్లులు చెల్లించొచ్చు.యూపీఐ ద్వారా చిన్న మొత్తాల్లో అప్పులు తీసుకునే అవకాశం కూడా ఉంది. దీన్ని ప్రీ శాంక్షన్డ్ క్రెడిట్ లైన్స్ అని అంటారు. క్రెడిట్ కార్డు తరహా సౌకర్యాన్ని యూపీఐ వ్యవస్థలో భాగం చేసేలా ఈ క్రెడిట్ ఆన్ యూపీఐ ఫీచర్ అందుబాటులోకి వచ్చింది.ఇక యూపీఐ లైట్‌లోని డబ్బులు అయిపోయినప్పుడల్లా ఆటోమేటిక్‌గా టాపప్ చేసేందుకు యూపీఐ లైట్ ఆటో టాప్‌అప్ ఫీచర్‌ను వాడుకోవచ్చు. ఒక పరిమితికి మించి యూపీఐ లైట్‌లో డబ్బు తగ్గితే ఆటోమేటిక్‌గా బ్యాంక్ అకౌంట్‌నుంచి యూపీఐ లైట్ లోకి డబ్బు బదిలీ అవుతుంది.ఇక యూపీఐ లైట్ ఎక్స్ సాయంతో యూజర్లు ఆఫ్‌లైన్‌లో కూడా డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయొచ్చు. నెట్‌వర్క్ సిగ్నల్స్ తక్కువగా ఉన్న చోట ఇది ఉపయోగపడుతుంది.

# పరీక్ష కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమలు

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్ మార్చి :** పదో తరగతి, పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరఫున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, తెలిపారు. పరీక్షలు నిర్వహించబడినన్ని రోజులు, ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జిల్లాలోని మొత్తం 69 పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్,(పాత సెక్షన్ 144 సిఆర్‌పిసి ) అమలులో ఉంటుందని ఎస్పీ వెల్లడించారు.ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా చేరడం నిషేధం. అలాగే పరీక్షా కేంద్రాల సమీపంలో ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు లేదా మైకులు, డిజేలతో ఊరేగింపులు నిర్వహించరాదని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు కేంద్రాల సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు.

పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బందోబస్త్ ఏర్పాటు చేయబడుతుందని, కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని ఎస్పీ, తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు, నిషేధిత వస్తువులు తీసుకురావడానికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పరీక్షలు రాసే విద్యార్థులందరూ ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, విద్యార్థులకు “ఆల్ ది బెస్ట్” తెలిపారు.

# ద్రాక్ష తినే ముందు ఈ జాగ్రత్తలు తీసుకోండి



ద్రాక్ష తీపిగా, రుచిగా ఉండే పండు. ముఖ్యంగా పిల్లలు ద్రాక్షను ఎంతో ఇష్టంగా తింటారు. అయితే మార్కెట్‌లో లభించే ద్రాక్షపై కొన్నిసార్లు పురుగుమందులు లేదా ఇతర రసాయనాలు ఉండే అవకాశం ఉంటుంది. ద్రాక్ష ఎక్కువకాలం తాజాగా ఉండేందుకు రైతులు లేదా వ్యాపారులు కొన్ని రసాయనాలను ఉపయోగిస్తారు. అందుకే ద్రాక్షను తినే ముందు వాటిని బాగా శుభ్రం చేయడం చాలా ముఖ్యం.ఇటీవల సోషల్ మీడియాలో కూడా ద్రాక్షపై రసాయనాలు ఉన్నట్లు చూపించే కొన్ని వీడియోలు వైరల్ అవుతున్నాయి. నిజానికి ద్రాక్ష త్వరగా పండేందుకు లేదా మంచిగా కనిపించేందుకు కొన్ని చోట్ల రసాయనాలను ఉపయోగిస్తారు.ద్రాక్షలో రసాయనాలుద్రాక్ష సాగు సమయంలో పురుగులను నివారించేందుకు రైతులు పురుగుమందులు పిచికారీ చేస్తారు. అలాగే ద్రాక్ష త్వరగా పాడవకుండా ఉండేందుకు సల్ఫర్ డయాక్సైడ్ వంటివి కూడా ఉపయోగిస్తారు. అందుకే ద్రాక్షను కొనుగోలు చేసిన తర్వాత నేరుగా తినకుండా ముందుగా శుభ్రం చేయడం అవసరం.రసాయనాలు లేదా పురుగుమందులు ఉన్న ద్రాక్షను ఎక్కువగా తింటే ఆరోగ్యానికి హాని కలగవచ్చు. నిపుణుల ప్రకారం అలాంటి ద్రాక్షను తినడం వల్ల జీర్ణ సమస్యలు, ఉబ్బరం లేదా గ్యాస్, అజీర్ణం, కొంతమందిలో అలెర్జీలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలంలో ఇవి నాడీ వ్యవస్థపై కూడా ప్రభావం చూపవచ్చు.

# దేశంలో గ్యాస్ కొరత.. గ్యాస్ ఛార్జీలు వసూలు చేస్తున్న హోటల్స్..



పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచ దేశాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. మరీ ముఖ్యంగా ఇండియాలో ఆయిల్, గ్యాస్, ఎరువుల కొరత తీవ్రతరం అయింది. గ్యాస్ కొరత కారణంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలోనే పెద్ద సంఖ్యలో హోటళ్లు మూతపడుతున్నాయి. సేవలు కొనసాగిస్తున్న కొన్ని హోటళ్లు సాధారణం కంటే ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నాయి. మరికొన్ని ఆహార పదార్థాలతో పాటు గ్యాస్‌కు కూడా అదనంగా ఛార్జీలు వసూలు చేస్తున్నాయి.దేశంలోని ప్రధాన నగరాలైన చెన్నై, బెంగళూరులోని పలు హోటళ్లు గ్యాస్ ఛార్జీలను వసూలు చేస్తున్నాయి. చెన్నైలోని ‘గీరాస్ రెస్టారెంట్’ బిల్లులో ఆహార పదార్థాలతో పాటు గ్యాస్ ఛార్జీలను అదనంగా చేర్చింది. గ్యాస్ ఛార్జీల కింద 9 రూపాయల 52 పైసలు వసూలు చేస్తోంది. బెంగళూరులోని మిస్టర్ ఆంధ్రా మీల్స్ కూడా గ్యాస్ కొరత నేపథ్యంలో గ్యాస్ ఛార్జీలు వసూలు చేస్తోంది. బిల్లులో ఆహార పదార్థాలతో పాటు గ్యాస్ సప్లై ఇష్యూ పేరిట 30 రూపాయలు వసూలు చేస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.గ్యాస్ సిలిండర్ల చోరీ..గ్యాస్ కొరత నేపథ్యంలో కొంతమంది గ్యాస్ సిలిండర్ల దొంగతనాలకు పాల్పడుతున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని చెన్నపట్నంలో వరుసగా గ్యాస్ సిలిండర్లు మాయమవుతున్నాయి. తాజాగా, పట్టణంలోని ఓ కాలనీలో నివసిస్తున్న కుటుంబం ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లింది. ఇదే అదునుగా ఇద్దరు వ్యక్తులు ఆ ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. అర్ధరాత్రి వేళ టూవీలర్‌పై వచ్చిన ఆ ఇద్దరు దుండగులు బయట స్టాండ్‌లో ఉంచిన నిండు గ్యాస్ సిలిండర్‌ను ఎత్తుకెళ్లిపోయారు. బెంగళూరులోనూ ఇలాంటి సంఘటనే ఒకటి చోటుచేసుకుంది. గురువారం అర్ధరాత్రి బైక్‌పై వచ్చిన ఓ వ్యక్తి ఇంట్లోకి చొరబడి గ్యాస్ సిలిండర్ ఎత్తుకెళ్లిపోయాడు.

# సప్త శనివార వ్రత మహాత్యం- ఇలా పూజ చేస్తే మీ కష్టాలన్నీ మటుమాయం!



కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు భక్తులను ఆపదల నుంచి రక్షించే ఆపద్బాంధవుడు, అనాథ రక్షకుడు. అయితే మనం గత జన్మల కర్మల ప్రభావంతో జీవితంలో ఎన్నో కష్టాలు అనుభవిస్తుంటాం. వీటికి కర్మ ఫల దాత అయిన శనీశ్వరుని ప్రభావమే కారణం. కానీ శనీశ్వరుని ప్రభావం మనల్ని బాధించకుండా ఉండాలంటే శ్రీ వేంకటేశ్వరస్వామి ఆశ్రయించాలని స్కంద పురాణంలోని వేంకటాచల మహత్యంలోని వైష్ణవ ఖండంలో వివరించి ఉంది. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి కృప మనపై ఉంటే శని దోషాల ప్రభావం తొలగిపోతుంది. కాబట్టి శ్రీ వేంకటేశ్వరుని కృపతో పాటు శనిదేవుని దోషం పోవాలంటే ఆచరించాల్సిన వ్రతం గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

సప్త శనివార వ్రతాన్ని ఏడు శనివారాల వ్రతమని కూడా అంటారు. శ్రీనివాసుని అనుగ్రహం పొందడానికి ఈ సప్త శనివార వ్రతం ఎంతో విశిష్టమైనది. ఈ వ్రతం గురించిన ప్రస్తావన వేంకటాచల మహత్యంలో ఉంది. ఈ సప్త శనివార వ్రతం ఎలా ఆచరించాలి? ఎప్పుడు ఆచరించాలి? అనే విషయాలు తెలుసుకుందాం.ఏడు శనివారాల వ్రతం ఎప్పుడు ప్రారంభించాలి?ఏడు శనివారాల వ్రతాన్ని శనివారం రోజు ప్రారంభించాలి. శనివారం ఏకాదశి, త్రయోదశి, పూర్ణిమ, మాస శివరాత్రి కానీ కలిసి వచ్చిన రోజుల్లో ఈ వ్రతాన్ని ప్రారంభించడం అత్యంత శుభకరం. అలాగే వ్రతాన్ని ఆరంభించే రోజు శనివారంతో పాటు పుష్యమి, అనురాధ, ఉత్తరాభాద్ర నక్షత్రాలు ఉంటే మంచిది. ఇక శ్రీనివాసుని జన్మ నక్షత్రమైన శ్రవణా నక్షత్రం, శనివారం కలిసి వస్తే ఈ వ్రతాన్ని ఆరంభించడానికి అంతకంటే మంచిరోజు మరొకటి ఉండదు.

ఏడు శనివారాల వ్రతం ఎవరు ఆచరించాలిజ్యోతిష్య శాస్త్రంలో వివరించిన ప్రకారం వ్యక్తిగత జాతకం ప్రకారం ఏలినాటి శని, అర్థాష్టమ శని, అష్టమ శని జరుగుతున్నవారు ఈ వ్రతాన్ని ఆచరించడం ఉత్తమం. అలాగే శని మహర్దశ జరుగుతున్న వారు, శని అంతర్దశ జరుగుతున్న వారు ఈ వ్రతాన్ని ఆచరించడం మంచిది. వయో లింగ భేదం లేకుండా ఏ వయసు వారైనా ఈ వ్రతాన్ని ఆచరించవచ్చు. స్త్రీలు ఇబ్బంది ఉన్న వారాలు విడిచి పెట్టి మిగిలిన వారాల్లో ఆచరించవచ్చు. పురుషులు వ్రతం ఆచరించే ఏడు శనివారాలు క్షవరం చేసుకోకూడదు.

వ్రతవిధానం వ్రతాన్ని ఆచరించే మొదటి శనివారం తెల్లవారక ముందే తల స్నానం చేయాలి. పూజా మందిరాన్ని శుభ్రం చేసుకోవాలి. శనివారం ఉదయం 6 గంటల నుంచి 7 గంటల లోపు ఉదయం పూజ ప్రారంభించాలి. అలాగే సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటలలోపు సాయంత్ర వ్రతం ప్రారంభించాలి. పూజ రెండుపూటలా చేయాల్సి ఉంటుంది. ఉదయం పూజకు స్వామివారికి నువ్వులు, బెల్లంతో తయారు చేసిన చిమ్మిలి ఉండలు నైవేద్యంగా సమర్పించాలి. సాయంత్రం వేళ స్వామివారికి శనగ పిండితో చేసిన 7 లడ్డూలు నైవేద్యంగా సమర్పించాలి. సప్త శనివార వ్రత పూజ విధానంఇంటిలో తూర్పు వైపు ఈశాన్య దిశలో పీట వేసి పసుపు రాసి ముగ్గులు వేసి పసుపు రంగు కండువా పరచి దాని మీద బియ్యం పోయాలి. బియ్యంపై రాగిచెంబు ఉంచి కొబ్బరి కాయను పెట్టి దానికి పసుపు రంగు రవిక గుడ్డను కిరీటంలా పెట్టి కలశ స్థాపన చేయాలి. శ్రీ వేంకటేశ్వర స్వామి, లక్ష్మీదేవి విగ్రహాలను కానీ చిత్రపటాలను కానీ ప్రతిష్ఠించుకోవాలి. కలశమునకు రెండూ వైపుల 2 దీపాలు 7 వత్తులతో చేయాలి. ఆ తర్వాత అగరవత్తులు వెలిగించి సాంబ్రాణి ధూపంగా వేయాలి. స్వామి సమక్షంలో మీ కోరికను సంకల్పం చేసుకుని ఒక పసుపు రంగుల వస్త్రంలో 11 రూపాయలు ముడుపు కట్టుకోవాలి. ఈ ముడుపును స్వామి పాదాల వద్ద ఉంచి పూజించాలి.

ఈ స్తోత్రాలు పఠించాలి

ముందుగా శ్రీ వేంకటేశ్వర స్వామి సుప్రభాతం, అష్టోత్తర శతనామావళి, గోవిందనామాలు వంటి వాటిని పఠించాలి. బ్రహ్మాండ పురాణం లోని శ్రీ వేంకటేశ్వర స్తోత్రాన్ని పఠించాలి. చివరగా శ్రీనివాస మంగళాశాసనం చదువుతూ దీపారాధన హారతి ఇవ్వాలి. పూజ పూర్తయ్యాక నువ్వుల ఉండలు, బూందీ లడ్డులు నైవేద్యంగా సమర్పించాలి. ఆ తర్వాత శని ధ్యాన శ్లోకము 19 సార్లు, శని స్తోత్రము ఒకసారి, శని సప్త నామావళి 7 సార్లు పారాయణం చేయాలి.

పూజ అనంతరం 7 శనివారాలు ఒక్కో వారం ఒక్కో అతిథి చొప్పున ఏడు మంది అతిథులను స్వామి వారి సప్త గిరులైన అంజనాద్రి, వృషభాద్రి, శేషాద్రి, నారాయణాద్రి, గరుడాద్రి, నీలాద్రి, వేంకటాద్రిగా భావించి భోజనానికి ఆహ్వానించాలి. ఇలా 7 శనివారాలు పూర్తయిన తర్వాత తిరుమలకు వెళ్లి శ్రీనివాసుని దర్శించి పూజ ఆరంభ సమయంలో కట్టిన ముడుపును హుండీలో వేయాలి. మగవారు అయితే స్వామికి తలనీలాలు సమర్పించడం శుభప్రదం.పూజ సమయంలో ఈ నియమాలు తప్పనిసరి7 శనివారాల వ్రతం చేస్తున్న సమయంలో తులసి మాల ధరించాలి. పగలు నిద్ర పోవడం, మధ్యాహ్నం భోజనం చేయడం నిషిద్ధం. శ్రీవారి తిరునామం నుదుటి మీద తప్పక ఉండాలి. సాయంత్రం వ్రతం కాగానే ఒక అతిథిని పిలిచి అరటి ఆకులో భోజనం పెట్టాలి. ఏడు శనివారాలు ఇంట్లో వ్రతం చేసిన తర్వాత 7 వ్రత పుస్తకాలు ఏడు మంది స్త్రీలకు పసుపు కుంకుమ, దక్షిణ తాంబూలాలు సమర్పించాలి. భక్తిశ్రద్ధలతో ఈ ఏడు శనివారాలు వ్రతాన్ని ఆచరిస్తే శ్రీనివాసుని అనుగ్రహంతో కొండంత కష్టాలైనా దూది పింజల్లా తేలిపోతాయి. మనం కూడా ఈ ఏడు శనివారాలు వ్రతాన్ని ఆచరిద్దాం. శ్రీనివాసుని అనుగ్రహాన్ని పొందుదాం.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.


# సంతాన భాగ్యం ప్రసాదించే 'పుత్ర గణపతి వ్రతం' - దీనిని ఎప్పుడు, ఎలా చేయాలంటే



హిందూ సంప్రదాయంలో నోములు వ్రతాలు ఒక భాగం. ఈ వ్రతాలలో ముఖ్యంగా వివాహం, సంతానం, దారిద్ర్య నివారణ కోసమని పలు రకాలుగా ఉంటాయి. మానవాళి ఎదుర్కొనే అనేక సమస్యలకు పరిష్కారంగా మన పురాణాలు ఎన్నో నోములు, వ్రతాలు సూచించాయి. వాటిలో 'పుత్ర గణపతి' వ్రతం కూడా ఒకటి. ఈ వ్రతం పేరులోనే ఇది పుత్ర సంతానం భాగ్యాన్ని ప్రసాదించే వ్రతమని అర్ధమవుతోంది. ఈ సందర్భంగా పూర్వం ఈ వ్రతాన్ని ఎవరు ఆచరించారు? పుత్ర గణపతి వ్రతం ఎప్పుడు ఆచరించాలి? ఈ వ్రత విధానం ఏమిటి? వ్రత ఫలం ఎలా ఉంటుంది అనే ఆసక్తికర విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.పుత్ర గణపతి వ్రతం ఎప్పుడు ఆచరించాలి?

ఫాల్గుణ శుద్ధ చతుర్థి రోజు ఈ పుత్ర గణపతి వ్రతాన్ని ఆచరించాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 21, శనివారం ఫాల్గుణ శుద్ధ చతుర్థి కాబట్టి ఈ రోజునే పుత్ర గణపతి వ్రతాన్ని ఆచరించాలని పంచాంగకర్తలు సూచిస్తున్నారు. వినాయక చవితి పండుగ జరుపుకునే భాద్రపద శుద్ధ చవితి వినాయకునికి ఎంత ప్రీతికరమో అలాగే ఫాల్గుణ శుద్ధ చవితి కూడా ప్రీతికరమని శాస్త్రాలు చెబుతున్నాయి. అందుకే ఈ రోజు పుత్ర గణపతి వ్రతం ఆచరిస్తే గణపతి అనుగ్రహంతో తప్పకుండా పుత్ర సంతానం పొందవచ్చునని పురాణాలు చెబుతున్నాయి.పుత్ర గణపతి వ్రతం విశిష్టతపూర్వం మన దేశంలో రాచరిక వ్యవస్థ బలంగా న్న రోజుల్లో రాజులు తమ తర్వాత రాజ్యాన్ని పాలించేందుకు వారసులు ఉండాలని భావించేవారు. ఎంతమంది సంతానం ఉన్న పుత్రుడు లేకపోవడం వెలితిగా ఉండేది. అందుకే రాజులు పుత్ర సంతానం కోసం పుత్రకామేష్టి యాగం వంటివి కూడా చేసేవారు. దశరథ మహారాజు కూడా పుత్రకామేష్టి యాగం చేయడం వల్లనే రామలక్ష్మణ, భరత శత్రుఘ్నులనే నలుగురు పుత్రులను పొందాడు. అయితే రాచరిక వ్యవస్థ నశించినప్పటికీ తల్లిదండ్రులు వృద్ధాప్యంలో తమ బాగోగులు చూసుకోవడానికి పుత్రుడు ఉండాలని భావించేవారు. అలా పుత్ర సంతానం కోరుకునే వారికి ఈ పుత్ర గణపతి వ్రతం కొంగు బంగారం వంటిదని శాస్త్ర వచనం.పురాణ ప్రాశస్త్యమహేశ్వరుడు గజాననుని శిరస్సు వినాయకునికి అమర్చినప్పుడు సకల దేవతలు ఆ లంబోదరుని ముక్తకంఠంతో స్తుతించారంట! అప్పుడు ఆ ఉమా దేవి 'ఈరోజు దేవతలు స్తుతించిన ఈ స్తోత్రంతో ఫాల్గుణ శుద్ధ చతుర్థి రోజు గౌరీ సమేత వినాయకుని పూజించడం సర్వ శ్రేష్ఠమని పేర్కొనింది. అంతేకాకుండా ఈ రోజు నువ్వులు, బెల్లం వినాయకునికి నివేదించి వాటిని ప్రసాదంగా స్వీకరించిన వారికి శక్తియుక్తులు, బుద్ధి బలం కలిగిన పుత్ర సంతానం కలుగుతుంది' అని పార్వతి వరం ఇచ్చినట్లుగా వరాహ పురాణంలో వివరించి ఉంది. పూర్వం డుండి అనే కాశీరాజు ఈ వ్రతాన్ని ఆచరించి సత్ఫలితాలు పొందాడని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఇంతటి మహిమాన్వితమైన ఈ వ్రతాన్ని ఎలా ఆచరించాలో ఇప్పుడు చూద్దాం.పుత్ర గణపతి వ్రత విధానంఫాల్గుణ శుద్ధ చవితి రోజు సూర్యోదయం తోనే నిద్ర లేచి తలారా స్నానం చేసి శుచియై తెలుపు రంగు వస్త్రాలు ధరించాలి. ఇంటి గడపకు పసుపు రాసి కుంకుమ బొట్లు పెట్టాలి. ఇంటి ప్రధాన ద్వారానికి ఉన్న గుమ్మానికి మామిడి తోరణాలతో, పూలమాలలతో అలంకరించాలి. పూజామందిరంలో ఒక పీటపై ముందుగా కలశస్థాపన చేయాలి. అనంతరం గణపతి ప్రతిమను పారిజాత పూలతో, జిల్లేడు పూల మాలతో అలంకరించాలి. వినాయకుని పాదాల చెంత గరికెను ఉంచాలి. ముందుగా దీపారాధన చేసి వినాయకునికి షోడశోపచార పూజలు చేయాలి. అనంతరం అష్టోత్తర శత నామాలతో గణేశుని అర్చించాలి. కుడుములు, ఉండ్రాళ్లు, మోదకాలు, గారెలు, వడపప్పు, పానకం వంటి ప్రసాదాలు వినాయకునికి నివేదించాలి. అనంతరం గణేశుని మంగళహారతులు పాడుతూ కర్పూర నీరాజనం ఇవ్వాలి.వ్రత కథపూజ పూర్తయ్యాక భక్తిశ్రద్ధలతో పుత్ర గణపతి వ్రత కథను చదువుకుని పుత్ర సంతానం భాగ్యం కలిగించమని వినాయకుని ప్రార్థిస్తూ పూజాక్షితలను శిరస్సున ధరించాలి. ఈ రోజంతా ఉపవాసం ఉండాలి. సాయంత్రం తిరిగి స్నానం చేసి శుచిగా వినాయకుని పూజించి, చంద్ర దర్శనం తరువాత భోజనం చేసి ఉపవాసాన్ని విరమించాలి. ఈ విధంగా భక్తిశ్రద్ధలతో పుత్ర గణపతి వ్రతాన్ని ఆచరించిన వారు గణేశుని అనుగ్రహంతో సంవత్సరం తిరిగేలోపు పుత్ర సంతానాన్ని పొందుతారని శాస్త్రవచనం.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# సుప్రీంకోర్టు మొట్టికాయల ఎఫెక్ట్ : భారత్‌పై అమెరికా సుంకం 10 శాతానికి డౌన్



ప్రపంచ దేశాలపై ఏకపక్షంగా సుంకాలను బాదిన వ్యవహారంలో అమెరికా సుప్రీంకోర్టు శుక్రవారం మొట్టికాయలు వేయడంతో ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ దిద్దుబాటు చర్యలను మొదలుపెట్టారు. తాజాగా శనివారం ఆయన మరో కొత్త ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను జారీ చేశారు. అమెరికా వాణిజ్య చట్టం–1974లోని సెక్షన్ 122 ప్రకారం ప్రపంచ దేశాలపై 10 శాతం సుంకాలను విధిస్తానని కొత్త ఆర్డర్‌లో ట్రంప్ వెల్లడించారు. దీంతో భారత్‌పై అమెరికా విధిస్తున్న 18 శాతం దిగుమతి సుంకం కాస్తా 10 శాతానికి తగ్గనుంది. ప్రపంచ దేశాలపై విధించిన సుంకాలను తగ్గించే కొత్త ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేసిన అనంతరం సోషల్ మీడియా వేదికగా ట్రంప్ ఒక పోస్ట్ పెట్టారు. సుంకాలను తగ్గించే తన ఆర్డర్ దాదాపుగా వెంటనే అమల్లోకి వస్తుందని ఆయన వెల్లడించారు.భారతే మాకు సుంకాలను చెల్లిస్తుంది మేం చెల్లించం : ట్రంప్

ప్రపంచ దేశాలపై విధించిన సుంకాలను తగ్గించమని అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు భారత్‌తో మంచి సంబంధాలు ఉన్నాయని ఆయన అన్నారు. భారత్‌తో తమ వాణిజ్యం కొనసాగుతోందని చెప్పారు. భారత్‌తో ఖరారైన ట్రేడ్ డీల్‌పై సుప్రీంకోర్టు తీర్పు ప్రభావం ఉంటుందా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, ఎలాంటి మార్పులూ ఉండవని ట్రంప్ స్పష్టం చేశారు. భారతే తమకు సుంకాలను చెల్లిస్తుందని, తాము భారత్‌కు సుంకాలను కట్టేది లేదన్నారు. గతంలో జరిగిన దానికి రివర్స్‌లో ఇప్పుడు పరిస్థితులు ఉన్నాయని ట్రంప్ వ్యాఖ్యానించారు. అన్ని ప్రపంచ దేశాలతో అమెరికా కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాలు అమల్లోనే ఉంటాయన్నారు. సుంకాలను తగ్గించమనే తీర్పును ఇచ్చిన సుప్రీంకోర్టు న్యాయమూర్తులను చూస్తుంటే సిగ్గేస్తోందని ట్రంప్ తెలిపారు. అమెరికాకు అవసరమైన పనులను చేసే ధైర్యం ఆ జడ్జీలకు లేదన్నారు. అమెరికాను కాపాడుకునేందుకే తాను ప్రపంచ దేశాలపై సుంకాలను పెంచానని ఆయన చెప్పారు. తాను ఇప్పటివరకు పెంచిన సుంకాల కంటే ఇంకా ఎక్కువ సుంకాలను పెంచే అధికారం అమెరికా అధ్యక్షుడికి ఉంటుందని ట్రంప్ కామెంట్ చేశారు.ఫిబ్రవరి 24 నుంచి ఆర్డర్ అమల్లోకి

'ప్రపంచ దేశాలపై అమెరికా ప్రభుత్వం తగ్గించిన దిగుమతి సుంకాలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి 150 రోజుల పాటు అమల్లో ఉంటాయి. ఫార్మా ఉత్పత్తులు, అమెరికాకు అవసరమైన వస్తువులు, సరుకులకు ఈ సుంకాల నుంచి మినహాయింపులు కంటిన్యూ అవుతాయి. అమెరికా – మెక్సికో – కెనడా ఒప్పందంలో భాగంగా అమెరికాలోకి వచ్చే సరుకులకూ మినహాయింపులను కొనసాగిస్తాం' అని పేర్కొంటూ వైట్ హౌస్ ఒక ఫ్యాక్ట్ షీట్‌ను విడుదల చేసింది.10 శాతం సుంకం భారత్‌కూ వర్తిస్తుంది'భారత్ లాంటి వాణిజ్య భాగస్వాములు ఇప్పటికే అమెరికాతో ట్రేడ్ డీల్స్‌ను ఖరారు చేసుకున్నాయి. 18 శాతం దిగుమతి సుంకాన్ని చెల్లించేందుకు గతంలో భారత్ సిద్ధపడినప్పటికీ, ట్రంప్ కొత్తగా ఇచ్చిన 10 శాతం సుంకాల ఆదేశం భారత్‌కూ వర్తిస్తుంది' అని వైట్ హౌస్ తెలిపింది.ట్రేడ్ డీల్‌లో ఖరారైన సుంకాల అమలుకు యోచన

ప్రపంచ దేశాలపై విధించిన సుంకాలను తగ్గించమని అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు భారత్‌తో మంచి సంబంధాలు ఉన్నాయని ఆయన అన్నారు. భారత్‌తో తమ వాణిజ్యం కొనసాగుతోందని చెప్పారు. భారత్‌తో ఖరారైన ట్రేడ్ డీల్‌పై సుప్రీంకోర్టు తీర్పు ప్రభావం ఉంటుందా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, ఎలాంటి మార్పులూ ఉండవని ట్రంప్ స్పష్టం చేశారు. భారతే తమకు సుంకాలను చెల్లిస్తుందని, తాము భారత్‌కు

గత ఏడాది వ్యవధిలో చాలా ప్రపంచ దేశాలతో అమెరికా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుంది. ఇటీవలే భారత్‌తోనూ ట్రేడ్ డీల్‌ను ఖరారు చేసుకుంది. ట్రేడ్ డీల్స్ కుదుర్చుకున్న దేశాలపైనా దిగుమతి సుంకాలను అమెరికా భారీగా పెంచింది. ఫలితంగా భారత్‌పై విధించే దిగుమతి సుంకం 18 శాతానికి చేరింది. అమెరికాతో ట్రేడ్ డీల్ చర్చల వేళ 18 శాతం సుంకాన్ని చెల్లించేందుకు భారత్ అంగీకారం తెలిపింది. ఈ చర్చల సమయంలో ఖరారైన దిగుమతి సుంకాలనే అమలు చేసేందుకు అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను ట్రంప్ ప్రభుత్వం అన్వేషిస్తోందని వైట్ హౌస్ అధికారి ఒకరు తెలిపారు. ఈ దిశగా ప్రస్తుతం కసరత్తు జరుగుతోందని ఆయన చెప్పారు. దీంతో 10 శాతం సుంకాన్ని భారత్‌కు వర్తింపజేసే విషయంలో ట్రంప్ సర్కారు రాబోయే రోజుల్లో యూటర్న్ 150 రోజుల తర్వాత పరిస్థితి మళ్లీ మొదటికొస్తుందా ?ప్రపంచ దేశాలపై విధించే సుంకాన్ని 10 శాతం చేస్తూ ట్రంప్ ఇచ్చిన ఆదేశం 150 రోజుల పాటు అమల్లో ఉంటుంది. ఆ తర్వాత అమెరికా కాంగ్రెస్‌లో ట్రంప్ ఆదేశంపై ఓటింగ్ జరుగుతుంది. ప్రెసిడెంట్ ట్రంప్ కార్యనిర్వాహక ఆదేశం అమలు గడువును పొడిగించే తీర్మానాన్ని అమెరికా కాంగ్రెస్ ఆమోదించాల్సి ఉంటుంది. కాంగ్రెస్ ఆమోదం లభిస్తేనే, ఆ ఆదేశం అమలు కొనసాగుతుంది. లేదంటే, అమెరికా వాణిజ్య లోటును ఎదుర్కొంటోందనే అంశాన్ని బూచిగా చూపించి మళ్లీ ప్రపంచ దేశాలపై సుంకాల బాదుడును ట్రంప్ మొదలుపెట్టే అవకాశాలు ఉంటాయని వాణిజ్యరంగ పరిశీలకులు అంటున్నారు.

# ట్రెండింగ్?లో "బిజినెస్ ఫ్రమ్ హోమ్" - మహిళలకు ఇంటి నుంచే చక్కటి ఆదాయం!





ప్రస్తుత రోజుల్లో చాలా మంది మహిళలు సొంతంగా డబ్బు సంపాదిస్తూ తమ కాళ్ల మీద తాము నిలబడాలని కోరుకుంటుంటారు. ఈ క్రమంలోనే ఇంటి వద్దే ఉంటూ తక్కువ పెట్టుబడితో ఒక మంచి బిజినెస్ స్టార్ట్ చేసి డబ్బు సంపాదించాలని అనుకుంటారు. అలాంటి వారందరూ "బిజినెస్ ఫ్రమ్ హోమ్" గురించి తెలుసుకోవాల్సిందే. మహిళలకు తక్కువ పెట్టుబడితో మంచి ఆదాయం తెచ్చిపెడుతోంది! అసలేంటి ఈ బిజినెస్ ఫ్రమ్ హోమ్? ఇంటి నుంచే డబ్బు సంపాదించడం ఎలా? అన్నది ఇప్పుడు చూద్దాం.మనందరికి 'వర్క్ ఫ్రమ్ హోమ్' గురించి పరిచయమే. అలాంటిదే ఈ "బిజినెస్ ఫ్రమ్ హోమ్". ఇందులో భాగంగా ఇంటి నుంచే తక్కువ పెట్టుబడితో మంచి లాభాలను ఆర్జించవచ్చు. నేటి టెక్నాలజీ యుగంలో ఇది ఒక సరికొత్త ట్రెండ్?గా మారింది. ఈతరం జనాలను చాలా బాగా అట్రాక్ట్ చేస్తుంది. ముఖ్యంగా పెళ్లయిన మహిళలు, కాలేజీకి వెళ్లే అమ్మాయిలు, పిల్లల కోసం తమ కెరియర్?ను మధ్యలోనే ఆపేసిన వాళ్లకు "బిజినెస్ ఫ్రమ్ హోమ్"లో భాగంగా ఇప్పుడు చెప్పబోయే బిజినెస్ ఐడియాలు చాలా బాగా ఉపయోగపడతాయంటున్నారు నిపుణులు. మరి, కేవలం రూ.5వేల పెట్టుబడితో మంచి లాభాలను అందించే కొన్ని బెస్ట్ బిజినెస్ ఐడియాలను ఇప్పుడు ఓ లుక్కేద్దాం.నేటి ఉరుకుల పరుగుల జీవితంలో చాలా మందికి మార్నింగ్ టైమ్‌లో టిఫెన్స్ ప్రిపేర్ చేసుకోవడానికి తగిన టైమ్ ఉండకపోవచ్చు. అలాంటి టైమ్?లో ఎక్కువ మంది బయట హోటల్స్ కంటే హోమ్ ఫుడ్ సెంటర్స్‌కు ఎక్కువ ప్రియార్టీ ఇస్తుంటారు. ఎందుకంటే ఇంట్లో చేసినవి మంచి క్వాలిటీగా ఉంటాయని భావిస్తారు. ఈ బిజినెస్ కోసం మీరు రూ.5 వేల నుంచి 20 వేల రూపాయల పెట్టుబడి పెడితే సరిపోతుంది. ఇంట్లోనే ఫుడ్ ప్రిపేర్ చేసి ఈ బిజినెస్ రన్ చేయొచ్చు. అలాగే, మీరు చేసే వంటకాల ప్రత్యేకతను వివరిస్తూ సోషల్ మీడియాలో ప్రమోట్ కూడా చేసుకోవచ్చు. జొమాటో, స్విగ్గీ వంటి ఫుడ్ డెలివరీ యాప్?లతో టై అప్ అయ్యి ఆన్‌లైన్‌లో కూడా ఫుడ్ డెలివరీ చేయొచ్చు. ఫలితంగా తక్కువ ఖర్చుతో ఇంటి నుంచి మంచి ఆదాయాన్ని పొందవచ్చంటున్నారు నిపుణులు.ఈ బిజినెస్?ని కూడా కనీసం రూ.5 వేల నుంచి రూ.15 వేల ఇన్వెస్‌మెంట్‌తో స్టార్ట్ చేయొచ్చు. హ్యాండీ క్రాఫ్ట్స్, పాత వస్తువులతో డెకరేషన్ ఐటమ్స్ తయారు చేయడం అలవాటు ఉంటే దీన్ని మంచి కెరియర్ ఆప్షన్‌గా కూడా మార్చుకోవచ్చు. జ్యూవెలరీ, డెకరేషన్, సబ్బుల నుంచి పెయింటింగ్స్ వరకు అన్నింటికీ మార్కెట్?లో మంచి డిమాండ్ ఉంది. అలాగే, మీరు తయారు చేసిన ప్రొడక్ట్స్?ను ఇన్?స్టాగ్రామ్, ఫేస్?బుక్, యూట్యూబ్? వంటి సామాజిక మాధ్యమాల్లో ప్రమోట్ చేసుకోవచ్చు.సొంతగా బిజినెస్ స్టార్ట్ చేయాలనుకుంటున్నారా? – వడ్డీ లేకుండా రూ.50 వేల వరకు లోన్నేటి డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ లెర్నింగ్‌కు బాగా డిమాండ్ పెరుగుతుంది. సో దాన్ని దృష్టిలో పెట్టుకుని స్కూల్ సబ్జెక్ట్స్, మ్యూజిక్, ఫారిన్ లాంగ్వేజెస్, స్కిల్ బేస్?డ్ కోర్సులు, మోటివేషన్ వంటి టాపిక్స్?తో ఆన్?లైన్?లో ట్యూషన్స్ చెప్పవచ్చు. ఇది కూడా ఇంటి నుంచి డబ్బు సంపాదించే మంచి బిజినెస్ ఐడియా. ఇందుకోసం ఒక కంప్యూటర్, మంచి ఇంటర్నెట్ యాక్సెస్, వెబ్ క్యామ్(వీడియో కెమెరా, టీచింగ్ స్కిల్స్ ఉంటే సరిపోతుంది. వీటికోసం దాదాపు 25వేల రూపాయల వరకు ఖర్చుకావచ్చు. అంతేకాకుండా, మీరు చెప్పే అంశాలను రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ద్వారా అదనంగా డబ్బు పొందవచ్చంటున్నారు నిపుణులు.4. వ్లాగింగ్ అండ్ ఫ్రీలాన్స్ రైటింగ్ :ఇది కూడా మంచి బిజినెస్ ఐడియా. దీనికి రూ.2 వేల నుంచి 8వేల రూపాయల వరకు పెట్టుబడి అవసరం. పేరెంటింగ్ అడ్వైసెస్, ఫుడ్ వ్లాగ్స్, లైఫ్ స్టైల్ ఇలా చాలా వాటిపై కంటెంట్ ఇవ్వొచ్చు. సొంతంగా కూడా ఇంట్లో నుంచే కొత్త కొత్త విశేషాలు, ఇంట్రెస్టింగ్ ఫ్యాక్ట్స్ వంటి అంశాలపై వీడియోలు క్రియేట్ చేయొచ్చు. వాటిని యూట్యూబ్, ఇన్?స్టాగ్రామ్, ఫేస్?బుక్ వంటి సోషల్ మీడియా మాధ్యమాల్లో పోస్ట్ చేసి కూడా డబ్బులు సంపాదించవచ్చు.ప్రస్తుతం డే కేర్ సెంటర్స్ కూడా మంచి బిజినెస్ మార్గమని చెప్పుకోవచ్చు. దీన్ని పది వేల నుంచి ఇరవై వేల రూపాయలతో స్టార్ట్ చేయొచ్చు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో భార్యాభర్తలిద్దరూ జాబ్ చేసే కల్చర్ నడుస్తోంది. అందుకే, వారి పిల్లలను సురక్షితంగా చూసుకునే డే కేర్ సెంటర్?లో పెడుతుంటారు. ఇందుకోసం మంచి డే కేర్ సెంటర్స్?ను ఎంచుకుంటుంటారు. అయితే, మంచి హోమ్ డే కేర్ సెంటర్?ను మెయిన్?టెన్ చేస్తే ఇది కూడా మంచి బిజినెస్ అవుతుంది. ఇందులో పిల్లలు ఆడుకోవడానికి ఒక ప్లే రూమ్, వాళ్లు సేఫ్?గా ఉంటారని భరోసా ఇస్తే చాలు. ఇంటి నుంచే మంచి ఇన్?కమ్?ను జనరేట్ చేసుకోవచ్చు.ఇవేకాకుండా బ్యూటీ అండ్ లెర్నింగ్ సర్వీసులు, బొటిక్, టైలరింగ్, ఈవెంట్ ప్లానింగ్, ఆన్?లైన్ రీసెల్లింగ్ వంటి వ్యాపారాలను కూడా తక్కువ ఇన్వెస్ట్?మెంట్?తో స్టార్ట్ చేసి ఇంటి నుంచే మంచి ఆదాయాన్ని గడించవచ్చంటున్నారు నిపుణులు. అంతేకాకుండా, ప్రస్తుతం మహిళలు బిజినెస్ స్టార్ట్ చేయడానికి అవసరమైన స్కిల్స్ నేర్పించడం కోసం చాలా స్కీమ్స్ కూడా

# వన్డే వరల్డ్ కప్‌పై బీసీసీఐ స్పెషల్ ఫోకస్

## • ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లపై దృష్టి



భారత క్రికెట్ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉంది. వరుసగా రెండు టీ20 ప్రపంచకప్‌లు గెలవడంతో పాటు ఛాంపియన్స్ ట్రోఫీని కూడా ముద్దాడి వైట్ బాల్ క్రికెట్‌లో తిరుగులేని శక్తిగా ఎదిగింది. అయితే ఇన్ని విజయాలు ఉన్నప్పటికీ టీమ్‌ఇండియాకు ఒక వెలితి మాత్రం అలాగే ఉండిపోయింది. అదే 50 ఓవర్ల వన్డే వరల్డ్ కప్. 2011 తర్వాత భారత్ మళ్లీ ఆ ట్రోఫీని ముద్దాడలేదు. గత టోర్నీలో సొంత గడ్డపై ఫైనల్ వరకు వచ్చినా ఆస్ట్రేలియా చేతిలో ఎదురైన ఓటమి అభిమానులను ఇంకా వేధిస్తూనే ఉంది. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ ఇప్పుడు ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. 2027లో జరిగే వన్డే వరల్డ్ కప్ టార్గెట్‌గా ఇప్పటి నుంచే భారీ వ్యూహాలకు పదును పెడుతోంది. అందులో భాగంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల కోసం ఒక ప్రత్యేక ప్లాన్ సిద్ధం చేసింది. టీమ్‌ఇండియా దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లోనే ఆడుతున్నారు. 2027 వన్డే వరల్డ్ కప్ నాటికి వీరిద్దరూ పూర్తి ఫామ్‌లో ఉండాలని బీసీసీఐ భావిస్తోంది. అందుకే వారిద్దరికీ తగినంత ప్రాక్టీస్ లభించేలా రాబోయే విదేశీ పర్యటనల్లో అదనపు వన్డే మ్యాచులను షెడ్యూల్ చేయాలని నిర్ణయించింది. సాధారణంగా జరిగే మ్యాచుల కంటే ఎక్కువ వన్డేలు ఆడటం వల్ల ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు మెగా టోర్నీకి మెరుగ్గా సిద్ధమవడానికి అవకాశం ఉంటుంది.ప్రస్తుతం అందరి దృష్టి ఐపీఎల్ 2026 సీజన్ పైనే ఉన్నప్పటికీ, మే నెలలో లీగ్ ముగిసిన వెంటనే టీమ్‌ఇండియా తన రూటు మార్చుకోనుంది. ఇప్పటివరకు టీ20లకు ఇచ్చిన ప్రాధాన్యతను ఇకపై వన్డే ఫార్మాట్‌కు మళ్లించనున్నారు. ఐపీఎల్ తర్వాత భారత జట్టు ఆఫ్ఘానిస్థాన్‌తో ఒక టెస్ట్, మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. దీని తర్వాత ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లి అక్కడ ఐదు టీ20లతో పాటు మూడు వన్డేలు ఆడేలా షెడ్యూల్ ఉంది. అయితే ఇంగ్లాండ్ పర్యటనలో కూడా మరిన్ని వన్డేలు చేర్చే అవకాశం కనిపిస్తోంది. భారత జట్టుతో సిరీస్ అంటే ఇతర దేశాల బోర్డులకు కూడా భారీ ఆదాయం వస్తుంది. అందుకే న్యూజిలాండ్, ఇంగ్లాండ్ వంటి బోర్డులు తమ పర్యటనల్లో అదనపు వన్డే మ్యాచులను చేర్చాలని బీసీసీఐని కోరుతున్నాయి. కివీస్ బోర్డు ఇప్పటికే మరిన్ని వన్డేల కోసం రిక్వెస్ట్ పంపగా, బీసీసీఐ కూడా సానుకూలంగా స్పందించింది. అలాగే శ్రీలంక, వెస్టిండీస్, బంగ్లాదేశ్ జట్లతో కూడా భారత్ పరిమిత ఓవర్ల సిరీస్‌లు ఆడేలా ప్లాన్ చేస్తోంది. ఈ అదనపు మ్యాచులు ప్రపంచకప్ సన్నాహకాల్లో భాగంగా భారత జట్టుకు ఎంతగానో ఉపయోగపడతాయి. మరోవైపు విరాట్, రోహిత్ ఇప్పటికే తమ తదుపరి లక్ష్యంపై దృష్టి సారించారు. ఐపీఎల్ 2026 కోసం ప్రాక్టీస్ మొదలు పెట్టేశారు.



# కేకేఆర్ కెప్టెన్సీకి రహానే గుడ్ బై

ఐపీఎల్ 19వ సీజన్ ప్రారంభానికి సిద్ధమవుతున్న తరుణంలో సోషల్ మీడియాలో ఓ వార్త కోల్‌కతా నైట్ రైడర్స్ అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. టోర్నమెంట్ ప్రారంభానికి కేవలం 2 వారాల ముందు కెప్టెన్ అజింక్యా రహానే తన కెప్టెన్సీ నుంచి తప్పుకున్నారనే వార్త సోషల్ మీడియా దావానలంలా వ్యాపించింది. మార్చి 12, 2026 తేదీతో ఉన్న ఈ ప్రకటన నిజమేనని చాలా మంది నమ్మారు. అయితే లోతుగా విచారించగా ఈ వార్తలో ఎలాంటి నిజం లేదని తేలింది.సోషల్ మీడియాలో అజింక్యా రహానే ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ లాగా కనిపిస్తున్న ఓ స్క్రీన్ షాట్ వైరల్ అయ్యింది. అందులో "కొత్త నాయకుడిని తయారు చేసేందుకు ఇదే సరైన సమయమని భావిస్తున్నాను, అందుకే కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నాను" అని ఉంది. ఈ పోస్ట్ ప్రొఫెషనల్‌గా ఉండటంతో చాలా మంది దీనిని అధికారిక ప్రకటనగా భావించి షేర్ చేశారు. వైరలవుతున్న ఈ వార్తలపై లోతుగా విచారించగా.. ఇది పూర్తిగా అబద్ధమని తేలింది. అజింక్యా రహానే కెప్టెన్సీ నుంచి తప్పుకుంటున్నట్లు తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ లేదా ఎక్స్ హ్యాండిల్స్‌లో ఎక్కడా ప్రకటించలేదు. అలాగే కేకేఆర్ జట్టు యాజమాన్యం కూడా దీనిపై ఎలాంటి ప్రకటన చేయలేదు. గతేడాది ముంబై డొమెస్టిక్ టీమ్ కెప్టెన్సీ నుంచి తప్పుకుంటున్నప్పుడు అజింక్యా రహానే చేసిన పాత ప్రకటనను ఎవరో ఆకతాయిలు ఎడిట్ చేసి కేకేఆర్ పేరుతో వైరల్ చేశారు. 2024లో జట్టును ఛాంపియన్‌గా నిలబెట్టిన శ్రేయస్ అయ్యర్ పంజాబ్ కింగ్స్‌కు వెళ్లిన తర్వాత కేకేఆర్ పగ్గాలను అజింక్యా రహానేకు అప్పగించారు. గత సీజన్ జట్టుకు అంతగా కలిసిరాకపోయినా.. కేకేఆర్ యాజమాన్యం అజింక్యా రహానే అనుభవంపైనే నమ్మకం ఉంచింది. ఐపీఎల్ 2026లో కూడా అజింక్యా రహానే కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టును ముందుండి నడిపించనున్నారు. మార్చి 29న వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్ జట్టుతో జరిగే మ్యాచ్‌తో కేకేఆర్ తన ఐపీఎల్ ప్రయాణాన్ని ప్రారంభించనుంది.

# నేడు కుల్దీప్ యాదవ్ పెళ్లి..



టీమిండియా స్టార్ క్రికెటర్ కుల్దీప్ యాదవ్ వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నాడు. తన చిన్ననాటి స్నేహితురాలు వంశిక చద్దాను శనివారం పెళ్లి చేసుకోనున్నాడు. ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీలో వీరి వివాహం ఘనంగా జరగనుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 విజయానంతరమే కుల్దీప్ యాదవ్ పెళ్లి వార్త అందరి దృష్టిని ఆకర్షించింది. అతని కాబోయే సతీమణి గురించి తెలుసుకోవడానికి నెటిజన్లు ఆసక్తి చూపుతున్నారు. వంశిక చద్దా, కుల్దీప్ యాదవ్ చిన్ననాటి స్నేహితులు. ఇద్దరూ కాన్పూర్‌కు చెందినవారే. పాఠశాల స్థాయి నుంచి ఈ ఇద్దరి మధ్య స్నేహం ఉన్నట్లు తెలుస్తోంది. కాన్పూర్‌లోని శ్యామ్ నగర్‌లో వంశిక కుటుంబం నివసిస్తుండగా.. కుల్దీప్ యాదవ్ కుటుంబం కాన్పూర్‌లోని లాల్ బంగ్లా ప్రాంతంలో ఉంటుంది. కాలక్రమేణా వీరి స్నేహం కాస్తా ప్రేమగా మారింది. అంతర్జాతీయ క్రికెట్‌లో కుల్దీప్ యాదవ్‌కు మంచి గుర్తింపు లభించినప్పటికీ, వంశిక మాత్రం బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా సాదాసీదా జీవితాన్నే గడుపుతున్నారు.వంశిక చద్దా.. భారత ప్రముఖ ఆర్థిక సంస్థ అయిన న లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసీ)లో పనిచేస్తున్నారు. ఈ సంస్థలో మేనేజర్ లేదా అడ్మినిస్ట్రేటివ్ స్థాయిలో ఆమె పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. సెలబ్రిటీల సతీమణుల్లా కాకుండా.. వంశిక తనకంటూ ఒక ప్రత్యేకమైన వృత్తిని ఎంచుకున్నారు. ఆమె సోషల్ మీడియాకు దూరంగా ఉండటంతో పాటు బహిరంగ వేడుకల్లో కూడా చాలా అరుదుగా కనిపిస్తారు.కుల్దీప్ యాదవ్ క్రికెట్ విజయాల వల్ల నిరంతరం వార్తల్లో నిలుస్తుంటే.. వంశిక మాత్రం ప్రైవేట్ లైఫ్ గడపడానికే మొగ్గు చూపుతున్నారు.



# మరో 5 ఏళ్లు టీమిండియా జోలికి పోకండి..

టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన భారత జట్టుపై వెస్టిండీస్ దిగ్గజ క్రికెటర్ వివ్ రిచర్డ్స్ ప్రశంసలు కురిపించారు. వైట్ బాల్ క్రికెట్ అంటే వన్డేలు, టీ20ల్లో భారత్ ఆటను పూర్తిగా కొత్త స్థాయికి తీసుకెళ్లిందని ఆయన అభిప్రాయపడ్డారు. భారత క్రికెట్ అభిమానుల ప్రేమ, అభిరుచి, ఆటపై ఉన్న ప్యాషన్ కారణంగానే టీమిండియా ఈ స్థాయికి ఎదిగిందని రిచర్డ్స్ పేర్కొన్నారు. భారతదేశంలో క్రికెట్‌కు అపారమైన అభిమానులు ఉన్నారని వివ్ రిచర్డ్స్ తెలిపారు. అభిమానుల మద్దతు, ఆటగాళ్ల అంకితభావం కలిసి టీమిండియాను ప్రపంచ క్రికెట్‌లో అగ్రస్థానానికి తీసుకెళ్లాయని ఆయన అభిప్రాయపడ్డారు. "క్రికెట్‌పై భారత అభిమానులు చూపించే ప్రేమ, ఉత్సాహం అసాధారణం. అందుకే ఈ విజయాలు వారికి సరైన బహుమతిలాంటివి" అని రిచర్డ్స్ అన్నారు.ప్రస్తుతం వివ్ రిచర్డ్స్ కామన్‌వెల్త్ హెడ్స్ ఆఫ్ గవర్నమెంట్ మీటింగ్ అధికారిక ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు.




# గిల్ పోస్ట్‌పై అభిమానుల ఆగ్రహం..

టీమిండియా మరోసారి ప్రపంచ క్రికెట్‌లో చరిత్ర సృష్టించింది. ఐసీసీ మెన్స్ టీ20 ప్రపంచకప్ 2026 లో భారత్ టైటిల్‌ను విజయవంతంగా కాపాడుకున్న తొలి జట్టుగా నిలిచింది. మార్చి 8న అహ్మదాబాద్‌లోని నరేంద్రం మోడీ స్టేడియంలో లో జరిగిన ఫైనల్లో న్యూజిలాండ్ ( పై భారత్ 96 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో స్వదేశంలోనే వరల్డ్ కప్ గెలిచిన తొలి జట్టుగా కూడా భారత్ రికార్డు సృష్టించింది. ఈ విజయానికి హీరోగా సంజూ శాంసన్ నిలిచాడు. కేరళకు చెందిన ఈ వికెట్‌కీపర్ బ్యాటర్ అద్భుత ప్రదర్శనతో టోర్నమెంట్ మొత్తం ఆకట్టుకున్నాడు. వెస్టిండీస్‌పై జరిగిన కీలక మ్యాచ్‌లో అజేయంగా 97 పరుగులు చేసి జట్టుకు విజయం అందించాడు. అనంతరం ఇంగ్లాండ్‌తో జరిగిన సెమీఫైనల్‌లో 89 పరుగులు, అలాగే న్యూజిలాండ్‌పై ఫైనల్‌లో కూడా 89 పరుగులు చేసి భారత్ టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ అద్భుత ప్రదర్శనకు గుర్తింపుగా అతనికి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు కూడా లభించింది. ఇంతటి ప్రదర్శన చేసిన సంజూ శాంసన్ ఇప్పుడు మరో కారణంతో వార్తల్లో నిలిచాడు. భారత బ్యాటర్ శుభ్మన్ గిల్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఒక ఫోటో వివాదానికి దారితీసింది. వరల్డ్ కప్ గెలిచిన తర్వాత ట్రోఫీతో ఉన్న జట్టు ఫోటోను గిల్ ఛాంపియన్స్ అనే క్యాప్షన్‌తో షేర్ చేశాడు. అయితే ఆ ఫోటోలో సంజూ సాంసన్ కనిపించకపోవడంతో అభిమానులు తీవ్రంగా స్పందించారు. టోర్నమెంట్ విజయంలో కీలక పాత్ర పోషించిన ఆటగాడిని ఫోటోలో చూపకపోవడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కొందరు అభిమానులు గిల్‌పై అసూయ ఆరోపణలు కూడా చేశారు.ఇంకా కొందరు అభిమానులు మరో అంశాన్ని కూడా ప్రస్తావించారు. అదే రోజున సూర్యకుమార్ యాదవ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఫోటోలో సంజూ శాంసన్ కొంతవరకు కనిపిస్తున్నట్లు చెప్పారు. దీంతో గిల్ షేర్ చేసిన ఫోటోలో శాంసన్‌ను ఎడిట్ చేసి తొలగించారా అనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ విషయంపై సోషల్ మీడియాలో పెద్ద చర్చ కొనసాగుతోంది. ఈ టోర్నమెంట్‌కు ముందు భారత జట్టు ఎంపిక సమయంలో కూడా ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. ప్రధాన ఎంపికదారు అజిత్ అగార్కర్ , హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ( గిల్ ఎంపికకు మద్దతు ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి.అయితే, ఇతర సెలెక్టర్లు వేగంగా ఆడగల ఆటగాళ్లకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. మొదటి బంతి నుంచే దూకుడుగా ఆడగల ఇషాన్ కిషన్ , సంజూ శాంసన్‌లను ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో గిల్‌కు ఈసారి వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కలేదు. అయితే ఈ నిర్ణయం జట్టులో "నో సూపర్ స్టార్" సంస్కృతిని బలపరిచిందని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి.

# యువరాజ్ సింగ్ దగ్గర పంత్ స్పెషల్ క్లాసులు!



ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభానికి సమయం దగ్గరపడుతున్న తరుణంలో టీమిండియా స్టార్ వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ తన ఆటను సరికొత్తగా తీర్చిదిద్దుకునే పనిలో పడ్డాడు. గత సీజన్లలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిన రిషబ్ పంత్.. ఈ సారి ఎలాగైనా అద్భుతమైన రీఎంట్రీ చేయాలని పట్టుదలతో ఉన్నాడు. ఇందులో భాగంగా భారత క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ వైట్-బాల్ ప్లేయర్లలో ఒకడైన యువరాజ్ సింగ్‌ను మెంటార్‌గా ఎంచుకుని.. ముంబై వేదికగా కఠినమైన శిక్షణను పూర్తి చేశారు. ముంబైలోని చారిత్రాత్మక బ్రబౌర్న్ స్టేడియంలో దాదాపు 4 రోజుల పాటు ఈ ప్రత్యేక శిక్షణా శిబిరం జరిగింది. ఈ సెషన్లలో రిషబ్ పంత్ కేవలం బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయడమే కాకుండా యువీ నుంచి విలువైన సలహాలను స్వీకరించారు. ముఖ్యంగా వైట్-బాల్ క్రికెట్‌లో తన పవర్ హిట్టింగ్‌ను మెరుగుపరుచుకోవడంపై రిషబ్ పంత్ దృష్టి పెట్టాడు. ఫీల్డింగ్ పరిమితులను అనుకూలంగా మార్చుకుంటూ కొత్త రకమైన షాట్లను ప్రయోగించడం.. ఒత్తిడి సమయంలో వికెట్ కాపాడుకుంటూనే పరుగులు రాబట్టడం వంటి అంశాలపై యువరాజ్ సింగ్ శిక్షణ ఇచ్చాడు. మ్యాచ్ పరిస్థితులను ప్రతిబింబించేలా డే అండ్ నైట్ ఈ ప్రాక్టీస్ సెషన్లు నిర్వహించడం విశేషం. యువరాజ్ సింగ్‌కు యు ప్లేయర్లను అద్భుతమైన ఫామ్‌లోకి తీసుకురావడంలో మంచి ట్రాక్ రికార్డు ఉంది. గతంలో అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ వంటి యువ కెరటాలు యువీ గైడెన్స్‌లోనే ప్రపంచ స్థాయి బ్యాటర్లుగా ఎదిగారు. అదే విధంగా గతంలో సంజూ శాంసన్ కూడా యువరాజ్ వద్ద శిక్షణ పొందాడు. ఇప్పుడు రిషబ్ పంత్ కూడా అదే బాటలో పయనిస్తూ.. తనలో ఉన్న పాత దూకుడును తిరిగి రప్పించేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఆగస్టు 2024 తర్వాత రిషబ్ పంత్ భారత్ తరఫున పరిమిత ఓవర్ల క్రికెట్లో పెద్దగా కనిపించలేదు.. కాబట్టి ఈ ఐపీఎల్ సీజన్ అతని కెరీర్‌కు ఎంతో కీలకం కానుంది. ముంబైలో తన వ్యక్తిగత శిక్షణ ముగించుకున్న వెంటనే రిషబ్ పంత్ నేరుగా చెన్నైకి చేరుకున్నాడు. అక్కడ లక్నో సూపర్ జెయింట్స్ జట్టు నిర్వహిస్తున్న ప్రీ-సీజన్ క్యాంపులో రిషబ్ పంత్ చేరాడు. ఈ క్యాంపు సీనియర్ కోచ్‌లు భరత్ అరుణ్, లాన్స్ క్లూజనర్ పర్యవేక్షణలో జరుగుతోంది. ఇక్కడ రిషబ్ పంత్ తన జట్టు సభ్యులైన ఆయుష్ బదోని, మయాంక్ యాదవ్ వంటి వారితో కలిసి వ్యూహాలను సిద్ధం చేస్తున్నారు.

### ఘనంగా ప్రారంభమైన అల్లు సినిమాస్...

## వివాదంలో 'వాల్ ఆఫ్ గ్రేట్స్'



స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్, ఏషియన్ సినిమాస్‌తో కలిసి నిర్మించిన 'అల్లు సినిమాస్' మల్టీప్లెక్స్ నిన్న హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై థియేటర్‌ను ప్రారంభించారు. హైదరాబాద్‌లో తొలి, దేశంలోనే అతిపెద్ద డాల్బీ సినిమాగా ప్రచారం పొందుతున్న ఈ థియేటర్ ప్రారంభోత్సవం ఒకవైపు అభినందనలు అందుకుంటుండగా, మరోవైపు ఒక కొత్త వివాదానికి కేంద్ర బిందువుగా మారింది.

థియేటర్ లోపల భారతీయ సినిమాకు చెందిన గొప్ప దర్శకులకు నివాళిగా 'వాల్ ఆఫ్ గ్రేట్స్' పేరుతో ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీ ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. ఈ గోడపై ఎస్.ఎస్. రాజమౌళి, సుకుమార్, త్రివిక్రమ్ శ్రీనివాస్, మణిరత్నం, వెట్రిమారన్, ప్రశాంత్ నీల్, రాజ్‌కుమార్ హిరానీ, సంజయ్ లీలా భన్సాలీ, సందీప్ రెడ్డి వంగా వంటి దర్శకుల చిత్రాలను ప్రదర్శించారు. అయితే, ఈ జాబితాలో కొందరు దిగ్గజ దర్శకుల ఫొటోలు లేకపోవడం తీవ్ర విమర్శలకు కారణమైంది.

భారతీయ కమర్షియల్ సినిమా రూపురేఖలు మార్చిన శంకర్, రామ్ గోపాల్ వర్మ వంటి దర్శకులను విస్మరించడంపై నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా, తెలుగు సినిమా గతిని మార్చిన లెజెండరీ దర్శకులైన కె.వి. రెడ్డి, కళాతపస్వి కె. విశ్వనాథ్, దర్శకరత్న దాసరి నారాయణరావు, దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావు, జంధ్యాల, సింగీతం శ్రీనివాసరావు, కోదండరామిరెడ్డి వంటి వారిని ఈ గౌరవానికి ఎంపిక చేయకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. అలాగే, పూరి జగన్నాథ్, శ్రీను వైట్ల వంటి ఆధునిక కమర్షియల్ దర్శకులను కూడా పరిగణనలోకి తీసుకోకపోవడం చర్చనీయాంశమైంది.

ప్రస్తుతం అల్లు అర్జున్‌తో సినిమా చేస్తున్న దర్శకుడు అట్లీ ఫొటో ఈ జాబితాలో ఉండటంతో ఈ వివాదం మరింత ముదిరింది. అల్లు అర్జున్ కేవలం తనకు నచ్చిన, తనతో పనిచేసిన దర్శకులకే ప్రాధాన్యత ఇచ్చారని, ఇది పక్షపాతంతో కూడిన ఎంపిక అని పలువురు సోషల్ మీడియాలో ఆరోపిస్తున్నారు. "ఆర్జీవీ లేకుండా భారతీయ సినిమా చరిత్ర ఎలా పూర్తవుతుంది?", "విశ్వనాథ్, దాసరి, రాఘవేంద్రరావుల వంటి మహామహుల సంగతేంటి?" అంటూ నెటిజన్లు ప్రశ్నలు సంధిస్తున్నారు.

## 'సూపర్ వెల్లి'...

### కొత్త జానర్ ట్రై చేస్తున్న ఆదా శర్మ



'ది కేరళ స్టోరీ' చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటి అదా శర్మ, ఇప్పుడు ఓ సూపర్ ఉమన్ గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ కొత్త చిత్రానికి 'సూపర్ వెల్లి' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమాకు రాజేష్ బచ్చాని దర్శకత్వం వహిస్తున్నారు.ఈ చిత్రంలో అదా శర్మ పాత్ర చాలా భిన్నంగా ఉండనుంది. ప్రపంచాన్ని కాపాడే సూపర్ హీరోలా కాకుండా, తన శక్తులతో ప్రపంచాన్ని నాశనం చేయాలనుకునే సోమరి, గందరగోళ స్వభావం ఉన్న పాత్రలో ఆమె కనిపించనున్నారు. ఇటీవలే విడుదలైన టీజర్‌లో కూడా, ప్రపంచాన్ని రక్షించడం కంటే నిద్రపోవడానికే ఇష్టపడే పాత్రగా ఆమెను చూపించారు.దర్శకుడు రాజేష్ బచ్చాని మాట్లాడుతూ.. "కమాండో సినిమాలో అదా చేసిన భావనా రెడ్డి పాత్ర నాకు గుర్తుంది. ఆమెలోని సహజమైన ప్రతిభ, చురుకుదనం, హాస్యం చూశాక మా 'సూపర్ వెల్లి' పాత్రకు ఆమే సరైన ఎంపిక అనిపించింది. మూడేళ్లుగా ఈ స్క్రిప్ట్‌పై పనిచేస్తున్నాను. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తాం" అని తెలిపారు.

:

## పవన్ ఫ్యాన్స్‌కు కొత్త అనుభూతి...

### డాల్బీ సినిమా ఫార్మాట్‌లో 'ఉస్తాద్ భగత్ సింగ్'


పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం సరికొత్త అనుభూతిని పంచేందుకు సిద్ధమైంది. ఈ సినిమాను అత్యుత్తమ సాంకేతికత అయిన డాల్బీ సినిమా (ఐశీశ్రీఎఎ జఱఅవఎ్ఱ) ఫార్మాట్‌లో విడుదల చేస్తున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఉగాది పండుగను పురస్కరించుకుని ఈ నెల 19న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నారు.గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత పవన్ కల్యాణ్, డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇందులో పవన్ కల్యాణ్ సరసన శ్రీలీల, రాశీఖన్నా హీరోయిన్లుగా నటించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మించింది. పవన్ కల్యాణ్‌ను ఇంతకుముందెన్నడూ చూడని అత్యుత్తమ ఫార్మాట్‌లో, డాల్బీ స్క్రీన్స్‌పై చూడటం అభిమానులకు గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని మేకర్స్ తెలిపారు.

సాధారణ థియేటర్ల కంటే డాల్బీ సినిమా ఫార్మాట్‌లో దృశ్య, శబ్ద నాణ్యత అత్యంత సహజంగా, అద్భుతంగా ఉంటుంది. ఈ సాంకేతికతతో ఉస్తాద్ భగత్ సింగ్ రానుండటంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. ఈ చిత్రంలో నటుడు ఆర్.పార్థిబన్ కీలక పాత్ర పోషించగా, సినిమాటోగ్రాఫర్‌గా బోస్, ఆర్ట్ డైరెక్టర్‌గా ఆనంద్ సాయి పనిచేశారు. పండుగ కానుకగా కేవలం వారం రోజుల వ్యవధిలోనే సినిమా ప్రేక్షకుల ముందుకు రానుండటంతో అభిమానులు సంబరాలకు సిద్ధమవుతున్నారు.




## చరణ్ బర్త్‌డే స్పెషల్..

## ఫ్యాన్స్‌కు డబుల్ ధమాకా!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు ఒకేసారి రెండు పండగ లాంటి వార్తలు అందే అవకాశం కనిపిస్తోంది. ఈ నెల 27న చరణ్ బర్త్‌డే కానుకగా ఆయన నటిస్తున్న రెండు ప్రతిష్ఠాత్మక చిత్రాల నుంచి కీలక అప్‌డేట్స్ రానున్నట్లు టాలీవుడ్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది.

బ్లాక్‌బస్టర్ చిత్రం 'రంగస్థలం' తర్వాత రామ్ చరణ్, దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌లో 'RC17' తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఇటీవల 'పుష్ప 2'తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సుకుమార్, ఈ సినిమాపై ప్రత్యేక దృష్టి సారించారు. చరణ్ పుట్టినరోజున ఈ చిత్రానికి సంబంధించిన కాన్సెప్ట్ పోస్టర్‌తో పాటు షూటింగ్ ప్రారంభ తేదీని కూడా ప్రకటించవచ్చని సమాచారం. ఈ అప్‌డేట్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

మరోవైపు బుచ్చిబాబు దర్శకత్వంలో రామ్ చరణ్ నటిస్తున్న పీరియడ్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' షూటింగ్ చివరి దశలో ఉంది. ఏప్రిల్ 30న ఈ సినిమా విడుదల కానుండటంతో ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇందులో భాగంగా చరణ్ పుట్టినరోజున 'పెద్ది' టీజర్‌ను విడుదల చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పాటలకు మంచి స్పందన రావడంతో టీజర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

ఒకవేళ ప్రచారం జరుగుతున్నట్లుగా ఒకే రోజు 'RC17' అప్‌డేట్, 'పెద్ది' టీజర్ విడుదలైతే మార్చి 27న రామ్ చరణ్ అభిమానులకు నిజంగా డబుల్ ధమాకానే అని చెప్పాలి. ఈ రెండు సర్‌ప్రైజ్‌ల కోసం మెగా ఫ్యాన్స్ ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.



## పిల్లల్ని కనడంపై వరలక్ష్మి శరత్ కుమార్ వివాదాస్పద వ్యాఖ్యలు

నటి వరలక్ష్మి శరత్‌కుమార్ ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి. జనాభా నియంత్రణకు, ఆర్థిక స్థోమతను పిల్లలను కనడానికి ముడిపెడుతూ ఆమె చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

"మన దేశంలో సెక్స్ గురించి ఎవరూ మాట్లాడరు కానీ, జనాభాలో మాత్రం మనం ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్నాం. పిల్లలను ఒక ఫ్యాక్టరీలా కనేస్తున్నారు, ఆ తర్వాత ఆర్థిక ఇబ్బందులు వస్తున్నాయని బాధపడతారు. కనే ముందే సరైన ప్లాన్ ఉండాలి కదా" అని ఆమె ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితుల్లో ఒక బిడ్డను పెంచి, చదివించడం చాలా ఖర్చుతో కూడుకున్న పని అని, అందుకే ఇంకొకరిని పోషించే స్తోమత ఉన్నప్పుడే పిల్లలను కనాలని ఆమె సూచించారు.

చాలామంది తమ పిల్లల చదువుల కోసం లేదా ఆర్థిక సాయం కోసం తన దగ్గరకు వస్తుంటారని చెప్పిన వరలక్ష్మి... "ఆ పిల్లలకు నేనేమైనా జన్మనిచ్చానా? మీ తప్పులకు నేను ఎందుకు బాధ్యత వహించాలి?" అని ప్రశ్నించారు. ఈ విషయంలో ఆమెకు ప్రియమణి, మంచు లక్ష్మి కూడా మద్దతుగా నిలిచారు.

మద్దతుగా: "ఆమె చెప్పింది కఠినమైన నిజం. బాధ్యత లేకుండా పిల్లలను కని వారిని ఇబ్బందుల్లోకి నెట్టడం కంటే, ప్లానింగ్ ఉండటం మంచిది" అని కొందరు నెటిజన్లు ఆమెను సమర్థిస్తున్నారు.

వ్యతిరేకంగా: "డబ్బు ఉన్న వారే పిల్లలను కనాలనడం అహంకారం. 40 ఏళ్లలో సెటిల్ అయ్యాక పిల్లలు పుడతారన్న గ్యారెంటీ ఏంటి?" అని కొందరు ప్రశ్నిస్తున్నారు. పేదవారికి పిల్లలను కనే హక్కు లేదా అంటూ

## అదే విధానం కొనసాగించాలి

### : సినిమా టిక్కెట్ ధరల పెంపు వ్యవహారంలో సుప్రీంకోర్టు స్టే

సినిమా టిక్కెట్ ధరలపై ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ప్రస్తుతానికి టిక్కెట్ ధరల పెంపుపై ఇప్పటి వరకు అనుసరిస్తున్న విధానాన్ని కొనసాగించాలని సుప్రీంకోర్టు సూచించింది.

సినిమా టిక్కెట్ ధరల పెంపుపై ఇటీవల తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సుప్రీంకోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. టిక్కెట్ రేట్లు పెంచాలంటే చిత్రం విడుదలకు 90 రోజుల ముందే ప్రభుత్వం జీవో జారీ చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో మైత్రీ మూవీ మేకర్స్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై శుక్రవారం విచారణ జరగగా జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ ఏఎస్ చందూర్కర్‌తో కూడిన ధర్మాసనం హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. టిక్కెట్ ధరల పెంపుపై ఎప్పుడూ అనుసరించే విధానాన్నే కొనసాగించాలని సూచించింది.





Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com